


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:87:- మంగళవారం 11 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




# ఆ తర్వాతే చలానా

ట్రాఫిక్ నిబంధనల అమల్లో సరికొత్త మోడల్ అమలు

రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాటలు,

అగ్నిప్రమాదాల నివారణపై ఫోకస్ పెట్టండి ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

అమరావతి, నవంబర్ 10: రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిబంధనల ఉల్లంఘనలపై అవగాహన కల్పించిన తర్వాతే చలానా విధించే అంశాన్ని పరిశీలించాలని స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్షించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి దాని ఆవశ్యకతను వివరించాలని సూచించారు. భారీ ఎత్తున చలానాలు వేయాలన్న అధికారుల ప్రతిపాదనలను సీఎం సున్నితంగా తిరస్కరించారు. చలానాలు వేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ క్రమంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ముందుగా హెల్మెట్లు, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారికి అవగాహన కల్పించడం తోపాటు... వారు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే విషయాన్ని వారి ఫోన్లకు మెసేజీలు పంపాలని సూచించారు. ఆ తర్వాత కూడా వారి నిబంధనలు ఉల్లంఘిస్తుంటే

మిగతా 2

ఉలిక్కిపడ్డ దేశ రాజధాని

ఢిల్లీలో



# భారీ పేలుడు

## ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో కారులో పేలిన బాంబ్!

- 13 మంది మృతి, పదుల సంఖ్యలో క్షతగాత్రులు, మరో ఆరుగురి పరిస్థితి విషమం!
- బాధితులకు లోక్ నాయక్ ఆసుపత్రిలో చికిత్స
- పేలుడు ధాటికి పలు వాహనాలు దగ్ధం
- ఇద్దరు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన పోలీసులు
- ఢిల్లీలో పేలుడుతో దేశవ్యాప్తంగా హైఅలర్ట్
- ముంబై, హైదరాబాద్, తిరుపతి సహా అన్ని ప్రధాన నగరాల్లో హైఅలర్ట్ భద్రత కట్టుదిట్టం చేసిన పోలీసులు
- అందరం చచ్చిపోతామనుకున్నాం : ఢిల్లీ పేలుడుపై ప్రత్యక్ష సాక్షుల భయానక అనుభవాలు
- ఫరీదాబాద్‌లో భారీగా పేలుడు పదార్థాలు దొరికిన రోజే ఈ ఘటన

**న్యూఢిల్లీ నవంబర్ 10(మనసులో మాట):** "నా జీవితంలో ఇంత పెద్ద శబ్దం ఎప్పుడూ వినలేదు. ఆ పేలుడు ధాటికి మూడుసార్లు కింద పడిపోయాను. ఇక అందరం చచ్చిపోతామనే అనిపించింది," అంటూ ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన భీకర పేలుడు ఘటనను ఓ స్థానిక దుకాణదారుడు వణికిపోతూ వివరించారు. దేశ రాజధానిలోని అత్యంత రద్దీ ప్రాంతమైన ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించింది. ఈ విస్ఫోటనం తీవ్ర భయాందోళనలకు కారణమైంది. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. ఢిల్లీ ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 సమీపంలో ఆగి ఉన్న ఒక కారులో ఒక్కసారిగా భారీ విస్ఫోటనం సంభవించింది. పేలుడు తీవ్రతకు సమీపంలోని

మిగతా 2

డాక్టర్లే

# ఉగ్రవాదులు

- ఢిల్లీకి చేరువలో భారీ ఉగ్రకుట్ర భగ్నం
- ఇద్దరు వైద్యుల అరెస్టు...



**న్యూఢిల్లీ,నవంబర్ 10(మనసులో మాట):** జమ్మూకశ్మీర్, హరియాణా పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో దేశ రాజధాని ఢిల్లీకి సమీపంలో భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు పట్టుబడ్డాయి. హరియాణాలోని ఫరీదాబాద్‌లోని ఓ వైద్య కళాశాల సమీపంలో ఇద్దరు వైద్యులు అద్దెకు

మిగతా 2

ఔషధాల తయారీలో

# ప్రమాణాలు తప్పనిసరి

-లేదంటే మూసివేయిస్తాం

-తయారీ సంస్థలకు కేంద్రం హెచ్చరిక



న్యూఢిల్లీ, నవంబర్ : ఔషధ మందు తయారీ కంపెనీలు తప్పనిసరిగా జనవరి ఒకటో తేదీ నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని లేదంటే కంపెనీలు మూసుకోవాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. భారత్ నుంచి ఎగుమతి అయిన దగ్గు మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ తదితర దేశాల్లో మృతి చెందిన ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోందిప్రభుత్వ నిబంధనల అమలులో నిర్లక్ష్యం, పాత తయారీ విధానాలు అనుసరిస్తోందంటూ ఆరోపణలు చెలరేగడంతో కేంద్ర ప్రభుత్వం దగ్గు మందు తయారీ కంపెనీలపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. ఔషధ తయారీదారులకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. జనవరి ఒకటి నాటికి ఫార్మాసిటికల్ కంపెనీలు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి.. లేదంటే కంపెనీలు మూసుకోవాల్సిందేనని హెచ్చరించింది. జనవరి ఒకటి నాటికి ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఇందులో ఎలాంటి పొడిగింపులు ఉండవని కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పటికే ప్రమాణాలను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి చాలా సమయం ఇచ్చామని హెచ్చరించింది.

# ఉదయం 7 నుంచే పోలింగ్



- జూబ్లీహిల్స్‌లో 407 పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది, ఈవీఎంలు
- తొలిసారిగా 139 డ్రోన్లతో పర్యవేక్షణ సీఈవో సుదర్శన్‌రెడ్డి
- స్టేడియం వద్ద కేంద్ర బలగాలతో మూడంచెల భద్రత
- జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్



హైదరాబాద్ **నవంబర్ 10(మనసులో మాట):** రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కానుంది. ఉప ఎన్నికకు ఏర్పాట్లు అన్ని పూర్తయినట్టు సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, వాటిలో 68 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద సీఆర్‌పీతో భద్రత చేశామని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పర్యవేక్షణ ఉంటుందని, మొదటిసారి అన్ని పోలింగ్ స్టేషన్లలో డ్రోన్‌లను వినియోగిస్తున్నామని సీఈవో చెప్పారఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. జీపీఎస్ అమర్చిన వాహనాలను ఉపయోగించి ఈవీఎంల రవాణాను కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ డీఆర్‌సీ కేంద్రం నుంచి ఆదివారం ఉదయం నుంచే పోలింగ్ సిబ్బంది ఈవీఎంలు, ఇతర సామాగ్రితో నియోజకవర్గంలోని 139 ప్రాంతాల్లో ఏర్పాటు


మిగతా 2

# అందెశ్రీ ఇకలేరు

కాలంగన్న కవి అస్తమయం

ప్రణమిల్లిన శుభ త...

మిగతా 2



హైదరాబాద్, **నవంబర్ 10(మనసులో మాట):** ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ (64) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని లాలాగూడ స్వగృహంలో ఆయన సోమవారం తెల్లవారుజామున గుండెపోటుకు గురయ్యారు. గుర్తించిన కుటుంబసభ్యులు ఆయన్ను హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ప్రకటించారు. అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆయన మృతితో అభిమానులు, సాహితీ లోకం విషాదంలో మునిగింఆయన మృతితో ఆయన స్వగ్రామం రేబర్తిలో విషాద ఛాయలు అలముకున్నాయి. తెలంగాణ ఉద్యమ సాధనలో ఆయన కృషి అనన్య సామాన్యం. 'జయహే తెలంగాణ.. జననీ జయకేతనం'. 'జన జాతరలో మన గీతం జయకేతనమై ఎగరాలి' అన్న పాటలు

మిగతా 2

మరో తుఫాను..

# మళ్లీ ఏపీలో వర్షాలు!



**నవంబర్ 10(మనసులో మాట):** మొంథా తుఫాను విధ్వంసం నుంచి కోలుకోక ముందే రాష్ట్రాన్ని మరో ముంపు ముప్పు వెంటాడుతుంది ఈ నెల 19/20వ తేదీన బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఇస్రో వాతావరణం శాఖ నిపుణులు వెల్లడించారు. ఇది తుఫానుగా బలపడి ఈ నెల 25 నాటికి తీరం దాటవచ్చుని దీని ప్రభావంతో కోస్తా జిల్లాలపై భారీ వర్షా ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలిపారుఅలాగే మరో నాలుగు రోజుల్లో శ్రీలంక సమీపంలో అల్పపీడనం ఏర్పడుతుందని దీని ప్రభావంతో ఏపీ రాష్ట్రంలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపిండి

# వ్యయ బిల్లుకు సెనెట్ ఆమోదం

- త్వరలో ముగియనున్న షట్‌డౌన్
- అనుకూలంగా ఓటేసిన ఎనిమిదిమంది డెమొక్రాట్లు
- ఆరోగ్య సబ్సిడీల కొనసాగింపుపై ప్రభుత్వం హామీ ఇవ్వకపోయినా సమర్థన
- దీనిపై వచ్చే నెలలో ఓటింగ్ డెమొక్రాట్ల శిబిరంలో దుమారం



వాషింగ్టన్ **నవంబర్ 10(మనసులో మాట):** అమెరికాలో 40 రోజులుగా కొనసాగుతున్న ప్రభుత్వ షట్‌డౌన్‌కు శుభం కార్డు పడబోతోంది. ప్రభుత్వ వ్యయ బిల్లుకు ఎట్టకేలకు సెనెట్ ఆమోదం లభించింది. బిల్లును 60 మంది సమర్థించగా 40 మంది వ్యతిరేకించారు. ఇప్పుడది ప్రతినిధుల సభ ముందుకు వెళ్తుంది. ఆ తర్వాత సంతకం కోసం దానిని దేశాధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ వద్దకు పంపుతారు. ఆయన సంతకం చేయగానే షట్‌డౌన్ ముగుస్తుంది. ఈ ప్రక్రియకు అనేక రోజుల సమయం పడుతుంది. ట్రంప్, రిపబ్లికన్లు

మిగతా 2

ఒక్కరోజే మూడు ఆలయాలకు

# అంబానీ భారీ విరాళాలు..

- రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ భారీ విరాళాలు
- తిరుమల అన్నప్రసాదం ట్రస్టుకు రూ.100 కోట్ల విరాళం
- 2 లక్షల మందికి అన్నప్రసాదం అందించేలా కొత్త వంటశాల
- రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారాకు రూ.50 కోట్లకు పైగా విరాళం



2

# ఉలిక్కిపడ్డ దేశ రాజధాని

మొదటి పేజీ తరువాయి

మరో 8 వాహనాలకు మంటలు అంటుకుని దగ్ధమయ్యాయి. 10మంది అక్కడి కక్కడే మరణించారు. మరో 6గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. మరికొంత మంది క్షతగాత్రులు సమీ పంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలంలోని దృశ్యాలు భయానకంగా ఉన్నాయి. ఒక వ్యాన్ డోర్లు పేలిపోయి ఎగిరిపడగా, మరో కారు నుజ్జు నుజ్జయింది. ఇంకో కారు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. క్షతగాత్రులు ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా భీతావహ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది 20 ఫైర్ ఇంజన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, ట్రాఫిక్‌ను నిలిపివేశారు. గాయపడిన వారిని సమీపంలోని ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రికి తరలించారు. 13మంది మరణించినట్లు ఢిల్లీ ఫైర్ సర్వీసెస్, ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. అయితే, ఇది ఎలాంటి పేలుడు అనేది ఇంకా తెలియరాలేదు. ఫోరెన్సిక్, సాంకేతిక నిపుణుల బృందాలు ఘటనాస్థలికి చేరుకుని ఆధారాలు సేకరిస్తున్నాయి. పేలుడుకు గల కారణాలను అన్వేషిస్తున్నారు. ఇదే రోజు హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఒక ఇంట్లో సుమారు 2,900 కిలోల పేలుడు పదార్థాలు లభ్యం కావడం ఈ ఘటనపై పలు అనుమానాలకు తావిస్తోంది. జమ్మూకశ్మీర్‌కు చెందిన ఓ డాక్టర్ అద్దెకు తీసుకున్న ఇంట్లో ఈ పేలుడు పదార్థాలు దొరకడంతో, ఢిల్లీ పేలుడు వెనుక ఉగ్రకోణం ఉందా అనే దిశగా కూడా అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

### హైదరాబాద్, తిరుపతి ప్రజలకు సూచన..

రైల్వే స్టేషన్లు,బస్టాండ్లు, మాల్స్,మెట్రో రద్దీ వుండే చోటు,పార్కులు,జనాలు తిరిగే చోట అక్కడున్న పరిస్థితులను గమనిస్తూ,అనుమానం కలిగితే పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. తిరు పతి ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### హర్యానా రిజిస్ట్రేషన్ కారులోనే...

దేశంలో ఉగ్రవాదుల కుట్రలు భగ్నం అవుతున్న వేళ.. రాజధాని ఢిల్లీలో పేలుడు జరగడం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవలి కాలంలో దేశంలో ఉగ్రవాద దాడులకు పాల్పడేందుకు కుట్రలు చేస్తున్న పలువురిని అరెస్ట్ చేయడం, వారి ప్రయత్నాలను భగ్నం చేయగా.. హర్యానాలో జరిగిన సంఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. హర్యానాలో భారీ మొత్తంలో ఆర్డీఎక్స్ పట్టుబడటం దేశం మొత్తాన్ని వణికించింది. అయితే ఇది జరిగిన కొన్ని గంటల్లోనే దేశ రాజధానిలో భారీ పేలుడు చోటు చేసుకోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. పేలుళ్లకు కారణమైన ఈ ఐ20 కారు హర్యానా నంబర్ ప్లేట్తో ఉండటం గమనార్హం. ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ దగ్గరలో ఉన్న సిగ్నల్ దగ్గర సాయంత్రం 6.52 గంటలకు బ్లాస్ట్ జరిగింది. స్లోగా వచ్చిన ఒక కారు రెడ్లైట్ దగ్గర ఆగింది. రెడ్ లైట్ దగ్గర ఆగిన కారులోనే పేలుడు జరిగిందని ఢిల్లీ పోలీస్ కమిషనర్ సతీష్ గోల్చా మీడియాకు తెలిపారు. ఢిల్లీ ఎర్రకోట దగ్గర జరిగిన ఈ పేలుడు ఘటనలో 13 మంది మృతి చెందారు. 24 మంది గాయపడ్డారు. ఈ ఘటనతో ఉలిక్కిపడిన ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఇప్పటికే ఈ పేలుళ్ల కేసులో అనుమానితులుగా ఇద్దరిని అదుపులోకి తీసుకుని ఢిల్లీ పోలీసులు విచారిస్తున్నారు.

# డాక్టర్లే ఉగ్రవాదులు

మొదటి పేజీ తరువాయి

తీసుకున్న గది నుంచి ఏకంగా 360 కిలోల అనుమానాస్పద అమ్మోనియం నైట్రేట్ (పేలుడు పదార్థాల తయారీకి వాడే రసాయనం)ను, ఒక అసాల్ట్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కశ్మీర్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రథర్‌ను విచారించగా లభించిన కీలక సమాచారం మేరకు ఈ సోదాలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేసులో ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ ముజమిల్ షకీల్, రథర్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. పట్టుబడిన రసాయనాన్ని ముజమిల్ షకీల్ అద్దెకు తీసుకున్న గదిలో ఎనిమిది పెద్ద, నాలుగు చిన్న సూట్‌కేసుల్లో దాచిపెట్టారు. రైఫిల్ మాత్రం అదే ఆసుపత్రిలో పనిచేసే మహిళా డాక్టర్ కారులో దొరికింది. ఆమెను కూడా పోలీసులు విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులలో అసాల్ట్ రైఫిల్, మూడు మ్యాగజైన్లు, 83 లైవ్ రౌండ్లు, ఒక పిస్టల్, టైమర్లు, రిమోట్ కంట్రోల్స్ ఉన్నాయి. నిషేధిత ఉగ్రసంస్థలైన జైష్-ఎ-మొహమ్మద్, గజ్వాత్-ఉల్-హింద్‌తో జమ్మూకశ్మీర్‌కు చెందిన కొందరు డాక్టర్లకు సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నారు. కశ్మీర్ లోయకు సంబంధించిన పేలుడు పదార్థాల రికవరీలలో ఇది ఇటీవలి కాలంలో అతి పెద్దదని అధికారులు తెలిపారు

# ముందు అవగాహన.ఆ తర్వాతే చలానా

మొదటి పేజీ తరువాయి

అప్పుడు చలానాలు వేయాలని స్పష్టం చేశారు. దీని వల్ల నిబంధనలు ఉల్లంఘించిన వారికి తాను తప్పు చేసినందు వల్లే చలానాలు వచ్చాయనే భావన కలుగుతుందని చెప్పారు. ఇందులో కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాట, అగ్ని ప్రమాదాలు వంటి అంశాలను సీఎం ప్రస్తావించారు. ఇలాంటివి జరగ్గకుండా ఉండేలా పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి... నిర్మాణత్మక ప్రణాళికను తయారు చేయాలని నిర్దేశించారు. దీనికి సంబంధించి ఎస్‌ఓపీలను సిద్ధం చేసి వారం రోజుల్లోగా అందివ్వాలని సీఎం అధికారులను ఆదేశించారు. జన సమూహాల్లో తొక్కిసలాటలు జరగకుండా క్రౌడ్ మేనేజ్మెంట్‌ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా రోడ్డు ప్రమాదాలను ఏ మేరకు నియంత్రించగలమనే అంశాన్ని కూడా విశ్లేషించాలని చెప్పారు.

**రహదారులపై గుంతలు కన్పించకూడదు**

పాలనలో తన ప్రాధాన్యతలను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు.రాష్ట్రంలో గుంతలు లేని రహదారులు, డ్రైనేజీలు, నీటి నిర్వహణ, ఉద్యోగ, ఉపాధి కల్పన, పంటలకు మద్దతు ధర... ఇవే తన ప్రాధాన్యతలని స్పష్టంగా చెప్పారు. అధికారులు ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యతలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఇప్పటికీ రోడ్లు సరిగా లేవనే ఫీడ్ బ్యాక్ వస్తుందని అలా జరగకుండా చూసుకోవాలని చెప్పారు. గత పాలనలో రహదారుల నిర్వహణ కూడా పట్టించుకోలేదని... ఆ నిధులను వేరే కార్యక్రమాలకు మళ్లించారని.. అందువల్లే రహదారులు దారుణంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. కారణలేమైనా.. రోడ్లపై గుంతల్లేకుండా చూడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని... తక్షణం ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇదే విధంగా డ్రైనేజీల నిర్వహణ కూడా సరిగ్గా చేపట్టాలని... నిర్వహణ సరిగా లేకపోవడం కారణంగా నీళ్లు నిలిచిపోయే పరిస్థితులు ఉండకూడదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వహించాలని...వాటి గురించి నిరుద్యోగ యువతకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, రైతులకు సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు.

**అవినీతి ఉండకూడదు... పనితీరు మెరుగవ్వాలి**

ప్రభుత్వం అందిస్తున్న వివిధ పౌరసేవలపైనా ముఖ్యమంత్రి సమీక్షలో చర్చించారు. రిజిస్ట్రేషన్ సేవలు, పారిశుద్ధ్య, రేషన్ పంపిణీ, దీపం-2.0 వంటి పథకాల పనితీరుపై అధికారులతో సమీక్షించారు. గతంతో పోల్చుకుంటే రిజిస్ట్రేషన్ల సేవల విషయంలో పనితీరు కొంతమేర మెరుగైందని అన్నారు. కొన్ని చోట్ల కొందరు అధికారుల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని... దీన్ని సరిచేసుకునేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. రెండున్నర నెలల్లో రిజిస్ట్రేషన్ సేవల్లో తాను ఆశించిన మార్పులు కన్పించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి పార్ధసారథి, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వ్యయ బిల్లుకు సెనెట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదించిన ఒప్పందానికి ఎనిమిదిమంది డెమొక్రాట్లు మద్దతు తెలిపారు. దీంతో సెనెట్‌లో వ్యయ బిల్లు ఆమోదం పొందింది. కీలకమైన ఆరోగ్యపరమైన భరోసాను కల్పించే ఒబామా కేర్ ఒప్పందం లేకుండా డెమొక్రాట్లు వెనక్కి తగ్గి బిల్లుకు మద్దతు తెలిపి భయంకరమైన తప్పు చేశారని సోషలిస్టు, సెనేటర్ బెర్నీ స్టాండర్స్ విమర్శించారు.ఏం జరుగుతుంది?వ్యయ బిల్లును సెనెట్ ఆమోదించడంతో ప్రభుత్వం కొన్ని నిధులు మంజూరు చేయగలుగుతుంది. ఆహార సాయం, వృద్ధుల కార్యక్రమాలు, ఆరోగ్య రక్షణ వంటి పద్దులకు వచ్చే ఏడాది జనవరి 30వ తేదీ వరకూ నిధులు సమకూరుతాయి. రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు%ౌ%. షట్‌డౌన్ కాలంలో తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటారు. నోటీసులు అందుకున్న వారు కూడా ఉద్యోగాలలో చేరతారు. షట్‌డౌన్ సమయంలో ప్రభుత్వ కార్యక్రమాలకు తమ సొంత నిధులు ఖర్చు చేసిన రాష్ట్రాలకు వాటిని రీయంబర్స్‌మెంట్ చేస్తారు. ప్రభుత్వానికి నిధులు అందించే ద్వైపాక్షిక బిల్లులను ఒప్పందంలో చేర్చారు.ఆరోగ్య సబ్సిడీల పొడిగింపుపై వచ్చే నెలలో ఓటింగ్‌సెనెట్‌లో రిపబ్లికన్లకే మెజారిటీ ఉంది. రిపబ్లికన్లు 53 మంది ఉండగా డెమొక్రాట్ల సంఖ్య 47 మాత్రమే. వ్యయ బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 60 ఓట్లు అవసరమవుతాయి. అంటే కనీసం మరో ఏడుగురు సభ్యుల మద్దతు అవసరమవుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును సమర్ధించేందుకు ఎనిమిదిమంది డెమొక్రాట్లు అంగీకరించారు. బిల్లుకు తాను మద్దతు ఇవ్వబోనని సెనెట్ మైనారిటీ నాయకుడు చక్ స్కమర్ స్పష్టం చేశారు. కొందరు డెమొక్రాట్లతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అఫోర్డబుల్ కేర్ చట్టం (ఆరోగ్య సంరక్షణ) కింద సబ్సిడీలను పొడిగించేందుకు ఉద్దేశించిన బిల్లుపై డిసెంబరులో ఓటింగ్ జరుగుతుంది.డెమొక్రాట్ల శిబిరంలో అలజడివ్యయ బిల్లుపై సుమారు రెండు గంటల పాటు సెనెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ వ్యయ బిల్లుకు అనుకూలంగా చిట్టచివరి ఓటు వేశారు. మితవాద డెమొక్రాట్లు బిల్లుకు అనుకూలంగా ఓటేయడంతో అది గట్టెక్కింది. దీనిపై డెమొక్రాట్ల శిబిరంలో అలజడి రేగింది. ట్రంప్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగించాలని అమెరికన్లు కోరుకుంటున్నారని పలువురు డెమొక్రాట్లు గుర్తు చేశారు. న్యూ హ్యాంప్‌షైర్, నెవాడాలకు చెందిన ఇద్దరేసి డెమొక్రాట్ సెనెటర్లతో పాటు వర్జీనియా, ఇల్లినాయిస్, పెన్సిల్వేనియా సెనెటర్లు కూడా బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. డెమొక్రాట్ల శిబిరంలో ఉన్న ఒక స్వతంత్ర సెనెటర్ సైతం బిల్లును సమర్ధించారు. దీంతో బిల్లు ఆమోదానికి అవసరమైన అదనపు ఓట్లు లభించాయి. షట్ డౌన్ కాలంలో దాదాపు 75 వేల మంది ఫెడరల్ ఉద్యోగులను తొలగించారు. లక్షలాది పేదలకు ఆహారం సరఫరాకు అంతరాయం కలిగింది. దేశవ్యాప్తంగా విమానాలకు అంతరాయం ఏర్పడింది.

# అందెశ్రీ ఇకలేరు

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరిపోశాయి. ఆయన కృషికి గాను తెలంగాణ ప్రభుత్వం ఇటీవల రూ.కోటి నగదు సాయం ప్రకటించింది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన రూ.కోటి నగదు పురస్కారాన్ని అందుకున్నారుప్రకృతే ప్రేరఅందెశ్రీ నాటి వరంగల్ జిల్లా (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా) మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో 1961 జూలై 18న జన్మించారు. అందెశ్రీ చిన్నతనం నుంచే కష్టాలను అనుభవించారు. కడుపేదరికాన్ని చవిచూశారు. ఈయన ఒక అనాథగా పెరిగారు. ఆయనకు తన తల్లిదండ్రులు ఎవరో తెలియదు. జీవనం కోసం కొన్నాళ్లు గొర్రెల కాపరిగా పనిచేశారు. అక్కడి నుంచే ఆయన కవిత్వం రాయడం ప్రారంభించారు. ఆయన ఏ విధమైన చదువు చదవలేదపశువులను కాసేందుకు వెళ్లినప్పుడు.. అక్కడి ప్రకృతిని చూసి, పంటలను, అడవిని చూశాక తనలో సహజసిద్ధంగా కవి ఉద్భవించాడు. ఎలాంటి సాహిత్య పరిచయం లేండానే తెలుగు భాషపై పట్టుసాధించారు. ఎదుగుతున్న క్రమంలో అగ్రశ్రేణి కవుల్లో ఒకరిగా ఎదిగారు. ఆయన పాటల్లో తెలంగాణ గ్రామీణ జీవితం, యాస, సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. కేవలం ఆయన కవిగానే కాక, రాష్ట్రసాంస్కృతిక, రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. ఆయన తన పాటలతో, కవిత్వంతో తెలంగాణ ఉద్యమంలో నూతనోత్తేజం నింపారప్రత్యేకమైన శై'జయ జయహే తెలంగాణ' గీతం అందెశ్రీ రాసిన అన్ని పాటల్లోకెల్లా అత్యంత ప్రజాదారణ పొందింది. రాష్ట్రప్రజల గుండెల్లో నిలిచింది. ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించింది. 'ఎర్ర సముద్రం' సినిమా కోసం ఆయన రాసిన 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' అన్న పాట కేవలం సినీ గీతంగా మిగిలిపోలేదు. అది ప్రతి మనిషి అంతరాత్మను ప్రశ్నించేలా చేసింది. కనుమరుగవుతున్న మానవతా విలువలను కళ్లకు కట్టింఈ పాట ఇప్పటికీ, ఎప్పటికీ తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోయే ఒక తాత్విక గీతం. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో అందెశ్రీ పాటలు తూటాల్లా పేలాయి. 'జై బోలో తెలంగాణ' చిత్రానికి ఆయన రాసిన 'జన జాతరలో మన గీతం' ఉద్యమకారుల్లో నూతనోత్తేజాన్ని నింపింది. ప్రకృతిపై తనకున్న అపారమైన ప్రేమను చాటుతూ అందెశ్రీ రాసిన 'పల్లె నీకు వందనాలమ్మా పాట' ఇప్పటికీ ప్రజల మనసుల్లో స్థిరపడింది. 'గల గల గజ్జలబండి.. ఘల్లు చూడు' అంటూ తన సొంత జిల్లా ఓరుగల్లు గురించి గొప్పగా ఆయన పాట రాశారఅందెశ్రీ తన కవిత్వం, పాటలు ఆలపించేటప్పుడు ఆయన ఒక ప్రత్యేకమై శైలి అవలంబిస్తారు. పాట పాడేటప్పుడు కళ్లు మూసుకుని, తల ఊపుతూ, గంభీరంగా, తన్మయంతో పాడటం ప్రేక్షకులను పరవశింపజేస్తుంది. అలాగే అశు కవిత్వం చెప్పడంలో, జానపదాలకు జీవం పోయడంలో అందెశ్రీ దిట్ట. మట్టి మనుషుల కష్టాలను, జమీందార్ల దోపిడీని, బక్కజీవుల బతుకు చిత్రాలను తన పాటలతో కళ్లకు కట్టారు.అందుకున్న పురస్కారాల2006లో 'గంగ' సినిమాలో అందెశ్రీ రాసిన 'వెళ్లిపోతున్నావా తల్లి' అనే పాటకు నంది పురస్కారం వరించింది.. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, 2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో అందెశ్రీకి జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం.. అలాగే.. లోక్ నాయక్ పురస్కారాన్ని అందెశ్రీ అందుకున్నారు.అశ్రునివాకుటుంబ సభ్యులు అందెశ్రీ పార్థివ దేహాన్ని ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియానికి తరలించారు. ఆయన భౌతిక దేహానికి కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీలు ఈటల రాజేందర్, మల్లు రవి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, గాయని విమలక్క, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి నివాళి అర్పించారుప్రముఖుల సంతాపఅందెశ్రీ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలంగాణ సాహితీ లోకాని తీరని లోటని పేర్కొన్నారు. అలాగే మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, తెలంగాణ మంత్రులు, వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సినీ, సంగీత దర్శకుడు, గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ తదితరులు ఆయన మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఆ భగవంతులు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

నేడు అంత్యక్రియలు

అందెశ్రీ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఘట్‌కేసర్ సమీపంలోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో మంగళవారం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరుగనున్నాయి. అంతిమ సంస్కారాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. అంత్యక్రియల ఏర్పాట్లను హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, సీపీ సజ్జనార్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# ఉదయం 7 నుంచే పోలింగ్

మొదటి పేజీ తరువాయి

చేసిన 407 పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారఈవీఎంల పంపిణీ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ స్వయంగా పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశా రు. పోలింగ్ కేంద్రాల బయట గుంపులుగా ఉండటం, ఓటర్లను ప్రలోభపె ట్టడం వంటి అక్రమాలను అరికట్టేందుకు 139 డ్రోన్లను సిద్ధం చేశారు. డీఆర్‌సీ సెంటర్ వద్ద నిర్వహించిన డ్రోన్ డెమోను జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ స్వయంగా పర్యవేక్షించారుమూడంచెల భద్రతా వలయపోలింగ్ అనంతరం ఈవీఎంలను తిరిగి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియానికి తరలించి, స్ట్రాంగ్ రూమ్‌లలో భద్ర పరచనున్న నేపథ్యంలో, స్టేడియం వద్ద వెస్ట్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ పర్యవేక్షణలో నియోజక వర్గంలోని 68 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద సీఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు.

**పోల్ మేనేజ్‌మెంట్‌పై పార్టీల ఫోకస్..**

మరోవైపు, ప్రచారం ముగియడంతో ప్రధా న రాజకీయ పార్టీలు ఇప్పుడు పూర్తిగా పోల్ మేనేజ్‌మెంట్ పై దృష్టి సారించాయి. పోలింగ్ రోజున ఓటర్లను తమకు అనుకూలంగా పోలిం గ్ కేంద్రాలకు తరలించడం, పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు గమనించడం, ప్రత్యర్థుల ఎత్తుగ డలను నిలువరించడం వంటి అంశాలపై తమ పార్టీ శ్రేణులకు వార్ రూమ్‌ల నుంచి సూచన లు అందిస్తున్నాయి.గెలుపే లక్ష్యంగా చివరి నిమిషం వరకు వ్యూహ, ప్రతివ్యూహాలతో పార్టీ లు సిద్ధమయ్యాయి. మొత్తం 58 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 4 లక్షల మందికి పైగా ఓటర్లు మంగళవారం ఈవీఎంలలో నిక్షిప్తం చేయనున్నారు. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా 24 గంటల పాటు పనిచేసే 1950 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ తెలిపారు.

# ఒక్కరోజే మూడు ఆలయాలకు అంబానీ భారీ విరాళాలు..

కేరళలోని గురువాయూర్ ఆస్పత్రికి తొలి విడతగా రూ.15 కోట్లుఒక్కరోజే మూడు ప్రముఖ ఆలయాలను సందర్శించిన అంబానీప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఆదివారం ఒక్కరోజే మూడు ప్రముఖ ఆలయాలను సందర్శించి, ప్రజాసేవ కార్యక్రమాల కోసం భారీ విరాళాలు ప్రకటించారు. తిరుమల, కేరళలోని గురువాయూర్, రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారా ఆలయాలకు ఆయన రూ.165 కోట్లకు పైగా విరాళాలను ప్రకటించి వార్తల్లో నిలిచారువివరాల్లోకి వెళితే... ఆదివారం వేకువజామున సుప్రభాత సేవ అనంతరం ముఖేశ్ అంబానీ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా తిరుమలలో నిత్యం 2 లక్షల మందికి అన్నప్రసాదాలు తయారు చేసేందుకు వీలుగా, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కొత్త శాటిలైట్ కిచెన్ (వంటశాల) నిర్మాణానికి రూ.100 కోట్లు విరాళంగా ప్రకటించారు. ఈ కొత్త వంటశాలను అన్నప్రసాదం ట్రస్టుకు అంకితం చేస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావడం తమకు లభించిన మహాభాగ్యమని రిలయన్స్ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొందిఅనంతరం ఆయన రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారా ఆలయాన్ని సందర్శించారు. అక్కడ భక్తుల సౌకర్యార్థం యాత్రికుల సముదాయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో పూర్తికానున్న ఈ ప్రాజెక్టు కోసం రూ.50 కోట్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.15 కోట్లను విరాళంగా అందజేశారుఅలాగే కేరళలోని గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి తనవంతు సహాయం ప్రకటించారు. తొలి విడతగా రూ.15 కోట్ల చెక్కును ఆలయ అధికారులకు అందజేశారు. ఒకే రోజు మూడు ఆలయాల్లో అన్నదానం, వసతి, వైద్యం వంటి సేవా కార్యక్రమాలకు అంబానీ భారీగా విరాళాలు ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉత్సవాల్లో సంభవించిన కొట్లాటలో వ్యక్తి ప్రాణాలు విడిచాడు

యలమంచిలి నవంబర్ మనసులో మాట

ఎలమంచిలి లో అత్యంత ప్రాముఖ్యత చెందిన భూలోకమాంబ ఉత్సవాలలో నెట్టి శివ, వెదుళ్ల మోహన్, కసింకోట గువ్వాలు, గొన్నబత్తుల విగ్నేష్, కొటారు రవితేజ ల మధ్య తోపులాట జరిగింది. క్షణికావేశంలో ఇరువురు ఈ తోపులాటను కొట్లాట వరకు తీసుకెళ్లారు. ఈ కొట్లాటలో నెట్టి శివని తోయగా సిమెంట్ రోడ్డుపై పడిపోగా తలకు బలమైన గాయం అయింది. తలకు బలమైన గాయం తగలడం వలన నెట్టి శివను ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వారు ప్రథమ చికిత్స చేసి అతనిని మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ కు తీసుకెళ్ళమని కుటుంబ సభ్యులకు చెప్పారు. అతను అప్పటినుండి చికిత్స పొందుతూ కె జి హెచ్ లోనే ప్రాణం విడిచాడు. ఈ కొట్లాట విషయంలో శివ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కొట్లాట జరిగిన స్థలములో ఉన్న సిసి టీవి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి వారిపై కేసు ఫైల్ చేసి ముద్దాయిలను కోర్టులో అప్పగించడం జరుగుతుందని పట్టణ సిఐ గారు ప్రెస్ మీట్ ద్వారా చెప్పారు.



# తన భూమిపై మార్ట్ గేజ్ లోను ఇప్పించాలి

సర్పీపట్నం ,నవంబర్ 10 (మనసులో మాట)

నాతవరం మండలం చమ్మచింత గ్రామ రెవెన్యూ పరిధిలో ఖాతా నెంబరు 532 సర్వే నెంబరు 201లో 2.1200 సెంట్ల జిరాయితీ మెట్టు భూమి వారసత్వంగా దాఖలు చేయబడిందని, తన భూమిలో పంట వేసి నా భూమిని అభివృద్ధి చేసుకోవడానికి నాతవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తన భూమిపై మార్ట్ గేజ్ లోను ఇప్పించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. నాతవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో



సుమారు 10 గ్రామాల తాలుకా భూములు గతంలో ఈ భూములపై మార్ట్ గేజ్ లోను చేసి ఉండేవారని, 1990 సంవత్సరంలో ఈ భూములపై అరటి తోటలపైన ఎలక్ట్రికల్ మోటార్ల లోను, ఇనుక మేట్ ల లోన్లు, గేదెల లోన్లు ఇచ్చారన్నారు. తర్వాత ఈ భూములపై మార్ట్ గేజ్ లోన్లు, ఏ విధమైన లోన్లు ఇవ్వలేదని చెప్పారు. ఆయా గ్రామాల రైతులకు అప్పటికే రూ.2.50కోట్ల వరకు అప్పులు ఇచ్చారన్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల రైతులు మా భూములపై అప్పులు ఎందుకు ఇవ్వరని ఒత్తిడి చేస్తున్నారన్నారు. చమ్మచింత, పివిన్డి. పాలెం, కేవి.శరభవరం, సరుగుడు, బురదపల్లి అగ్రహారం, జీకే.గూడెం, తాండవ, మాధవనగరం, కురువాడ, కొడవటిపూడి అగ్రహారం గ్రామాలకు గతంలో ఇచ్చిన పాత రుణాలు తప్ప కొత్తవి ఏ విధమైన రుణాలు ఇవ్వలేదన్నారు. అయితే నాతవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క పరిధిలో రైతుల భూములపూ మార్ట్ గేజ్ లోన్లు సంఘం తరపున రుణాలు ఇప్పించాలని కోరారు

# శివనామ స్మరణతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు..



కే.కోటపాడు, నవంబర్,10 ( మనసులో మాట). కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకొని మండలంలో పలు శివాలయాల్లో భారీ సంఖ్యలో పూజలు నిర్వహించారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా మండలంలోని స్వయంభు ఆలయాలుగా పేరొందిన ఆర్లి, చంద్రయ్యపేట గ్రామాలలో శివాలయాలు భక్తులతో వేలాదిగా తరలివచ్చి శివనామ స్మరణతో మారుమ్రోగాయి. మండలంలో అలాగే మండల కేంద్రం కోటపాడు, ఏ.కోడూరు చౌడవాడ తదితర గ్రామాల్లో శివాలయంలో భక్తులతో తాకిడి అధికంగా ఉంది. తెల్లవారు 4:00 నుంచి మహిళలు భారీ సంఖ్యలో చెరువులు భార్య నదుల్లో దీపాలు వదిలి శివాలయాలకు వెళ్లి చంద్రయ్య పేట గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున సహిత భ్రమరాంబిక ఆలయ%శీ%, కోటపాడు కోడూరు మల్లికార్జున స్వామి ఆలయాల్లో అన్న సమారాధనలు నిర్వహించారు

## షాంఘై-దిల్లీ విమాన సర్వీసు ప్రారంభం



**బీజింగ్,నంవబర్ 10 (మనసులో మాట):** చైనా ఈస్ట్రన్ ఎయిర్‌లైన్స్ సంస్థ షాంఘై-దిల్లీ సర్వీసును 95 శాతం ఆక్యుపెన్సీతో నడిపింది. ఐదేళ్ల విరామం తర్వాత భారత్‌కు నేరుగా విమాన సర్వీసులను నడుపుతున్న చైనా తొలి విమానయాన సంస్థగా ఇది నిలిచింది. ఎంయూ563 అనే విమానం.. 248 మంది ప్రయాణికులతో షాంఘైలోని పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరింది. భారత్‌కు చెందిన ఇండిగో సంస్థ సోమవారం నుంచి దిల్లీ- గువాంగ్‌ఝౌకు విమాన సర్వీసులను నడపనుంది. షాంఘై-దిల్లీ మార్గం అత్యంత కీలకమైంది. తాజా విమాన సర్వీసు వల్ల రెండు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక, సాంస్కృతిక సంబంధ రాకపోకలు పెరుగుతాయని చైనా అధికారిక 'గ్లోబల్ టైమ్స్' పత్రిక పేర్కొంది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2020లో రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఆ తర్వాత తూర్పు లద్దాఖ్‌లో ఉద్రిక్తతల వల్ల వీటి పునరుద్ధరణ సాధ్యం కాలేదు. గత నెల 26న రెండు దేశాల మధ్య విమాన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. నాడు కోల్‌కతా నుంచి బయల్దేరిన ఇండిగో విమానం గువాంగ్‌ఝౌలో దిగింది.

# ఢిల్లీపై కాలుష్యం పంజా



**చిన్నారులు ఉక్కిరిబిక్కిరి- ప్రతి ముగ్గురిలో ఒకరికి ఊపిరితిత్తుల్లో సమస్య- ఇండియా గేట్ వద్ద భారీ నిరసన**

**న్యూఢిల్లీ, నంవబర్ 10 (మనసులో మాట):** ఢిల్లీలో చలితోపాటు కాలుష్యం కూడా పంజా విసురుతోంది. రోజురోజుకూ కాలుష్య తీవ్రత, చలితీవ్రత పెరుగుతుం డడంతో గాలి నాణ్యత వేగంగా తగ్గుతోంది. దీంతో చిన్నారులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ప్రభుత్వం సరిగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ ఢిల్లీ ప్రజలు ఆందోళన చేశారు. వివిధ వర్గాల ప్రజలు, తల్లిదండ్రులు, పర్యావరణ కార్యకర్తలు ఇండియా గేట్ వద్ద భారీ నిరసన చేశారుప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలుష్య తీవ్రత వల్ల చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందుకే తల్లిదండ్రులు వీధుల్లోకి తరలొచ్చి ఆందోళన చేశారని ఓ పర్యావరణ వేత్త పేర్కొన్నారు. ప్రతి ముగ్గురి పిల్లల్లో ఒకరి ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయని, స్వచ్ఛమైన గాలిలో పెరిగే పిల్లలతో పోలిస్తే వీరి జీవిత కాలం దాదాపు 10 ఏళ్లు తక్కువగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ సీఎం షీలా దీక్షిత్ హయాంలో ఢిల్లీ 'గ్రీన్ క్యాపిటల్'గా ఉండేదని, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో చేరిందని మరో నిరసనకారుడు ఆరోపించారు. అయితే నిరసనకారులను అదుపులో కి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఫిలిప్పీన్స్‌ను వణికిస్తున్న 'ఫుంగ్-వాంగ్'.. సురక్షిత ప్రాంతాలకు 10 లక్షలమంది



**ద్ నంవబర్ 10 (మనసులో మాట):** ఫిలిప్పీన్స్‌ను 'ఫుంగ్-వాంగ్' సూపర్ టైఫూన్ వణికిస్తోంది. అతి తీవ్ర తుపాను ధాటికి గంటకు గరిష్ఠంగా 230 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తున్నాయి. ఈశాన్య తీరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటివరకు ఆయా ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం, 5 మీటర్ల ఎత్తువరకు అలలు ఎగిసిపడే ప్రమాదం పొంచి ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దాదాపు 10 లక్షల మందిని ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మొత్తంగా మూడు కోట్ల మందిపై ఈ తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని పౌర రక్షణ కార్యాలయం అంచనా వేసిందేశంలో అత్యధిక జనాభా కలిగిన లూజాన్ ద్వీపంలోని అరోరా ప్రావిన్స్‌లో ఇది తీరాన్ని తాకింది. స్థానికంగా 'ఉవాన్' అని పిలుస్తున్న ఈ తుపాను.. 1800 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మూడింట రెండోవంతు దేశ భూభాగం దీని పరిధిలో వస్తుందని అంచనా వేశారు. కటండువానెస్ ప్రావిన్స్‌లో సంభవించిన మెరుపు వరదల్లో ఓ వ్యక్తి మృతి చెందాడు. సమర్ ప్రావిన్స్‌లోని కాట్‌బాలోగన్ నగరంలో ఇల్లు కూలిపోయి ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. వర్షాలు, గాలుల తీవ్రతతో సమీపంలో ఉన్నవికూడా కనిపించని పరిస్థితి నెలకొన్నట్లు అధికారులు తెలిపారు. ఆయా ప్రదేశాల్లో 19 మందిని సహాయక సిబ్బంది కాపాడినట్లు చెప్పారుఒకప్పుడు అమెరికా నిర్బంధ కేంద్రంలో.. నేడు దేశాధ్యక్షుడిగా వైట్‌హౌస్‌కభారీ వర్షాల కారణంగా బికోల్, తూర్పు విసాయాస్‌లను వరదలు ముంచెత్తాయి. కటండువానెస్‌లోని గిగ్మోటో, ఇసాబెలాలోని డైనపిగ్ వంటి తీరప్రాంతాల్లో రాకసి అలలు విరుచుకుపడ్డాయి. వేలాది ఇళ్లకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అనేక చోట్ల చెట్లు కూలిపోయాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి. ముందుజాగ్రత్త చర్యగా 380కుపైగా దేశీయ, అంతర్జాతీయ విమానాలు రద్దు చేశారు. ఉత్తర ప్రావిన్సుల్లోని విద్యాసంస్థలు, కార్యాలయాలకు సోమ, మంగళవారాలు సెలవు ప్రకటించారు. ఈ ఏడాదిలో ఫిలిప్పీన్స్‌ను తాకిన 21వ తుపాను ఇది. ఇటీవలే స్థానికంగా కల్మేగీ తుపాను బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. దాదాపు 224

### మునీర్‌కు అపరిమిత అధికారాలు..

# పాక్‌లో ప్రతిపక్షాల ఆందోళనలు

**ఇస్లామాబాద్ నంవబర్ 10 (మనసులో మాట):** పాకిస్థాన్ సైన్యాధిపతి మునీర్‌కు అపరిమిత అధికారాలను కట్టబెడుతూ ప్రభుత్వం పావులు కదపడంపై ఆ దేశ ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. పాక్ రాజ్యాంగానికి 27వ సవరణ చేయడానికి నిరసనగా ఆదివారం నుంచి దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాయి. ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్(పీటీఐ), తెహ్రీకే తౌఫిజ్ అయీనే పాకిస్థాన్ (టీటీఏపీ) పార్టీలు జాతీయ స్థాయిలో ఆందోళనలకు పిలుపునిచ్చాయి. ప్రభుత్వ నిర్ణయంతో దేశ రాజ్యాంగం పునాదులే కదిలిపోతాయని ఆరోపించాయి. టీటీఏపీ నేత ఆలమ్ రజా నసీర్ అబ్బాస్ మాట్లాడుతూ... పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థలు మొత్తం కుంగిపోతున్నాయని ఆరోపించారు. దేశం మొత్తం 27వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా కదం తొక్కాలని కోరారు. సీడీఎఫ్ పదవిని సృష్టిస్తే.. సైనిక దళాల్లో కూడా సమన్వయం తప్పుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.




## కుప్పకూలిన నీటి ట్యాంక్.. జనావాసాలపై 1.38 కోట్ల లీటర్ల నీరు



కొచ్చి, **నంవబర్ 10 (మనసులో మాట):** కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది కేరళలోని తమ్మనం అనే ప్రాంతంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావాసాలపై గుమ్మరించినట్లు పడిపోయింది. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపో యాయని.. అనేక వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంత భాగం కూలిపోవడం తో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంక్‌ను 50 ఏళ్ల క్రితం నిర్మించారని.. దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.

# బెంగళూరు పరప్పన అగ్రహార జైల్లో మందు.. చిందు

బెంగళూరు నంవబర్ 10 (మనసులో మాట): పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో బందీగా ఉన్న ఐసిస్ రిక్రూటర్ వీఐపీ సౌకర్యాలు పొందుతున్నట్లు చూపిస్తున్న వీడియో ఇటీవల సంచలనం సృష్టించింది. తాజాగా అదే జైల్లో ఖైదీలు మద్యం తాగుతూ పార్టీ చేసుకొంటున్న మరో వీడియో బయటకు రావడంతో అధికారులపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వీడియోలో జైల్లోని ఖైదీలు పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ, మద్యం పార్టీ చేసుకుంటున్నట్లు కనిపిస్తోంది. బెంగళూరు పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో ప్రమాదకర ఘటనల్లో నిందితులుగా తేలిన ఖైదీలకు వీఐపీ సౌకర్యాలు కల్పించినట్లు చూపిస్తున్న వీడియో ఆదివారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో సీరియల్ రేపిస్ట్ ఉమేష్ రెడ్డి, అనుమానిత ఐసిస్ రిక్రూటర్ జైల్లో ఫోన్ వాడుతున్న దృశ్యాలు కనిపించాయి. అయితే ఐసిస్



రిక్రూటర్‌కు జైల్లో ఫోన్, టీవీ వంటి సౌకర్యాలు కల్పించినట్లు ఉన్న వీడియో ఇప్పటిది కాదని.. 2023 నాటిదని అధికారులు పేర్కొన్నారు. తాజాగా వైరలైన దృశ్యాలు మాత్రం వారం క్రితం తీసినట్లు తెలుస్తోంది.బెంగళూరు జైలుకు సంబంధించిన వరుస వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో వీటిపై కర్ణాటక డైరెక్టర్ జనరల్, జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ అధికారులు విచారణ చేపట్టారు. మొబైల్ ఫోన్‌లను ఎవరు లోపలికి తీసుకువచ్చారు, అవి ఖైదీలకు ఎలా చేరాయి అనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వరుసగా బయటకు వస్తున్న వీడియోలను ఎవరు మీడియాకు చేరవేస్తున్నారనే విషయం పైనా విచారణ జరుగుతుందన్నారు. దీనికి బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటనపై సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ.. బెంగళూరు జైలులోని పరిస్థితులపై ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## 'పోటెత్తిన జనం'.. హీటెక్కిన ప్రాంగణం



చెన్నై **నంవబర్ 10 (మనసులో మాట):** సెప్టెంబరు 27న కరూర్‌లో విజయ్ సభకు వచ్చిన జనసందోహం తమిళనాడులోని కరూర్‌లో సెప్టెంబరు 27న తమిళగం వెట్రి కళగం (టీవీకే) అధినేత, సినీనటుడు విజయ్ రోడ్‌షోలో జరిగిన తొక్కిసలాట 41 మంది ప్రాణాల్ని బలిగొంది. సుమారు 100 మందికి పైగా గాయపడ్డారు. మరెంతోమంది సొమ్మసిల్లారు. ఇరుకు ప్రాంతాల్లో ఈ తరహా రోడ్‌షోలు పెట్టడం, జనాలు భారీగా గుమిగూడటం వల్ల ఆ ప్రాంతాల్లో వేడి పెరిగి, భూతాపానికి కారణమవుతోందని చెన్నైకి చెందిన పర్యావరణ స్వచ్ఛంద సంస్థ 'భూవులగిన్ నన్బర్గళ్ (భూ మిత్రులు)' విశ్లేషించింది. ఘటన నేపథ్యంలో అక్కడ ఏర్పడిన తీవ్ర వాతావరణ మార్పులపై ఈ సంస్థ పరిశోధన చేపట్టింది. సొంతంగా రూపొందించిన పునల్ ఫ్రేమ్‌వర్క్‌తో స్థానిక సమాచారంతో పాటు గూగుల్ ఎర్త్, ఐఎండీ, పలు థర్మల్ ఎనాలసిస్ టూల్స్, 3డీ రేడియేషన్ మోడల్స్, థర్మోసైకలాజికల్ మోడల్స్‌ను తీసుకుని డేటాను విశ్లేషించింది.అక్కడి వాతావరణం, వడదెబ్బ పరిస్థితుల్ని అంచనా వేసేందుకు యూనివర్సల్ థర్మల్ క్లైమేట్ ఇండెక్స్ (యూటీసీఐ) నుంచి డేటా తీసుకుంది. కరూర్ సభకు ముందు విజయ్ నామక్కల్‌లో రోడ్‌షో చేశారు. కరూర్‌లో సభ తలపెట్టిన కూడలి నుంచి బయటకు వెళ్లేందుకు సరైన దారుల్లేవు. 20 వేలకు మించి జనాలు రావడంతో తోపులాట జరిగింది. కొన్ని గంటలపాటు వేచి ఉన్న ప్రజలు ఆహారం, నీరు, నీడ లేకపోవడంతో సొమ్మసిల్లారు. ర్యాలీకి ఎంపిక చేసుకున్న ప్రాంతం ముప్పుతో కూడినదని తేలింది.సభ నేపథ్యంలో రద్దీ ఏర్పడిన ప్రాంతం6 గంటలు.. 42 డిగ్రీల కరూర్‌లో రోడ్‌షో, సభకు 27 వేల మంది హాజరైనట్లు ప్రభుత్వం చెబుతున్నా.. 50 వేల మంది ఉంటారని అంచనా. అక్కడ సగటున చదరపు మీటర్‌కు నలుగురికి మించి జనం ఉండటం ప్రమాదకరంగా మారింది. అరుపులు, ఒకరినొకరు నెట్టుకునే క్రమంలో ఒక్కో వ్యక్తి 250 వాట్ల వేడి శక్తిని వదిలినట్లు అంచనా. ఇలా చ.మీ.కు 1,000 వాట్‌లు దాటింది. సూర్యుడు మధ్యాహ్నం నడినెత్తిన ఉన్నప్పుడే చ.మీ.కు 800 వాట్ల వేడి వస్తుంది.

ఇది అంతకు మించి. ర్యాలీకి ఎంచుకున్న 19,000 చ.మీ. వైశాల్యంలో 50 వేల మంది ద్వారా 12 మెగావాట్ల వేడిశక్తి విడుదలైందని తెలుస్తోంది. సభ వద్ద చల్లబరిచే వ్యవస్థలు దెబ్బతిన్నాయి. కరూర్‌లో ఆరోజు గాలి సెకనుకు 5 మైళ్ల వేగంతో వీస్తుంటే సభా ప్రాంగణంలో ఒక మైలులోపే ఉంది. గాలిలోని తేమ 5-10 శాతానికి పెరిగింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య రద్దీతో ఉష్ణోగ్రత 38 డిగ్రీలకు మించిపోయింది. మధ్యాహ్నం 2.30 నుంచి 40-42 డిగ్రీల దాకా వెళ్లింది. ఇలాంటి వాతావరణంలో 6 గంటలపాటు వేచి ఉండటంతో ఒక్కొక్కరుగా సొమ్మసిల్లడం, తలతిరగడం మొదలైంది. ఓ తల్లి, బిడ్డ సైతం విజయ్ రాక మునుపే మృతి చెందారని చెబుతున్నారు. వాతావరణ మార్పులతోనే ఇది జరిగి ఉండొచ్చు. విపరీతమైన వేడికి వడదెబ్బ తగిలి కొందరు తీవ్ర అస్వస్థత పాలయ్యారు. యూటీసీఐ ప్రమాణాల ప్రకారం ఉష్ణోగ్రత 38 డిగ్రీలకు మించితే వడదెబ్బకు గురవుతారు. 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటితే మరణాలకు ఆస్కారముంటుందిగుణపాఠాలు నేర్వలేదంఈ ఏడాది పూరి జగన్నాథ యాత్ర, కుంభమేళా తొక్కిసలాట, న్యూదిల్లీ రైల్వే స్టేషన్, బెంగళూరులో ఆర్‌సీబీ విజయయాత్ర, హైదరాబాద్‌లో పుష్ప సినిమా హాలు బయట తొక్కిసలాట తదితర ఘటనల్లో వాతావరణ మార్పుల కారణంగా శరీరాలు అసౌకర్యానికి గురయ్యాయి. పలువురు సొమ్మసిల్లడంతో ఈ ఘటనలన్నింటిలోనూ అక్కడ భూతాపం పెరిగిన దాఖలాలున్నాయిరోడ్‌షోలు రద్దు చేయాభూవులగిన్ నన్బర్గళ్ సంస్థ తమిళనాడు ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. భారీగా జనం హాజరయ్యే సభలు, రోడ్‌షోలకు అనుమతిచ్చేటప్పుడు వాతావరణ నిపుణుల సూచనలు తప్పనిసరి చేయాలి. అక్కడ వాతావరణాన్ని చల్లబరిచేలా ఏర్పాట్లు చేయాలి ఎక్కువ గంటలు వేచి ఉండే రోడ్‌షోలకు స్వస్తి పలకాలి. ఫిబ్రవరి- అక్టోబరు నెలల్లో అధిక వేడి ఉండటంతో పగలు బహిరంగ సభలకు అనుమతించ కూడదు. తప్పనిసరైతే జనాలకు నీడ, తగినంత మంచినీరు అందేలా చూడాలి.

## అలా చేయకపోతే.. కంపెనీలు మూసేయాల్సిందే

**దగ్గుమందు మరణాలపై కేంద్రం అల్టిమేటం**



నంవబర్ 10 (మనసులో మాట): 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు (వల్ల ఆయా రాష్ట్రాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఔషధ తయారీదారులకు కేంద్ర ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. జనవరి ఒకటి నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటిం చాలని ఆదేశించింది. లేకపోతే కంపెనీలు మూసు కోవాల్సిందేనని హెచ్చరించింది.కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆదేశాలు జారీచేసింది. జనవరి ఒకటి నాటికి ఔషధ తయారీసంస్థలు గ్లోబల్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ కు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ తేదీలో ఎలాంటి పొడిగింపులు ఉండవని తేల్చిచెప్పింది.భారత్‌లో తయారైన కొన్ని దగ్గుమందుల వల్ల స్వదేశంతో పాటు విదేశాల్లో పిల్లల మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఎగుమతి అయిన ఈ మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వ నిబంధనల అమలులో నిర్లక్ష్యం, పాత తయారీ విధానాలు అనుసరిస్తోందంటూ భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీవ్రంగా స్పందిం చింది. ఔషధ తయారీసంస్థలు.. ప్రపంచ ఆరోగ్య సంస్థప మాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి.'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గు మందును తమిళనాడు లోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు విచారణాధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సింప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, దారితీసిందని దర్యాప్తులో భాగంగా గుర్తించారు. సరైన తయారీ పద్ధతులు అవలంబించడం లేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. శ్రేసన్ ఫార్మా అనుమతులను తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే.

### ఒక్కో వ్యక్తికి 2వేల డాలర్లు ఇస్తాం: ట్రంప్

**అమెరికా నంవబర్ 10 (మనసులో మాట):** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై సుంకాలు విధిస్తూ దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. అయితే, వీటిని వ్యతిరేకిస్తూ న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలవుతుండగా, అక్కడి అధ్యక్షుడికి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా అధ్యక్షుడి అధికారాలపై సందేహాలు వ్యక్తం చేయడంపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలేం జరుగుతోందని, ఇదంతా హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. అయితే, సుంకాల వల్ల భారీ ఆదాయం సమకూరుతోందని, డివిడెండ్ కింద ఒక్కో అమెరికన్‌కు కనీసం 2వేల డాలర్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారఒక్కో వ్యక్తికి 2వేల డాలర్లు."సుంకాలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు మూరు?లు. ఇప్పుడు మనది ప్రపంచంలో అత్యంత ధనిక, గౌరవనీయమైన దేశం. ద్రవ్యోల్బణం దాదాపు లేదు. రికార్డు స్థాయిలో స్టాక్ మార్కెట్లు దూసుకెళ్తున్నాయి. లక్షల డాలర్లు వస్తున్నాయి. త్వరలోనే 37 ట్రిలియన్ల డాలర్ల రుణాన్ని చెల్లించడం మొదలుపెడతాం. డివిడెండ్ కింద ఒక్కో వ్యక్తికి (అధిక ఆదాయం ఉన్నవారికి కాకుండా) కనీసం 2వేల డాలర్లు చెల్లిస్తాం" అని పేర్కొన్నారుఅసలేం జరుగుతోంది.."ఏదైనా దేశంతో వాణిజ్య కార్యకలాపాలు నిలిపేసేందుకు, లైసెన్స్ ఇవ్వడానికి అమెరికా అధ్యక్షుడికి ఆమోదం ఉంది. అలాంటప్పుడు జాతీయ ప్రయోజనాల కోసం విదేశంపై సాధారణ సుంకాలు విధించడం సాధ్యం కాదా..? ఇదంతా హాస్యాస్పదంగా అనిపిస్తోంది. ఇతర దేశాలు మనపై సుంకాలు విధిస్తున్నప్పుడు మనమెందుకు

## ఎస్ఐఆర్' పేరిట.. ప్రజలకు కేంద్రం వేధింపులు: మమతా బెనర్జీ

**కోల్‌కతా నంవబర్ 10 (మనసులో మాట):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో కేంద్రంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి విరుచుకుపడ్డారు. 'ఎస్ఐఆర్' పేరిట ప్రజలను వేధిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఈ ప్రక్రియను ఎందుకింత హడావుడిగా నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. దీన్ని వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశార"పెద్దనోట్ల రద్దు 'నోట్‌బందీ' మాదిరిగానే.. ఎస్ఐఆర్ అనేది 'ఓట్‌బందీ'. 'సూపర్ ఎమర్జెన్సీ'కి ఇది మరో రూపం. ఎస్ఐఆర్ పేరిట ప్రజలను కేంద్ర ప్రభుత్వం వేధిస్తోంది. ఓటర్ల జాబితా సవరణ అనేది రెండు, మూడు నెలల్లోనే పూర్తయ్యే ప్రక్రియ కాదు. దీనిని బలవంతంగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల సంఘం వెంటనే దీన్ని నిలిపేయాలి" అని సిలీగుడీలో దీదీ మీడియాతో మాట్లాడుతూ అన్నారఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నందుకు భాజపాతనను జైలుకు పంపినా, గొంతు కోసినా సరేనన్నారు. కానీ, ప్రజల ఓటు హక్కును కాలరాయొద్దని విజ్ఞప్తి చేశారు. వస్తు సేవల పన్నును అతిపెద్ద తప్పిదంగా పేర్కొన్నారు. దాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. జీఎస్టీ పేరుతో ప్రజలను కేంద్ర సర్కారు దోచుకుంటోందని ఆరోపించారువిద్యాసంస్థల్లో



వందేమాతరం తప్పనిసరి: యోగి ఆదిత్యనాథపశ్చిమ బెంగాల్ తమిళనాడు సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇటీవల ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 51 కోట్ల మంది ఓటర్లను కవర్ చేయనున్నట్లు ఈసీ తెలిపింది. దీన్ని వ్యతిరేకిస్తూ బెంగాల్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ఇటీవల మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## గళ గర్జనల జడివాన అందెశ్రీ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆ గొంతుక, ఆ కలం నుంచి వెలువడిన పాటలు జీవనాడిలా, ఊపిరిలా నిలి చాయి. 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' అనే పాట ఆధునిక సమా జంలో మానవీయ విలువలు, నైతిక ప్ర మాణాలు ఎలా పతనమవుతున్నాయో, మనిషి కేవలం స్వార్థంతో ఎలా జీవిస్తున్నాడో లోతుగా విశ్లేషిస్తూ యావత్ ప్రజా నీకాన్ని ఆత్మవిమర్శ చేసుకునేలా ఆలోచింపజేసింది. ఆ పాటలోని ఆర్తి, సందేశం ఆ యన రచన ఎంత గొప్పదనేదీ లోకానికి చాటి చెబుతుందిఅనుక్షణం ప్రజల మ ధ్యనే జీవిస్తూ, తాను నడియాడిన నేలను విడిచి బ్రతకలేనంటూ తన తుది శ్వాస వరకు ఒక సామాన్య మానవుడిగానే జీ వించి, తన సాహిత్యంతో కోట్ల ప్రజల హృ దయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు ఆ అద్వితీయ వాగ్గేయకారుడు అందెశ్రీ. ఆ యన రచనలు చరిత్రపుటల్లో శాశ్వతంగా నిలబడతాయి. అందుకు నిలువెత్తు నిదర్శనం ఈ పాట 'జయ జయహే తెలం గాణ' గీతం. ప్రత్యేకించి 'జయజయహే తె లంగాణ' గీతం కేవలం ఒక పాట మాత్ర మే కాదుఅది తెలంగాణ ప్రజల దశాబ్దా ల ఆకాంక్షకు, పోరాట త్యాగాలకు ప్రతీకగా నిలిచిన ఉద్యమ గీతం. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన పదేళ్ల తరువాత ఈ ఉద్యమ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడం అందె శ్రీ సాహిత్యానికి దక్కిన అత్యున్నత గౌర వం. ఈ గీతం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉ ద్యమ స్ఫూర్తికి, చరిత్రకు, సంస్కృతికి, గొ ప్పదనానికి సజీవ రూపంగా అద్దం పడుతుంది. అందెశ్రీ భౌతికంగా మనకు దూర మైనప్పటికీ 'జయ జయహే తెలంగాణ' పాటలో ఆయన చిరంజీవిగానే నిలిచి ఉంటారు.కవిత్వం నేపథ్యం.అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య. ఆయన 1961 జూలై 18న వరంగల్ జిల్లా (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా), మద్దూరు మం డలం, రేబర్తి గ్రామంలో జన్మించారు. ఆ యన బాల్యం కష్టాల కడలిలో అనాథగా గడిచింది. ఆయనకు ఏ విధమైన సంప్రదాయ, అధికారిక విద్య లభించలేదు. ఆ యన నిరక్షరాస్యుడైనప్పటికీ, తెలంగాణ పల్లె వాతావరణంలో, జానపద కళారూపాలతో మమేకమై అపారమైన అనుభ వాన్ని, లోకజ్ఞానాన్ని సంపాదించారుబా ల్యంలో గొర్రెలు కాసే వృత్తిలో, ప్రకృతి ఒడిలో స్వతస్సిద్ధంగా పాటలు ఆశువుగా అల్లేవారు. తెలంగాణ పల్లె జీవితం, శ్రమ, కష్టాలు, పండుగల సంస్కృతి ఆయన కవిత్వానికి తొలి గురువులుగా నిలిచాయి. పల్లెటూరి జీవన విధానం, జానపద సాహి త్యం, పాటలు ఆయన కవిత్వానికి మూల స్తంభాలుగా మారాయి. ఎలాంటి సాహి త్య నేపథ్యం లేకపోయినా, తనలోని సహజసిద్ధమైన ప్రతిభతో, స్వయంకృషితో అ గ్రశ్రేణి కవుల్లో ఒకరిగా ఎదిగారు. శృంగేరి మఠానికి చెందిన శంకర్ మహారాజ్ ఆయన పాటలు విని ప్రత్యేకంగా ప్రోత్సహించారుఉద్యమ సారదిమలిదశ తెలంగాణ ఉద్యమంలో కవిగా, సాంస్కృతిక సారథిగా అందెశ్రీ ని రుపమానమైన, మహోన్నతమైన పాత్ర పోషించారు. ఆయన పాటలు, కవిత్వం తె లంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని, అంతర్గత చైతన్యాన్ని నింపాయి. 'తెలంగాణ ధూంధాం' కార్యక్రమాలకు రూపకల్పన చేసి, రూపశిల్పిగా ఉండి ప్రజల్లో రాజకీ య అవగాహన కల్పించారు. ఆయన రచనలు తెలంగాణ ప్రజల సామ్యవాద ఆకాంక్షలకు ప్రతిబింబాలుగా నిలిచాయి. తెలు గు సినిమా రంగంలో రచయితగా వారి పాత్ర మరువలేనిది. 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' పాటను 'ఎర్ర స ముద్రం' సిని మా కోసం రాశారు. ఈ పా ట ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల తె లుగు సిలబస్ లో కూడా చేర్చబడింది'పల్లె నీకు వందనములమ్మో' వంటి పాటలు తెలంగాణ పల్లెటూరి స్వచ్ఛతను, సహజత్వాన్ని కండ్ల కు కట్టినట్టుగా ప్రదర్శిస్తాయి. 'గంగ', 'బతుకమ్మ', 'బొమ్మల కొ లువు' వంటి అనేక సినిమాలకు పాట లు, సందర్భోచిత సంభాషణలు అందించి, త న సాహిత్య ప్రతిభను వెండితెరపై కూడా అద్భుతంగా చాటుకున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006 లో 'గంగ' చిత్రానికి ఉత్తమ గేయ రచయితగా ప్రతిష్ఠాత్మక నంది పురస్కారం లభించింది. దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 'లోకకవి' బిరుదుతోపాటు అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబ ల్ పీస్ వారి గౌరవ డాక్టరేట్ వంటి అనేక జాతీయ, సాహితీ పురస్కారాలు అందుకున్నారు అందెశ్రీఅక్షరమే చైతన్యంగా.అందెశ్రీ కవిత్వం కేవలం భావోద్వేగాలను మాత్రమే కాక, సామాజిక, రాజకీయ స్పృహను కూడా మేల్కొలిపింది. ఆయన రచనల్లోని పద బంధాలు సాధారణ ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యే రీతిలో ఉండి, వారి హృదయాలను హత్తుకునేవి. దళితులు, బహుజనులు, అణగారిన వర్గా ల బాధలు, ఆకాంక్షలు ఆయన సాహిత్యానికి ప్రధాన వస్తువులు. ఈ ప్రజాకవి తన పాటల ద్వారా కేవలం ప్రశ్నించడమే కాకుండా, పాలకులలో బాధ్యతను గుర్తుచేశారు. అందుకే ఆయన గీతాలు ప్రజా స్వామ్య వ్యవస్థలో ఒక నిరంతర విమర్శనాస్త్రంగా పనిచేస్తున్నాయి.ఉద్యమ సమ యంలో ఆయన పాటలు కార్యకర్తలకు ఆయుధాలుగా మారగా, నేడు అవి పాలకులకు నిరంతరం తమ బాధ్యతను గుర్తు చేసే హెచ్చరిక గంటలుగా మారుతున్నా యి. ఆయన కవితా అందెల స్వరానికి మరణం లేదు. ఎందుకంటే ఆయన పాట లు కేవలం వర్తమానం కోసం రాసినవి ఎంతమాత్రం కాదు. అవి నాటికి, నేటికి, రేపటికి కూడా సమాజంలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాయి. నేటి యువత, కళాకారులు పదవుల వ్యామోహంలో పడకుం డా, నిజాయితీగా కళా సేవ చేయాలనే గొ ప్ప ఆదర్శాన్ని అందెశ్రీ తన జీవితం ద్వా రా, సాహిత్య వారసత్వం ద్వారా చూపించారు. పాట రూపంలో ప్రశ్నించే ఆ గొం తుక మూగబోయినా, ఆ పాట మాత్రం స జీవంగా ఉండిపోయింది.ఇది తెలంగాణ కళాకారులకు, రచయితలకు ఎప్పటికీ ప్రేరణగా, చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుంది.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# ఐర్లాండ్ అధ్యక్ష పీఠంపై సోషలిస్టు



ఆమె ఒక పేద కుటుంబంలో 14 మంది సంతానంలో ఒకరిగా పుట్టింది. తల్లి చిన్నప్పుడే చనిపోగాబీ తండ్రి, తోబుట్టువుల సంరక్షణలో పెరిగింది. కష్టాలు, సర్దుబాట్లు ఆమెకు బాల్యం నుంచే పరిచయం. వాటన్నింటినీ చూస్తూ పెరిగారు. ఈ నేపథ్యంలోనే సమస్యలపై గొంతెత్తటం మొదటి నుంచీ అలవాటైంది. సోషలిస్టు విధానాలే ప్రజల సమస్యలను పరిష్కరిస్తాయని ఆమె నమ్ముతారు. ఆ స్ఫూర్తితోనే పోరాడి, రాజకీయాల్లో రాణించి, ఇప్పుడు వామపక్షాల మద్దతుతో ఐర్లాండ్ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఆమె పేరు కేథరీన్ కొన్నోల్లిఈ ఏడాది అక్టోబర్ 24న జరిగిన ఐర్లాండు అధ్యక్ష ఎన్నికల్లో కేథరీన్ 63 శాతం ఓట్లతో అఖండ విజయం సాధించారు. నవంబర్ 11న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్నారు. కేథరీన్ అసలు పేరు.. కేథరీన్ మార్టినా అన్ కొన్నోలి. 1957 జూలై 12న గాల్వే నగరంలోని శాంటల్లాలో పుట్టారు. వారి తల్లిదండ్రులకు 14 మంది (ఏడుగురు మగపిల్లలు, ఏడుగురు ఆడపిల్లలు)లో ఈమె తొమ్మిదవ సంతానం. కొన్నోలికి తొమ్మిదేళ్ల వయసులోనే తల్లి ఆస్తమాతో బాధపడుతూ చనిపోయారు. ఈమె తండ్రి హోమ్‌బిల్డర్. చేపల్ని పట్టే బోట్లను తయారుచేసి అమ్మేవారు. తమ తోబుట్టువులందరినీ పెంచడానికి తన తండ్రి ఎంతో కష్టపడ్డారని.. ప్రతిరోజూ పనికెళ్లేవారని, తమ అక్కలే తల్లులయ్యి.. తమ ఆలనాపాలనా చూసేవారని కేథరీన్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారకేథరీన్‌కు ఎన్ని అడ్డంకులున్నా.. కష్టపడి చదువుకున్నారు. 1970లో గాల్వే విశ్వవిద్యాలయం నుండి సైకాలజీ బ్యాచిలర్ డిగ్రీ చేశారు. ఆ తర్వాత 1981లో యూనివర్సిటీ ఆఫ్ లీడ్స్ నుండి క్లినికల్ సైకాలజీలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. కొన్నేళ్లు క్లినికల్ సైకాలజిస్ట్‌గా ప్రాక్టీస్ చేశారు. 1989లో గాల్వే విశ్వవిద్యాలయం నుండి న్యాయ విద్యనభ్యసించారు. ఆ తర్వాత కింగ్స్ ఇన్స్ (ఐర్లాండ్ బార్‌కు ఇన్ ఆఫ్ కోర్ట్)లో చదువుకొని 1991లో న్యాయవాది అయ్యారు. రాజకీయా ల్లోకి ప్రవేశించే వరకు ఆమె ఫ్యామిలీ, పర్సనల్ లా కింద ప్రాక్టీస్ చేశారు. ఈమె తాను ప్రేమించిన బ్రియాన్ మెక్ ఎనరీని 1992లో వివాహమాడారు. ఈయన కూడా తన తండ్రిలాగా వడ్రంగి పనే చేసేవారు. ఈ జంటకు ఇద్దరు కుమారులు. ఈమె జర్మనీ భాష కూడా మాట్లాడతారు. తాను ఏ మతానికి చెందిన వ్యక్తిని కానని.. తనకే మతం లేదని చెబుతారఈమెకు చిన్నతనం నుంచే సేవాగుణం ఎక్కువ. టీనేజ్ వయసు నుంచే వృద్ధులకు అన్నం అందించడం, పిల్లలను చూడడం వంటి సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. చిన్నతనం నుంచే సమస్యలపై స్పష్టత, పరిష్కారానికి పోరాడటం తెలిశాయంటే.. ప్రజా సమస్యలపై అవగాహన, సోషలిజం సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవడం వల్లేనని ఆమె ఎంతో స్పష్టంగా చెబుతారఌ1997 ఎన్నికల తర్వాత ఈమె లేబర్ పార్టీలో చేరారు. 1999లో గాల్వే సిటీకి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. తనను చూసి స్ఫూర్తి పొంది తన సోదరి కూడా రాజకీయాల్లోకి వచ్చారు. 2004లో ఈమె సోదరి కోలెట్ కూడా కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేశారు. సిటీ పశ్చిమ ప్రాంతంలో తన సోదరి పోటీ చేయగా.. కొన్నోలీ నగర మేయర్‌గా పోటీ చేశారు. అక్కచెల్లెళ్లిద్దరూ ఈ ఎన్నికల్లో గెలుపొందడం విశేషం. కేథరిన్ కౌన్సిలర్‌గా 17 సంవత్సరాలు పనిచేశారు. ఇందులో ఒక సంవత్సరం (2004–2005) మేయర్‌గా బాధ్యతలు నిర్వహించారు. స్థానిక రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే క్రమంలో ఆమెకెన్నో ఆటుపోట్లు ఎదురయ్యాయి. వాటినన్నింటినీ తట్టుకుని నిలబడ్డార2007లో పార్టీ నుంచి బయటకొచ్చి స్వతంత్రంగా పోటీ చేశారు. అయితే, 2007లోనూ, 2011లోనూ ఓటమి చెందారు. 2016 సార్వత్రిక ఎన్నికల్లో గాల్వే వెస్ట్ నియోజకవర్గం నుండి పోటీ చేసి డైల్ ఐరన్ (పార్లమెంటు దిగువ సభ)కు ఎన్నికయ్యారు. 2020 జూలై నుండి 2024 నవంబర్ వరకు ఐరిష్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ పదవిలో ఉన్నారు. ఈ పదవిని నిర్వహించిన మొదటి మహిళగా ఈమె రికార్డు సృష్టించాంకౌన్సిలర్‌గా, మేయర్‌గా ఉన్న సమయంలో ఈమె సముద్ర తీర ప్రాంతానికి సమీప నగరమైన గాల్వే అభివృద్ధికి కృషి చేశారు. వాతావరణానికి సంబంధించి విషయాల్లోనూ, వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక ఇంధన అభివృద్ధి వంటి రంగాల్లో స్థానిక నియంత్రణ అవసరమని నొక్కి చెప్పారు. రోడ్లను అభివృద్ధి చేశారు. సమాజంలోని అన్ని వర్గాల సమానత్వం కోసమే ఆమె అహర్నిశలు కృషి చేశారు. ఐరిష్ జాతి ప్రయోజనాలకు ఆమె ఎంత నిబద్ధతతో కట్టుబడి ఉన్నారనడానికి పార్లమెంటులో ఆమె చేసిన ప్రసంగాలే సాక్ష్యం2025 అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోనూ ఆమె ప్రజా సమస్యలపైనే గళమెత్తారు. ఇళ్లు, హక్కులు, ఐరిష్ భాషను పరిరక్షణ తదితర అంశాలపై హామీనిచ్చారు. ఆ సమస్యలపై ఆమెకున్న స్పష్టత, ప్రజలకు వాటి అవసరత ఆమెను విజయపథానికి నడిపించాయి. కేథరిన్ సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. చిన్నారులతో ఆడుకునేటప్పుడు చిన్నపిల్లలా అయిపోతారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో వీధిలో చిన్నారులతో ఫుట్‌బాల్ ఆడిన వీడియో కూడా తెగ వైరల్ అయింది. ఈమెకు స్పోర్ట్ అన్నా మక్కువే. యుక్త వయసులో ఉన్నప్పుడు అనేక మారథాన్, బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్నారఐర్లాండ్ దేశ జనాభా 53 లక్షలు. ఇప్పటికీ యునైటెడ్ కింగ్‌డమ్ నియంత్రణలోనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఐదు నుండి 8 కోట్ల మంది ఐరిష్ వారు ఉన్నారని ఓ అంచనా. అనేక ప్రాథమిక అవసరాలు కూడా తీరని ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అధ్యక్షురాలిగా ఎన్నికైన కేథరీన్ ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ప్రధాన సమస్య ప్రజలందరికీ సొంత నివాస గృహాలు లేకపోవడం. ఇక్కడి భూములు రియల్ ఎస్టేట్‌కు అనువుగా మారడంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుని భూముల ధరలు అమాంతం పెరిగిపోయాయి. గృహాల ధరలు పెరిగి ఇళ్ల కొరత ఏర్పడింది. అక్కడి ఉద్యోగులు జీతంలో ఎక్కువ భాగం అద్దె ఇంటికే చెల్లించాల్సిన పరిస్థితి. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల ఒత్తిళ్లకు తలొగ్గమనే ప్రత్యర్థి రాజకీయ పార్టీల సవాళ్లు వెంటాడుతాయి. ఈ సమయంలో ఆమెకు మద్దతు ఇచ్చిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఐర్లాండ్, గ్రీన్ పార్టీ, లేబర్‌పార్టీ, పీపుల్ బిఫోర్, సోషల్ డెమొక్రటిక్ పార్టీల సమన్వయంతో ఆమె ఈ బాధ్యతలను నిర్వహించనున్నారు.

# ముసురుతో జాగ్రత్త సుమా



%వర్షాకాలం ముగిసి శీతాకాలంలో కురుస్తున్న వర్షాలు ముసురును తలపిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకుతోడు మరో వారంరోజులపాటు ఇలాంటి వాతావరణమే ఉంటుందని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అకాల వర్షాలతో పాటు అనారోగ్య సమస్యలనూ మోసుకొస్తుంది. మరి ఇంట్లోని పెద్దల, పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏం చేయాలి? చిన్న చిన్న జాగ్రత్తలతో, చిట్కాలతో మనం ఏవిధంగా సన్నద్ధం కావాలి? అనేది తెలుసుకుందాం%ౌఅకాల వర్షాలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. అసలే కొద్ది కొద్దిగా చలివాతావరణ పరిస్థితులు మొదలయ్యాయి. ఇలాంటి సమయంలో కురుస్తున్న వర్షాలు అనేక రోగాలు చుట్టుముట్టి బాధిస్తుంటాయి. వర్షాలు పడటంతో దోమలు, ఈగలు వంటి కీటకాల బెడద పెరుగుతుంది. ఇవి వైరల్ ఫీవర్లు, ఇన్‌ఫెక్షన్లు కల్గిస్తాయి. తరచూ జలుబు, దగ్గు వంటివి రావడంతో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. అసిడిటీ, ఉబ్బరం, అజీర్ణం, గ్యాస్ట్రో ఎంటెరిటిస్, అల్సర్, గ్యాస్ట్రో ఎసోఫాగియల్ రిఫ్లక్స్ డిసీజ్ వంటి గ్యాస్ట్రిక్ సమస్యలు సర్వసాధారణంగా వస్తుంటాయితల తడవకుండా చూసుకోవాలి : వర్షానికి తడిస్తే తొలుత ప్రభావం పడేది చర్మంతోపాటు వెంట్రుకల మీదే. తల తడిగా ఉన్నప్పుడు చుండ్రు అధికమవుతుంది. పేలూ పడతాయి. తలో చుండ్రు రావడం.. ఆ తర్వాత మొహంపై మొటిమలు రావడం జరుగుతుంది. ఇతర ఇన్ఫెక్షన్లు బాధించే అవకాశం కూడా ఉంది. అందుకే తల తడవకుండా గొడుగు లాంటివి ఉపయోగించాలి. తడిసి ఇంటికి వచ్చిన వెంటనే తలస్నానం చేయాకలుషిత, కల్తీ ఆహారం తీసుకోవద్దు : వర్షాకాలంలో ఉండే అధిక తేమ జీర్ణశక్తిని తగ్గిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు, విష పదార్థాల వల్ల ఆహారం, నీరు కలుషితమవటంతో వివిధ అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉంది. ఈ అనారోగ్య పరిస్థితులను వర్షాకాలంలో తప్పించుకోవటం అనివార్యమే. వైరస్ వ్యాప్తికి దోహదపడే కలుషిత ఆహారం, చల్లని పదార్థాలను తీసుకోవద్దుపరిశుభ్రతకు ప్రాధాన్యత : వర్షాలు కురిసే సమయంలో శారీరకంగా, వ్యక్తిగతంగా జాగ్రత్తలు తీసుకోవడమే కాదు. ఇంటి పరిసరాల గురించి కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ముఖ్యంగా కాలమేదైనా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడటంతో ఇంట్లో కొన్ని వస్తువులు తేమగా ఉంటాయి. ఎక్కువ తడి, తేమ చేరకుండా జాగ్రత్తలు తీసుకోఎదోమలు, ఈగలు నుంచి రక్షణ : వానాకాలంలో దోమలు, ఈగలు పెరుగుతాయి. కొన్ని రకాల జ్వరాలు, అంటువ్యాధుల వ్యాప్తికి అవే కారణం. మనం పరిసరాల్లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఇంట్లోగానీ ఇంటి పరిసరాల్లోగానీ దోమలు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలిఫంగల్ ఇన్ఫెక్షన్లు : వర్షంలో తడిస్తే ఇంటికి రాగానే పాదాలను శుభ్రంగా కడుక్కోవాలి. ఆ తరువాత తడిలేకుండా తుడుచుకోవాలి. వర్షాకాలంలో ఎక్కువగా తడవడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్ సోకే అవకాశం ఉంది. అంటువ్యాధులు రావడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇంటికి రాగానే కాళ్ళను గోరు వెచ్చని నీటితో కడుక్కోవాకాచి చల్లార్చిన నీరే మేలు : ఎక్కువసార్లు బాగా కాచి వడపోసిన నీటిని తాగుతూ ఉండాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ మంచి నీటిని నేరుగా తాగటం మంచిది కాదు. జ్వరం వచ్చి రెండు రోజుల వరకు తగ్గకుండా ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. వేడి పదార్థాలను తీసుకోవాలి. వర్షాకాలంలో కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్ తీసుకోకూడదఆరోగ్యంగా ఉండాలంటే : అధిక వర్షాల వల్ల ఫంగస్, బ్యాక్టీరియా, వైరస్‌లు వంటివి గాల్లో వ్యాపిస్తుంటాయి. అందువల్ల వర్షాల్లో తడిచే వారు అనారోగ్యం పాలవుతుంటారు. కొన్ని జాగ్రత్తలు పాటించటం ద్వారా వ్యాధులు రాకుండా ఉండొచ్చునని నిపుణులు సూచిస్తున్నారుసమతుల ఆహారం తీసుకోవటం రోజూ వ్యాయామం చేయటంజంక్, స్పైసీ, జిడ్డు గల ఆహారాన్ని తక్కువగా తీసుకోవాలి పెరుగు లేదా మజ్జిగ వంటి ప్రోబయోటిక్స్ కలిగిన పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. అవి మన జీర్ణ వ్యవస్థకు మద్దతు ఇచ్చే బ్యాక్టీరియాను కల్గివుంటాయి. పచ్చి ఆకుకూరల్లో సూక్ష్మక్రిములు లేకుండా చూసుకోవాలి. ప్రేగులకు అనుకూలమైన, తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని ఎంచుకోవాలి. ముడి కూరగాయలకు బదులుగా ఆవిరి లేదా ఉడికించిన కూరగాయలను తినాలి తద్వారా బ్యాక్టీరియా, వైరస్‌లను దరిచేరకుండా చూసుకోవచ్చు కాచి చల్లార్చిన నీటినే తాగాలి.

పిల్లల ఆరోగ్యమూ కీలకమే!

సాధారణంగా వర్షాకాలం, శీతాకాలాల్లో చిన్నారులకు తరచూ జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలు వస్తాయి. వర్షంలో తడవడం వల్ల తరచూ జలుబు, దగ్గు, జ్వరం లాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. చలి వాతావరణం ఉన్న సమయాల్లో చిన్నారులకు వేడి నీటితోనే స్నానం చేయించాలి తలంటు స్నానం చేయించేటప్పుడు వేడి నీటిలో కొన్ని చుక్కల నువ్వుల నూనె వేయాలి. దీనివల్ల పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి కొంచెం పసుపు, ఉప్పు కలిపిన మిశ్రమాన్ని చిన్నారులతో తినిపించాలి. తర్వాత గోరు వెచ్చని నీరు తాగించాలి. ఇలా చేస్తే జలుబు, దగ్గు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. గొంతు నొప్పి, దగ్గు సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు ఉప్పు, వాము, పసుపు కలిపి వేడి చేసి చిన్న గుడ్డలో కట్టుకోవాలి. దాంతో గొంతుపై నెమ్మదిగా కాపడం పెట్టాలి. ఇలా చేస్తే త్వరగా ఉపశమనం లభిస్తుంది పసుపు కొమ్ములు, గోధమలను సమాన మొత్తంలో తీసుకుని వాటిని నూనె లేకుండా దోరగా వేయించాలి. తర్వాత మెత్తని పొడిగా తయారు చేసుకోవాలి. ఈ పొడిని కొంత మొత్తంలో ఉదయం, సాయంత్రం పిల్లలకు ఇవ్వాలి. ఇలా చేస్తే శ్వాసకోశ సమస్యలు, దగ్గు తగ్గుతాయి. వాము ఒక టీస్పూన్, బెల్లం 4 టీస్పూన్లు తీసుకుని వాటిని మెత్తగా నూరుకోవాలి. ఈ కషాయాన్ని పిల్లలతో తాగించాలి. ఇలా చేయడం వల్ల జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటివి తగ్గుతాయి ఇన్ఫెక్షన్‌తో ఇబ్బంది పడుతున్న చిన్నారులకు పసుపు, పటికబెల్లం పొడిని బొగ్గు నిప్పుపై వేసి చిన్నారులతో పట్టించాలి. ఇలా చేయడం వల్ల గొంతు ఇన్ఫెక్షన్ తగ్గుతుందిగోరు వెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె కలిపి పిల్లలతో తాగించాలి. ఇలా రోజుకు రెండు సార్లు తాగిస్తే మంచి ప్రయోజనం ఉంటుంది.వారానికి కనీసం మూడు నాలుగు సార్లు ఆకుకూరలు తింటే ఎంతో మంచి ఉడకబెట్టిన సెనగలు, వేరుసెనగలు, అల్సందలు మొదలైన వాటిని వారానికి రెండు మూడుసార్లు స్నాక్‌లా తింటే మంచి వారానికి నాలుగసార్లు తెల్ల నువ్వుల ఉండలు, పల్లీ ఉండలు, సున్నుండలు తింటే వంటికి ఎంతోబలం ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది నానబెట్టిన బాదంపప్పును స్నాక్‌లాగా తినొచ్చు జీడిపప్పు, పిస్తాపప్పు వంటివి కూడా మంచిదే. కానీ పరిమితంగా మాత్రమే తినా ఉసిరికాయ, తానికాయ, కరక్కాయలను త్రిఫలాలతో త్రిఫల చూర్ణం తయారు చేస్తారు. వీటిలో విటమిన్–సి, ఫైటో కెమికల్స్, ఫైటో న్యూట్రియంట్స్, పాలీఫినాల్స్, అసెన్షియల్ ఆయిల్స్ ఉంటాయి. పోషకాల కంటే ఇందులో ఔషధ గుణాలే ఎక్కువ. ఈ చూర్ణాన్ని సమాన పరిణామంలో తీసుకుంటే ఉపయోగకరం.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 11 నవంబర్ 2025


# కవిటి కనకదుర్గాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**అధ్యక్షులుగా డాక్టర్ జ్ఞానానంద. కార్యదర్శి గా శివప్రసాద్.**



శ్రీకాకుళం (మనసులోమాట) నవంబరు 10బీ శ్రీకాకుళం జిల్లా కవిటి గ్రామంలో గల శ్రీ కనకదుర్గాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రమాణోత్సవ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు బందరు ఉమామహేశ్వరరావు, కొమ్మోజు కుమారస్వామి ముఖ్య అతిథులుగా హాజరై కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేసి కండువాలు వేసి కమిటీని ఆహ్వానించారు. నూతనంగా ఏర్పడిన ఆలయ కమిటీని శ్రీ కనకదుర్గ ఆలయ వెల్ఫేర్ అభివృద్ధి కమిటీ గా రిజిస్ట్రేషన్ చేయించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా బందరు డాక్టర్ జ్ఞానానంద, కార్యదర్శిగా బందర్ శివప్రసాద్, కోశాధికారిగా బందరు విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా తామద నరసింహమూర్తి, సహాయ కోశాధికారిగా అనుపోజు తారకేశ్వరరావు, కమిటీ మెంబర్లుగా తులసి దాస్, తామాడ భాస్కర్ రావు, లక్ష్మీనారాయణ కోర్లపు పవన్ ప్రమాణస్వీకారం చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ జ్ఞానానంద మాట్లాడుతూ గతంలో ఈ దేవాలయం పాలన అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తుల సేవలను కొనియాడారు. భవిష్యత్తులో 9 మంది కమిటీ సహాయ సహకారాలతో దేవాలయ అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడతామన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ ప్రతి శుక్రవారం మహిళా భక్తుల సౌకర్యార్థం కుంకుమ పూజలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో దంపతుల పేరు మీద ప్రతి రోజు దేవాలయంలో అర్చన జరిగేదని, భవిష్యత్తులో ఒకేరోజున ముగ్గురు దంపతులకు అర్చన జరిగే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జ్ఞానానంద తెలిపారు. ప్రస్తుతం ఏర్పడిన కొత్త కమిటీకి పూర్వపు మాదిరి లాగే పెద్దలు యూత్ కమిటీ సంఘ సభ్యులు సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మే 5న దేవాలయ వార్షికోత్సవ ఏర్పాట్లపై కమిటీతో కలిసి నిర్ణయం తీసుకోనున్నట్లు అధ్యక్షులు డాక్టర్ బిజ్ఞానం తెలిపారు.

# ఉమ్మలాడలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం



మునగపాక, నవంబర్ 10, మనసులో మాటబాబు షూరిటీ మోసం - గ్యారంటీ కార్యక్రమంఅనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మండలం ఉమ్మలాడమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాలు సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం చేపట్టార అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం ఉమ్మలాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రిపార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మొల్లేటి వినోద్ గారి అధ్యక్షతన, మరియు మొల్లేటి శంకర్ సారధ్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమం నిర్వహించారుమాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకంకరణం ధర్మశ్రీ ,అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కనువిప్పు కలిగే విధంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వేగవంతం చేయాలని కోరారఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి ఆచ్చినాయుడు, ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా రాము,గ్రామశాఖ అధ్యక్షులు మొల్లేటి ఆచ్చినాయుడు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల12 తేదీన వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం



నర్సీపట్నం ,నవంబర్ 10 మనసులో మాట)

ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకుమాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ ఆధ్వర్యంలోనర్సీపట్నం లో ఈ నెల 12 తేదీన వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం అనే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంఈరోజు పెదబొడ్డేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నర్సీపట్నం పార్టీ నాయకులు సమక్షంలో వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం పోస్టర్ను విడుదల చేయడం జరిగింఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల సన్యాసి పాత్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి రుత్తల యర్రపాత్రుడు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెట్ల అప్పలనాయుడు రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా మహిళా జిల్లా కమిటీ సభ్యులు జిల్లా మహిళా అధ్యక్షురాలు జిల్లా మహిళా సభ్యులు జడ్పిటిసిలు మునిసిపల్ చైర్మన్ ఎంపీపీలు మండల పార్టీ ప్రెసిడెంట్లు మండల బూత్ కమిటీ అధ్యక్షులు మందులు అనుబంధం విభాగ అధ్యక్షులు ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ నాయకులు పాల్గొన్నా

## జన్ మన్ హౌసింగ్ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు తక్షణమే చెల్లించాలి.



చింతపల్లి..(మనసులో మాట) నవంబర్ .10 .

11రకాల అభివృద్ధి పనులు పి వి టి జి గ్రామాల్లో పూర్తిస్థాయిలో అమలు చేయాలి.మండల కేంద్రాల్లో ధర్నా చేసి వినతి పత్రం తాసిల్దార్ వారికి సమర్పించడం అయినది. ఆదివాసి గిరిజన సంఘంజిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయఅల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలో పీఎం జన్మన్ హౌసింగ్ బకాయి బిల్లులు పివిటీజి హౌసింగ్ కు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు బిల్లులు వెంటనే చెల్లించాలని టీవీ టీజీ గ్రామాల్లో 12 రకాల అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ధర్నా చేసి వినతి పత్రం తాసిల్దార్ వారికి ఇవ్వడమైన ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్ మండల ప్రధాన కార్యదర్శి కార్యదర్శి సాగిన చిరంజీవి చిరంజీవిమాట్లాడుతూ ఆదివాసీప్రాంతంలో వెనక బడిన పి వి టీ జి గ్రామాలకు అన్ని రకాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొనివచ్చిన పీఎం జన్ మన్ పథకంలో భాగంగా ఇల్లు లేని పివిటీజి కుటుంబలకు ఒక్కో ఇల్లు నిర్మాణానికి 2.39 లక్షల యూనిట్ ధరతో ఇల్లు మంజూరు చేశారని ఆదివాసీ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూనిట్ ధర ఇల్లు నిర్మాణానికి పెరిగిన సిమ్మెంటు, రాడ్లు, ఇసుక ధరలకు ఏ మాత్రం సరిపోడం లేదదని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇల్లు నిర్మాణానికి లక్ష రూపాయలు పెంచుతున్నట్టు ప్రకటించి జీవో విడుదల చేసింది,జీవో విడుదల చేసి నెలలు కావస్తున్న ఇల్లు నిర్మాణాం చేసిన లబ్ధిదారులకు ఏ ఒక్కరికి పెంచిన డబ్బులు జమ చేయ లేదని, ప్రధాన మంత్రి జన్ మన్ యోజన లో గిరిజన పీవీటీజి గ్రామాలకు 11రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం కోసం ఈ పథకం తెచ్చాము అని ప్రకటిస్తూ, గ్రామ స్థాయిలో ఇల్లులు తప్ప మిగిలిన 11 రకాల అభివృద్ధి కార్యక్రమాల ఊసే లేదు, పీవీటీజి గ్రామాల్లో అనుసంధాన రోడ్డు ,సీసీ రోడ్డు డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, సామాజిక భవనాలు, చెక్ డ్యామ్, అంగన్వాడీ భవనాలు, పోడు భూమి పట్టాలు పంపిణి మొదలైన అనేక కార్యక్రమాలు చేయాల్సి ఉంది.కాని ఏ ఒక్క గ్రామానికి మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన దాఖలాలు లేవని పీఎం జన్మన్ పథకంలో ప్రకటించిన విదంగా పీవీటీజి గ్రామాలకు మిగిలిన 12 రకాల అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలు ఇల్లు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు తక్షణమే చెల్లించాలని అలాగే అర్హులైన పివిటిజే గిరిజనులకు జన్ హౌసింగ్ సాంక్షన్ చేయాలి 10 లక్షలు వరకు పెంచాలని లేనిపక్షంలో ఆందోళ ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జీ దావీదు. జి బేసన్న. జి లక్ష్మణరావు జి రాంబాబు. ఎం రాంబాబు. కే సింహాచలం. హౌసింగ్ లబ్దాలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు



ఎస్. రాయవరం, నవంబర్ 10,(మనసులో మాట):

ఎస్. రాయవరం మండలం భీమవరం గ్రామానిక చెందిన సుమారు 50మంది వైఎస్సార్సీపి కార్యకర్తలు ఆపార్టీనివీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమం లుకు ఆకర్షితులు కావటంతో సోమవారం ఆగ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడిఅనిత ఆదేశాలు మేరకు టిడిపిలోచేరారు. మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్దం వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి కె. వెంకటలక్ష్మి, జెడ్పీటిసి కాకరదేవి, మాజీ ఎంపిపి వై వినోద్ రాజు, వైస్ ఎంపిపి బోలిశెట్టి గోవిందరావు, టిడిపి ప్రధాన కార్యదర్శి అల్లునర్సింహామూర్తి, కోరుప్రోలు పిఎ సి ఎస్ చైర్మన్ గుర్రంరామకృష్ణ, టిడిపినాయుకులు సోమిరెడ్డి నూకరాజు, అల్లు మోహన్, పి. శ్రీనివాసరావు,పల్లెల బుజ్జి, సుంకర నారాయణ,రాము, కోన అప్పలరాజు, కొణతాల శ్రీనివాస్ రావుతదితరులు పాల్గొన్నారు

శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి

## ఆలయంలో వనభోజనాలు



వి మాడుగుల నవంబర్ పది (మనసులో మాట)

కార్తీక సోమవారం పర్వతనాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాలలో వనభోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏం కోడూరు గ్రామం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం వద్ద దాతల సహకారంతో ఆలయ కమిటీ భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వనభోజనాల అన్న సమారాధన కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు భారీగా తరలివచ్చారు. అలాగే మాల ధరించిన అయ్యప్పలు.శివలు. భవానీలు. ఈ వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 3000 మంది పాల్గొని స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

## మాదవ్ తో ముమ్మన భేటీ.



పెందుర్తి (మనసులోమాట) నవంబరు 10బీ బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు పివిఎన్ మాదవ్ ను , పెందుర్తి బిజెపి సీనియర్ నాయకులు, జీవిఎంసీ 95వ వార్డు కార్పోరేటర్ ముమ్మన దేముడు మర్యాదపూర్వకంగా కలిసారు. నగరంలో మదవ్ ను కలిసిన కార్పోరేటర్ పలు అంశాలపై చర్చించారు. పెందుర్తి నియోజకవర్గంలో పార్టీ పురోగతి గురించి ఆయనతో చర్చించారు. ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

## ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా నియోజకవర్గం స్థాయి నిరసన ర్యాలీ ధర్నా



వి మాడుగుల నవంబర్ పది (మనసులో మాట) రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు...బుధవారం ఉదయం గం.లకు మాడుగుల నియోజకవర్గం, మాడుగుల మండల ప్రధాన కేంద్రంవద్ద రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు శ్రీ బూడి ముత్యాల నాయుడు గారి ఆధ్వర్యంల మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి నిరసనల ర్యాలీ,ధర్నా కార్యక్రమం జరుగుఈ యొక్క కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు,రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ పార్టీలో వివిధ హోదా కలిగిన పార్టీ నాయకులు,మండలం పార్టీ అధ్యక్షులు,జిల్లా అనుబంధ విభాగల అధ్యక్షులు,మండల అనుబంధ విభాగల అధ్యక్షులు మరియు గ్రామ స్థాయి నాయుకులుఅందరూ తప్పక హాజరు అవ్వగలరని మనవిప్రతి గ్రామం నుండి ఇరవై మందికి తక్కువ లేకుండా పైన తెలిపిన సమయానికి తప్పకుండా హాజరై కార్యక్రమం విజయవంతం చేస్తారు అని వినయపూర్వకంగా కోరుచున్నా

అయ్యప్ప స్వామి ఆలయానికి

## జంపిన మేడిశెట్టి బ్రదర్స్ విరాళం



వి మాడుగుల నవంబర్ 10 (మనసులో మాట) మండలంలోని ఎం కోడూరు గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయానికి అదే మండలం జంపిన గ్రామం చెందిన ఏజెన్సీ వ్యాపారాలు చేస్తున్న మేడి చెట్టు అర్జున్ రావు మురళి బ్రదర్స్ 10.116 ఆలయ నిర్మాణానికి నగదును అందించడం జరిగినది .చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న భారీ నగదును అందజేయడం గర్వకారణం అని ఆలయ నిర్మాణం కులు ఆనందం వ్యక్తం చేశారు అలాగే పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తున్న వారు కూడా అయ్యప్ప స్వామి పునర్నిర్మాణానికి తగు సహాయం చేయాలని ఆలయనిర్మాలనుకులు కోరుతున్నారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు కమిటీ సభ్యులు పురప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అభయఆంజనేయ స్వామి వారి 12వ వార్షికోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించినఎమ్మెల్యే పంచకర్ల



( పరవాడ నవంబర్ 10, మనసులో మాట)

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం 79 వ వార్డు లంకెలపాలెం జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ 12వ వార్షికోత్సవ పోస్టర్ ను ఆదివారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంకెలపాలెం జంక్షన్ లో ప్రతి ఏడాది శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నవంబర్ 11, 12 ,13 వ తేదీల్లో లంకెలపాలెం జంక్షన్ లో మహత్ పంచక శాంతి కళ్యాణం మరియు మహా కుంబాభిషేకం నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా నవంబర్ 15వ తారీకు శనివారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి మడక రమేష్ నాయుడు, పున్నాన వాసుదేవరావు, ఆరి రవికుమార్, కె.వి సాంబశివరావు, తణుకు సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నా

## నాగులపల్లి శ్రీ పార్వతి సాంబశివుని దర్శించుకున్న ఎమ్మెల్యే సందర్భంగా విజయకుమార్



మునగపాక, నవంబర్ 10, మనసులో మాట

మండలంలో గల నాగులపల్లి గ్రామంలోని శ్రీ పార్వతి సాంబమూర్తిల సూలాల మహోత్సవ సందర్భంగా ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్ను ఘనంగా సత్కరించారు. శ్రీ సాంబశివుని సులాల మహోత్సవాన్ని ప్రజలంతా దిగ్విజయం చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈయన వెంట ఎలమంచిలి నియోజవర్గం టిడిపి నేత దొడ్డిశ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాము, నాగులపల్లి పిఎసి ఎస్ అధ్యక్షులు ఎల్లపు వెంకట భాస్కరరావు, పి నాగు, పి రాజు నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు మురా రమేష్ కుమార్ జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

# సుజాతనగర్‌లో కోటి సంతకాల సేకరణ



పెందుర్తి( మనసులోమాట) నవంబరు 10 జీవిఎంసీ 97వ వార్డు, సుజాతనగర్ కూడలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు, పెందుర్తి మున్సిపల్ విభాగం అధ్యక్షుడు మెంటి మహేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైసీపీ నాయకులతో కలిసి ప్రజల నుండి సంతకాలు సేకరించిన మెంటి మహేష్ మాట్లాడుతూ పెందుర్తి మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదేశాలు మేరకు రచ్చబండ కార్యక్రమం నిర్వహిం చామని, ప్రజల నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి మహేష్ బాబు, డి ఎన్ మూర్తి ,స్వామి నాయుడు,మల్లువలస సన్నీ ,సంధ్య, వర్మ, పట్నాయక్,నూకరాజు,సూరిబాబు, జోసెఫ్ రాజు,అప్పారావు, నిరంజన్,కన్నా రావు,నరసింహ మూర్తి, రాంబాబు,రెడ్డి,అల్లు ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు



మునగపాక, నవంబర్ 10, మనసులో మాట

కార్తీక మాసం మూడవ సోమవారం శైవ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయాలకు వచ్చి పెద్ద ఎత్తున శివుని దర్శించుకున్నారు. జిల్లాలో అత్యంత ప్రసిద్ధి చెందిన వాడరాపల్లి శ్రీ దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామిని జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించుకున్నారు. అలాగే టీ. శిరసపల్లి శ్రీ వీరభద్ర స్వామిని అనకాపల్లి వంటి సుదూర ప్రాంతాల నుండి వచ్చి వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ స్వామిని దర్శించుకుంటే పిల్లలు లేని వారికి సంతానం కలుగుతుందని పురాతన నుండి నమ్మకం ఉండడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అలాగే మునగపాక పురాతన శివాలయము శ్రీ కాలేశ్వరం భీమేశ్వర స్వామి భక్తులు దర్శించుకుని ప్రత్యేకమైన పూజలు చేశారు. ఈ కోవెలలో వెలవెల్లపల్లి కోటేశ్వర శర్మ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అలాగే నాగులపల్లి సోలాల మహోత్సవం సందర్భంగా జిల్లా నలుమూల నుండి భక్తులు తరలివచ్చి శివపార్వతులను దర్శించుకున్నారు. నాగులపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ని దర్శించుకోవడానికి భక్తులు తరలి రావడంతో దేవాలయం అంత భక్తులతో కిటకిటలాడింది. అలాగే మునగపాక మెయిన్ రోడ్డు పై గల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం లో భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. మునగపాక పల్లపు వీధిని గల శ్రీ సాంబ శివుని భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు



# శివనామ స్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు



కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 10: కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా కోటవురట్ల మండలంలో శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. కోటవురట్ల, ఎండపల్లి, శివాలయాలు, లింగాపురం దుర్గా మల్లేశ్వరి స్వామి ఆలయం, రాజుపేట రాజ రాజేశ్వరి సమేత రాజలింగేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నంచి భక్తులు క్యూ లైన్లలో నిలబడి పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మహిళలు ఉపవాసాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో ధ్వజ స్తంభాల వద్ద దీపారాధన చేసి పూజలు చేస్తున్నారు. రాజుపేట ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ బొడ్డేడ వెంకటరమణ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కార్తీకమాసంలో శివుడిని దర్శించుకుంటే ఎన్నో శుభాలు జరుగుతాయని స్థానిక శివాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మయ్య శర్మ తెలిపారు

## ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రమణకుమారి, ధనలక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక



అనకాపల్లి, నవంబర్ 10 (మనసులో మాట):
=ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ (సి ఐటియు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జి రమణకుమారి, కె.ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కోశాధికారి గా ఎ. కమల ఎన్నికవడం జరిగింది. ఇటీవల అనకాపల్లి లో ఏపి ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) 5 వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ మహాసభలలో నూతన కమిటీ ఎన్నికయ్యింది. 23 మంది ఆఫీస్ బేరర్స్, 30 మంది కమిటీ సభ్యులు గా మొత్తం 53 మంది రాష్ట్ర కమిటీ ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది. రాష్ట్రం లో 25 జిల్లా ల నుంచి 270 మంది ప్రతినిధులు హాజరయ్యారయూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి ప్రవేశపెట్టిన నివేదికను బలపరుస్తూ 25 జిల్లాల నుంచి జిల్లా ప్రతినిధులు మాట్లాడుతూ నివేదికను ఆమోదించారు. మహాసభ ఉత్సాహపూరితంగా జరిగాయి. నూతన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు జి. రమణకుమారి (నంద్యాల ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి (రాష్ట్ర కేంద్రం), కోశాధికారి ఎ.కమల ( ఎన్టీఆర్ జిల్లా), ఉపాధ్యక్షులు బి .సుధారాణి (విజయనగరం జిల్లా), వి. సత్యవతి (అనకాపల్లి జిల్లా), డి . అన్నపూర్ణ (నెల్లూరు జిల్లా), పి .ధనశ్రీ (కృష్ణాజిల్లా) ,జి అమరావతి (శ్రీకాకుళం జిల్లా)ఎం శివాని (మన్యం జిల్లా), కే కల్పన (ప్రకాశం జిల్లా), ఎస్ పద్మ (విశాఖ జిల్లా), ఎం నాగమణి (అనంతపురం జిల్లా), కో ఆప్షన్ కాకినాడ జిల్లా సహాయ కార్యదర్శులు ఎం వాణిశ్రీ (రంపచోడవరం), కే పోచమ్మ (ఏలూరు), ఎన్ సౌభాగ్య (సత్యసాయి జిల్లా), సుభాషిని (అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఎం వెంకటేశ్వరమ్మ (బాపట్ల జిల్లా), కే లక్ష్మి (గుంటూరు జిల్లా) , ఎం రత్నిహెచ్ లక్ష్మి (పశ్చిమగోదావరి జిల్లా), ఎం రత్నకుమారి (పల్నాడు జిల్లా) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది.

## బాక్సింగ్ పోటీల విజేతలకు అభినందనలు



సీతంపేట: ఇటీవల అరుణాచల్ ప్రదేశ్లో జరి గిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇం డియా పోటీల్లో బాక్సింగ్ 46-48 కిలోల విభా గంలో నగరంలోని మైక్ బాక్సింగ్ క్లబ్కు చెం దిన కె.సాయి లోహిత్ కాంస్య పతకం సాధిం చాడు. ఈ సందర్భంగా ఆదివారం సీతంపేటలో నిర్వహించిన విజేతల ఆత్మీయ సత్కార కార్య క్రమంలో మైక్ బాక్సింగ్ క్లబ్ స్పాన్సర్ సిం హాచలం దేవస్థానం బోర్డు మాజీ సభ్యుడు సం పంగి శ్రీనివాసరావు లోహిత్కు బాక్సింగ్ కిట్ అందజేసి అభినందించారు. వివిధ విభాగాల్లో బాక్సింగ్ లో తలపడి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి ట్రాక్ సూట్లు అం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభచూపి పతకాలు సాధించాలన్నారు. క్రీడాకారకాంస్య పతక విజేత సాయిలోహిత్కు బాక్సింగ్ కిట్ అందిస్తున్న సంపంగి శ్రీనివాసరావలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ హెడ్ కోచ్ హరీష్, కోచ్ దినేష్, చిత్రానంద్ పాల్గొన్నా

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న బీలా ప్రవంతి

మునగపాక, నవంబర్ 10, మనసులో మాట
శ్రీకాళహస్తి దేవస్థానం లో శ్రీ కాళహస్తీశ్వర స్వామికి ఆకాశదీపం వెలిగించి పూజలు నిర్వహించిన శ్రీ కాళహస్తి దేవస్థానం బోర్డ్ డైరెక్టర్ బీల ప్రవంతి, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు



## బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



ఎస్. రాయవరం, నవంబర్ 10,(మనసులో మాట): కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా ఎస్. రాయవరం మండలం పెద్ద ఉప్పలం గ్రామంలో పురాణ ప్రసిద్ధిగాంచిన శ్రీ ఉమా బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం కు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.ఆలయ పరిసర గ్రామాలునుండి భక్తులుస్వామివారి ఆలయానికి తెల్లవారుజామునుండి తరలివచ్చి సామూహిక అభిషేకాలలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. మండలంలోని పెద్ద గుమ్మలూరు, దార్లపూడి, చిన్నగుమ్మలూరు, ఎస్. రాయవరం, సర్వసిద్ధి, లింగరాజుపాలెం, గెడ్డపాలెం, పెనుగొల్లు శివాలయాల్లోకార్తీక సోమవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలు వద్ద ఉచిత ప్రసాదంతో పాటు అన్నసమారాధన నిర్వహించారు

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటి సంతకాల ప్రజా ఉద్యమం

మునగపాక, నవంబర్ పది, మనసులో మాట ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం మునగపాక మండలం మల్లవరం గ్రామపంచాయతీలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జ.డ్పి.టి.సి. పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచి ఇందలహేమలత సింహాచలం నాయుడు, కాయల ప్రసాదు, కర్రీఅప్పారావు, దమ్ము శివ, రావిరమణ, కర్రీ సింహాచలం, మైలపల్లితాతారావు, సాలాపుశ్రీను, పొడుగుబుజ్జిబాబు, పెంటారావు, వెంకటరమణ, బాబురావు



తదితరులు పాల్గొన్నార సంస్థాగత కమిటీలు గ్రామ శాఖ వైసీపీ కమిటీలుమరియు "మండల అనుబంధ శాఖ సభ్యుల ఏర్పాటు" చేయమని ఈ సమావేశంలో చెప్పడం జరిగింది

## లింగాల మల్లికార్జునస్వామి ఆలయానికి భక్త జనసందోహం.



పెందుర్తి (మనసులోమాట) నవంబరు10బీ కార్తీక మాసం 3వ సోమవారం సందర్భంగా జీవిఎంసీ 96వ వార్డు, ప్రశాంతినగర్ లో స్వయంభూ శ్రీ భ్రమరాంబ సమేత లింగాల మల్లిఖార్జున స్వామివారి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు, వేకువ జామునుండే వేలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు స్వామి వారికి పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించి అశేషంగా తరలివచ్చిన భక్త జన సందోహానికి తీర్థప్రసాదాలు అందచేసారు

## అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయాలి..

**గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ డిమాండ్..**

డుంబ్రిగుడ, నవంబర్ 10, (మనసులో మాట):
అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని కురిడి పంచాయితీ పితమరిగూడ గ్రామంలో సోమవారం ఆయన సందర్శించి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరం అక్టోబర్ నెల నాడు నేడు పథకం ద్వారా సుమారు 14 లక్షలతో అంగన్వాడి భవనం నిర్మాణం చేయుటకు ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. భవన నిర్మాణం పూర్తి చేయుట గత్తేదారులు తీసుకొని మధ్యలోనే అసంపూర్తిగా వదిలేసారని చెప్పారు. దీంతో అంగన్వాడి కేంద్రం లేక అంగన్వాడికి వెళ్లే చిన్నారులు అద్దె తీసుకున్న ఇరుకు గదిలోనే ఉండే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా



కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంట్రాక్ట్ తీసుకుని అంగన్వాడి కేంద్రం నిర్మాణ దశలో అసంపూర్తిగా వదిలేసిన గత్తేదారులపై చర్యలు తీసుకోవాలని, అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ అధ్యక్షుడు త్రినాథ్, గిరిజన సంఘం నాయకులు ముకుంద్, రామ్ చందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలి

కొయ్యూరు, నవంబర్ 10 (మనసులో మాట): ఈరోజు అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం యు చీడిపాలెం పంచాయతీ గ్రామంలో గల యు చీడిపాలెం ఆశ్రమ పాఠశాలను స్థానిక సర్పంచ్ దడాల రమేష్ సందర్శించడం జరిగింది. పాఠశాలకు విచ్చేసిన సర్పంచ్ విద్యార్థులకు వసతిగృహంలో అందించే మెను సక్రమంగా అందిస్తున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వున్న టీచర్స్ క్లాసులు బాగా చెప్తున్నారా లేదా తెలుసుకుని డిజిటల్ క్లాస్లులు చెప్పే విధానం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ముఖ్యంగా విద్యార్థులకు ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే హెచ్ ఎం, వార్డెన్ లు పట్టించుకుంటారా లేదా అనే దానిపై ఆరా తీశారు.ఆరోగ్య పరమైన ఇబ్బందులు వస్తే బయట హాస్పటల్స్ కి తీసుకువెళ్ళటాని టీచర్స్ క్లాసెస్



సమయం వెచ్చించాలిసివస్తుందని కాబట్టి ఏఎన్ఎం లేదా హెల్త్ అసిస్టెంట్స్ నియామకం జరిగేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని స్టూడెంట్స్, టీచర్స్ చెప్పడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ...గతంలో ప్రతి వసతి గృహంలో ఒక్కో ఆరోగ్య కార్యకర్త ఉండేవారని, వారున్నప్పుడు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారని తద్వారా హాస్టల్లో మరణాలు పెద్దగా ఉండేవి కాదని, గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడా ఆరోగ్య కార్యకర్తల నియామకం జరగకపోవడం వలన మరణాల సంఖ్య పెరిగిందని,కావున గిరిజన విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని హాస్టల్లో తక్షణమే ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని అన్నారు. ఈ విషయాన్ని గతంలో తను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్టు గుర్తుచేశారు.అలాగే విద్యార్థులతో ముచ్చటించిన సర్పంచ్ రమేష్ చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా అవసరమని,ఆటపాటల్లో రాణించి ఉపాధ్యాయులకు, తల్లితండ్రులకు మంచి పేరుని తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ శ్రీను, స్కూల్ హెచ్ ఎం కృష్ణ, వార్డెన్ ట్రైసన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలి

**నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య సూచన**



విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 10:: జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా ఎన్నికైన శివప్రసాద్ ను, విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన నరసింగరావును, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంఎస్ ఎన్ రాజు ను సోమవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ యూనియన్ నాయకులు అంకితభావంతో పనిచేసి జిల్లాకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకోవాలని కోరారు

## బ్రౌన్ చేసిన కృషి చిరస్మరణీయం



విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 10: :ప్రఖ్యాత ఆంధ్రభాషా పండితుడు, తెలుగు నిఘంటువు రచయిత సి.పి. బ్రౌన్ జన్మదినం సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి కలెక్టరేట్ ఆడిటోరియం లో సోమవారం బ్రౌన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఒ మాట్లాడుతూ, తెలుగు భాషను సంరక్షించడానికి, ప్రాచీన సాహిత్యాన్ని రక్షించడానికి సి.పి. బ్రౌన్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన సేవలను మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సెట్విజ్ సీఈవో వి. విశ్వేశ్వర రావు, సిపిఒ బాలాజీ, డిఇఒ మాణిక్యం నాయుడు, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ పాణి, ఎస్ డి సిలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### హెూం మంత్రి అనిత ఆధ్వర్యంలో

## నేడు అయ్యప్ప పడిపూజ



ఎస్. రాయవరం, నవంబర్ 10,(మనసులో మాట) సారిపల్లిపాలెం గ్రామంలోనిరాష్ట్ర హెూంశాఖా మంత్రివంగలపూడి అనిత క్యాంప్ కార్యాలయం 11 వతేదీ మంగళవారం సాయంత్రం 7 గంటలకు అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై స్వాములందరితో కలిసి పడిపూజలో పాల్గొననున్నారు సుమారు 15 వందల మంది అయ్యప్పస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారని స్థానిక టిడిపినాయకులు తెలిపారు.స్వాముల రాకతో సారిపల్లిపాలెం పరిసరాలు భక్తి శ్రద్ధలతో కళకళలాడుతున్నాయి. అయ్యప్పసేవా సంఘ సభ్యులు, నాయకులు కార్యక్రమ ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేస్తున్నారు

**కార్తీక మాసం మూడో సోమవారం కావడంతో మండలంలోని ఆ శివాలయాలు అన్ని భక్తులతో కిటికీటలాడాయి.**

అచ్యుతాపురం నవంబర్ 10 మనసులో మాట.
కొండకర్ల అందలాపల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ ఉమా జగదీశ్వరి స్వామి ఆలయంలో కార్తీక మూడవ సోమవారం సందర్భంగా ఆలయం కు విచ్చేసిన భక్తులకు ప్రసాదం వితరణ చేయడం జరిగింది. సుధాకర్( కొండకర్ల అందలాపల్లి టిడిపి ప్రధాన కార్యదర్శి మరియు అచ్యుతాపురం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, స్వా మిలు, భవానీలు పూజారులు పాల్గొన్నారు. కంఠంరెడ్డి శ్యామలరాజు, కట్టుమూరి చిట్టెశ్వరరావు, కోసూరు భాను ప్రకాష్, సూరిశెట్టి మూర్తి,కంఠంరెడ్డి నాయుడు,గోవిందు మరియు ఇషాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాలాలయంలోకి శ్రీపైడితల్లి అమ్మవారు

విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 10:: చదురుగుడిఆలయం అభివృద్ధిపనులు శరవేగంగా జరుగుతున్నాయి.ఈనేపథ్యంలో ఆలయం ప్రక్కన నూతనంగా నిర్మించిన బాలాలయంలో సోమవారం ఉదయం 11-53 నిమిషాలకు మంగళవాద్యాల నడుమ వైదికపండితులచే కళాప్రకర్షణ నిర్వహించారు.ఈకార్యక్రమాలలోభాగంగా దేవస్థానంఆధ్వర్యంలో ఆలయంలో ఆలయవేదపండితులు హెూమం నిర్వహించారు.ఈకార్యక్రమాలకు పూసపాటి వంశీయులు,స్థానిక ఎంఎల్ఏ.పూసపాటి అదితివిజయలక్ష్మి విచ్చేసారు.దేవస్థానం ఆమెకు పూర్ణకుంభస్వాగతం పలికారు. పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని హెూమందర్శించి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం దేవస్థానం సహాయ కమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారిణి కే.శిరిష ,ఆలయ ప్రధాన పూజారి శిరసుపై ఘటాలను ఉంచుకుని బాలాలయంలో ఉంచారు.తదుపరి



వెండిసింహాసనంపై నిలిపిన శ్రీపైడితల్లిఅమ్మవారి విగ్రహానికి వేదపండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారిదర్శనభాగ్యం కల్పించారు. ఆలయ ధర్మకర్తమండలి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు. చదురుగుడి నిర్మాణం పూర్తి అయ్యేవరకు బాలాలయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవాలని ,వనంగుడిలో చండీహెూమాది కార్యక్రమాలు యథావిధిగా జరుగుతాయని దేవస్థానం తెలిపింది

## క్షత్రియ సేవాసమితి వనమహెూత్సవం డిసెంబర్ 21 న (ఫిక్నిక్)



అనకాపల్లి, నవంబర్ 10 (మనసు లో మాట):
అనకాపల్లి విజయా రెసిడెన్సీ మీటింగ్ హాల్ లో సోమవారం క్షత్రియ సేవాసమితి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సేవా సమితి అధ్యక్షులు దంతులూరి దిలీప్ కుమార్ అధ్యక్షోపన్యాసం చేస్తూ డిసెంబర్ 21న క్షత్రియ సేవ సమితి వనమహెూత్సవం (పిక్నిక్) నిర్వహిస్తున్నా మన్నారు. అలాగే అనకాపల్లి లో క్షత్రియ సేవా సమితి స్థలంలో పక్కా భవనం నిర్మించడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే క్షత్రియు లందరినీ ఒక తాటి మీదకు తీసుకువచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో క్షత్రియ సేవా సమితి సెక్రటరీ పిన్నమరాజు కిషోర్ రాజు, ట్రెజరర్ మంతిన నీలావతి, ప్రత్యేక ఆహ్వానితులు దంతులూరి రాజబాబు, పెనుమత్స కృష్ణరాజు, పిన్నమరాజు శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు భూపతి రాజువర్మ, చేకూరి శ్రీనివాసరాజు, పిన్నమరాజు వాసు, పాకలపాటి రాజా, ఉప్పలపాటి నరసింహరాజు, ఆచ్చుతరామరాజు తదితరులు పాల్గొన్నారు

## క్షత్రియ సేవాసమితి వనమహెూత్సవం డిసెంబర్ 21 న (ఫిక్నిక్)

అనకాపల్లి, నవంబర్ 10 (మనసు లో మాట):
అనకాపల్లి విజయా రెసిడెన్సీ మీటింగ్ హాల్ లో సోమవారం క్షత్రియ సేవాసమితి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సేవా సమితి అధ్యక్షులు దంతులూరి దిలీప్ కుమార్ అధ్యక్షోపన్యాసం చేస్తూ డిసెంబర్ 21న క్షత్రియ సేవ సమితి వనమహెూత్సవం (పిక్నిక్) నిర్వహిస్తున్నా మన్నారు. అలాగే అనకాపల్లి లో క్షత్రియ సేవా సమితి స్థలంలో పక్కా భవనం నిర్మించడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే క్షత్రియు లందరినీ ఒక తాటి మీదకు తీసుకువచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో క్షత్రియ సేవా సమితి సెక్రటరీ పిన్నమరాజు కిషోర్ రాజు, ట్రెజరర్ మంతిన నీలావతి, ప్రత్యేక ఆహ్వానితులు దంతులూరి రాజబాబు, పెనుమత్స కృష్ణరాజు, పిన్నమరాజు



శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు భూపతి రాజువర్మ, చేకూరి శ్రీనివాసరాజు, పిన్నమరాజు వాసు, పాకలపాటి రాజా, ఉప్పలపాటి నరసింహరాజు, ఆచ్చుతరామరాజు తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్ర స్థాయి అండర్ -14 సాఫ్ట్

## బాల్ పోటిలకు ఎంపికైన జోగంపేట హైస్కూలు విద్యార్థులు



గొలుగొండ, (నవంబర్ 10),మనసులో మాట:
గొలుగొండ మండలం జోగంపేట జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.లీల విష్ణు వర్ధన్, ఎం. నూకరత్నం, ఆర్. సాత్విక రాష్ట్ర స్థాయి అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీలకు ఇటీవల మాకవరపాలెంలో జరిగిన జిల్లా స్థాయి పోటిల్లో పాల్గొని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ప్రధానోపాధ్యాయులు వి.నాగభూషణం విద్యార్థులను అభినందించారు. అయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటిల్లో కూడా విద్యార్థులు సత్తా చాటి, జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి సుబ్బారావు, రామరాజు, ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు బి. లోవరాజు, ఈశ్వరరావు, క్రాంతికుమార్ సిబ్బంది పాల్గొన్నారు

### గృహాల కోసం పెట్టుకున్న

## దరహస్తులను యాప్లో అప్లోడ్ చేయాలి

**డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి**

విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 10:: పిజిఆర్ఎస్లో అందిన వినతులకు సంబంధించి అర్జీదారులను కలిసి, మాట్లాడిన తర్వాతే , వారి సమస్య పై ఎండార్స్మెంట్ ఇవ్వాలని డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డి.ఆర్.ఓ మాట్లాడుతూ అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలని సూచించారు. పిజిఆర్ఎస్ నోడల్ అధికారి మురళి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై అవగాహన కలిగించాలని తెలి పారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. నవంబర్ 30 లోపల గృహాల సర్వే:గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను సర్వే చేసి అర్హత ఉన్న వారి వివరాలను యాప్



లో ఎం.పి.డి.ఓ నమోదు చేయాలని డి.ఆర్.ఓ తెలిపారు. నవంబర్ 30 వరకు ప్రభుత్వం సర్వే కోసం సమయం ఇచ్చిందని, లబ్ధిదారుల సర్వే పూర్తి చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు.మండల ప్రత్యేకాధికారులు సచివాలయాల తనిఖీ చేసి ప్రొఫార్మా లో వివరాలను నమోదు చేసి సమర్పించాలని సూచించారు

# డ్రంకన్ డ్రైవ్ కేసుల నిందితులకు జైలుశిక్ష విధించే విధంగా చర్యలు

**జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**

విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 10:: విజయనగరం జిల్లా బుదరాయవలస, తెర్లాం, బాడంగి, రామభద్రపురం మరియు బొబ్బిలి పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సందర్శించారు. జిల్లా ఎస్పీ పోలీసు స్టేషన్ల పరిసరాలను పరిశీలించి, స్టేషను ప్రాంగణాలను సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషనులో పని చేసే పోలీసు సిబ్బందితో మమేకమై, వారి వివరాలను, సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకొన్నారు. పోలీసు స్టేషను ప్రాంగణంలోగల వివిధ కేసుల్లోని వాహనాలను నిబంధనలు మేరకు డిస్పోజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, పోలీసు స్టేషనులోనమోదవుతున్న కేసుల తీరును అధికారులను అడిగి తెలుసుకొని, సిడి ఫైల్స్, రికార్డులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్న డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో నిందితులకు



జైలుశిక్ష విధించే విధంగా చర్యలు చేపడతామన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ప్రజలతో సత్సంబంధాలు ఉండాలని, తద్వారా పోలీసుశాఖ ప్రతిష్ట పెరుగుతుందన్నారు. పోలీసు స్టేషను ప్రాంగణాలను ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పోలీసు స్టేషనులో ప్రధానంగా నమోదవుతున్న కేసులను గురించి, శాంతిభద్రతల సమస్యల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రహదారి భద్రత పట్ల వాహనదారులకు అవగాహన కల్పించాలని, రహదారి ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై ఎప్పటికప్పుడు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, పట్టుపడిన వారిపై కేసులు నమోదు చేసి, న్యాయస్థానం లో జైలు శిక్షలు పడే విధంగా చూడాలన్నారు. మహిళలు, బాలల భద్రతకు ప్రాధాన్యత కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేకగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ గురించి, ఆపద సమయంలో శక్తి ఎస్.ఓ.ఎస్.ను వినియోగించి, రక్షణ ఏవిధంగా పొందవచ్చునో మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్' వంటి సున్నిత అంశాలు పట్ల అవగాహన కల్పించాలని, ఇందుకు మహిళా సంరక్షణ పోలీసులు, శక్తి బ ృందాల సేవలను వినియోగించుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణ చర్యలు చేపట్టాలని, గంజాయిని వినియోగించే వ్యక్తులపై ప్రత్యేకంగా ద ృష్టి పెట్టి, వారిని కట్టడి చేయాలన్నారు. గంజాయి వినియోగించే వారికి గంజాయి ఎక్కడ నుండి సరఫరా అవుతున్నది గుర్తించి, వారిపై కేసులను నమోదు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువతను సన్మార్గంలో నడిపేందుకు కౌన్సిలింగు చేయాలన్నారు. సైబరు నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు సైబరు మోసాల తీరును వివరించి, సైబరు నేరగాళ్ళ ఉచ్చులో చిక్కుకోకుండా అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. డిజిటల్ అరెస్టు అన్న ప్రక్రియ పోలీసు వ్యవస్థలో లేదని, అమాయక ప్రజలకు సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి, వారిని బెదిరించి, ఎక్కువ మొత్తంలో డబ్బులను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసుకుంటున్నారన్నారు. డిజిటల్ అరెస్టుల గురించి ప్రజలను అప్రమత్తం చేసి, క్షేత్ర స్థాయిలో అవగాహన చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషన్లలో దర్యాప్తులో ఉన్న వివిధ కేసులను, రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలించి, ఆయా కేసుల్లో దర్యాప్తును పూర్తి చేయాలని, అధికారులకు జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ దిశా నిర్దేశం చేసారు. ఈ తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, బొబ్బిలి డిఎస్పీ భవ్యారెడ్డి, చీపురుపల్లి సిఐ జి.శంకరరావు, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావు, బొబ్బిలి సిఐ కే.సతీష్ కుమార్, ఎస్ఐలు లోకేశ్వరరావు, తారకేశ్వరరావు, సాగర్ బాబు, ప్రసాదరావు, జ్ఞాన ప్రసాద్, రమేష్ కుమార్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# హుకుంపేట జీఓ నంబర్లు 2, 13, 51 రద్దు చేయాలని డిమాండ్

హుకుంపేట నవంబర్ 10 (మనసులో మాట)మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ముందు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు ఎంపీపీ కూడ రాజు బాబుకు మెమోరాండం అందజేశారు. ప్రభుత్వం హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని, అలాగే జీఓ నంబర్లు 2, 13, 51లను రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమిటీ కో-కన్వీనర్లు టి.కృష్ణరావు, బి.కృష్ణంరాజు మాట్లాడుతూకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల అభీష్టానికి విరుద్ధంగా, వారి ప్రత్యేక హక్కులను ఉల్లంఘిస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇచ్చాయని విమర్శించారుజారీ చేసిన జీఓలు 1/70 చట్టం, పేసా చట్టం మరియు 1996 అటవీ హక్కుల చట్టంకు వ్యతిరేకంగా ఉన్నాయని తెలిపారుప్రభావిత ప్రాంతాల ఆదివాసులు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నారని గుర్తుచేశారహుకుంపేట మండల సర్వసభ్య సమావేశంలో కూడా

**సర్వసభ్య సమావేశంలో పవర్ ప్రాజెక్ట్‌పై తీర్మానం చేయాలంటూ మెమోరాండం**



హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శులు టి.కృష్ణరావు, పి.సోమన్న, నాయకులు వి.లక్ష్మణరావు, టి.అప్పలకొండ, పడల్ వంశీ, పోరాట కమిటీ నాయకులు ఎస్.పరశురాం, ఎం.రామకృష్ణ, కె.బాలరాజు, టి.కొండలరావు, పి.అరుణ్‌కుమార్, ఎం.శోభన్, మజ్జి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి బాలల నాటిక పోటీలలో విజేతలు వీరే

విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 10::ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి బాలల ఆహ్వాన నాటిక పోటీల విజేతలు వివరాలను సంఘం అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ ప్రకటించారు. విజేతలకు ఐదువేల రూపాయల నగదు బహుమతులు ప్రదానం చేశారు .ప్రథమ స్థానాన్ని బొండ్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ఒక చుక్క జాగ్రత్త నాటిక కైవసం చేసుకుంది.జొన్నవలస జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన మార్పు నాటిక కు ద్వితీయ స్థానం సాధించగా ,గురజాడ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన జాగ ృతి నాటిక తృతీయ స్థానాన్ని సాధించింది. విజేతలకు సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ ,ఉపాధ్యక్షులు పిన్నింటి కళావతి, సూర్యనారాయణ దంపతులు ,వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ఎం సుభద్ర దేవి, జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజి , బహుమతి ప్రదానం చేశారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు .



వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ,నాటిక కు దర్శకత్వం వహించిన డైరెక్టర్లను కుసుమంచి సుబ్బా రావు ఘనంగా సత్కరించారు .పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పసుమర్తి సన్యాసిరావు , గెద్ద వరప్రసాద్ వ్యవహరించారు. ఈపు విజయ్ కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. గురజాడ పబ్లిక్ స్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస ,పాఠశాల కరస్పాండెంట్ ఎం స్వరూప,గిరిజా ప్రసన్న, గ్రంధి రాజశేఖర్ , డివి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నా

# సిపి బ్రౌన్ జయంతి వేడుకలు



విజయనగరం గురజాడ స్మారక గ్రంథాలయములో గిడుగు రామ్మూర్తి తెలుగు భాష, జానపద కళా పీఠం ఆధ్వర్యంలో సి. పి. బ్రౌన్ జయంతి సోమ వారం వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సి పి బ్రౌన్ చిత్రపటానికి పూలమాల వేస్తూ నివాళులర్పించారు . కళా పీఠం అధ్యక్షుడు బద్రి కూర్మా రావు మాట్లాడుతూ ఆంగ్లేయుడైన సి .పి. బ్రౌన్ దొర తెలుగు భాషకు ఎనలేని సేవ చేశారని కొనియాడారు. తెలుగు భాష ను నేర్చుకొని ప్రాచీన రాతప్రతులు, తాళపత్ర గ్రంథాలను ,వేమన పద్యాలను వెలుగులోకి తెచ్చారని కొనియాడారు .బొబ్బిలి యుద్ధం వంటి చారిత్రక గేయాలను జానపదుల ద్వారా సేకరించారని ,తెలుగు, ఆంగ్ల భాష నిఘంటువు తయారుచేసారని తెలిపారు. జీవితాంతము తెలుగు భాష కోసం పాటుపడ్డారని నివాళులర్పించారు .ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్ల మాధ్యమ ప్రభావంతో తెలుగు భాష కు ఆదరణ లేకపోవడం, తెలుగు మాధ్యమం కూడా లేకపోవడం దురద ృష్టకరమని ప్రజలు ప్రభుత్వాలు గుర్తెరిగి తెలుగు భాషను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి .లక్ష్మి లైబ్రేరియన్ ఎస్.జ్యో.. షేక్ గౌస్ బాష , రత్నాల బాలకృష్ణష్ట, పాఠకులు, విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ఎస్ ఇంటింటా ప్రచారం - పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి జనార్దన్, కేఎన్ఆర్

గాజువాక (మనసులోమాట)నవంబర్ 10

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆ సంస్థ ఆంధ్ర ప్రాంత కార్యదర్శి జనార్దన్ గురూజీ నేతృత్వంలో బిజెపి స్టేట్ మీడియా పేనలిస్ట్ కర్ణంరెడ్డి నరసింగరావు, ఎన్ వెంకటరమణ,డాక్టర్ శేషుప్రసాద్ కలసి ఇంటింటికి వెళ్లి సంఘం ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ కరపత్రాలను స్టిక్కర్లను సావనీర్ పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనార్దన్ జీ మాట్లాడుతూ ఆర్.ఎస్.ఎస్ జాతీయ పెద్దల సూచనల మేరకు దేశ వ్యాప్తంగా నెల రోజుల పాటు ఇంటింటా ఆర్ఎస్ఎస్ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ మంత్రి గుడివాడ అమర్, మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య,కరణం దర్మశ్రీ, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, వైసీపి గాజువాక ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి, డాక్టర్ గొర్లె సత్యనారాయణ , మాజీ



సైనికులు కార్గిల్ యుద్ధ వీరుడు సత్యనారాయణ, బిసి రోడ్డు సాయిబాబా ఆలయం పూజారి నాగబాబుశర్మ,విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మద్ది కృష్ణారెడ్డి వంటి పలువురు రాజకీయ వేత్తలను , డాక్టర్లను ప్రముఖులను కలిసామని అన్నారు. డిసెంబర్ నెలలో ప్రతి వార్డులో హిందూ మహా సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం ప్రతి హిందూ పార్టీలకు ప్రాంతాలకు కులమతాలకు అతీతంగా , అందరూ కలసికట్టుగా ఉండి మతమార్పిడిలు జరగకుండా చూడాలని,భారతదేశాన్ని హిందూ దేశంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు గొల్లపల్లి సుబ్రమణ్యం,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఉదయం అల్పాహారం కొత్త గాజువాక మండల అధ్యక్షులు ఒమ్మి రంగనాయకులు ఇంట్లో, మధ్యాహ్నం భోజనం బిజెపి జిల్లా నాయకులు బొండా యల్లాజీరావు, శ్రీదేవిల ఇంట్లో భోజనం చేసి, వారి ఆతిధ్యం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి వడ్లపూడి మండల ప్రధాన కార్యదర్శి, 87 వ వార్డు మహిళా అధ్యక్షులు కొఠారి వరలక్ష్మి, మండలం ఉపాధ్యక్షులు బొండా చిన్న శ్రీదేవి, ఉదయ, సాయి సౌజన్య తదితరులు పాల్గొన్నారు

**జిల్లా రవాణా శాఖలో కొత్త ఏఎంవీఐగా**

# చెబోలు సాయి రమేష్ బాధ్యతలు స్వీకరణ

**శ్రీధర్ స్థానంలో డిప్యూటేషన్‌పై నియామకం**

హుకుంపేట నవంబర్ 10 (మనసు లో మాట) హుకుంపేట మండలంలో నూతన అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ (ఏఎంవీఐ)గా చెబోలు సాయి రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈ పదవిలో పనిచేసిన శ్రీధర్ స్థానంలో ఆయనను డిప్యూటేషన్ ఆధారంగా నియమించారువిశాఖపట్నం ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సాయి రమేష్, తాజాగా అల్లూరి సీతారామ రాజు జిల్లా రవాణా శాఖాధికారిగా నియమితులయ్యారబాధ్యతలు స్వీకరించిన అనంతరం సాయి రమేష్ మీడియతో మాట్లాడుతూ,ప్రజలకు



మెరుగైన రవాణా సేవలు అందించడమే నా ప్రధాన లక్ష్యం. వాహనాల భద్రతా ప్రమాణాలు, ఫిట్‌నెస్ తనిఖీలు, డ్రైవింగ్ లైసెన్స్ జారీ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై సమర్థంగా కృషి చేస్తాను," అని తెలిపారుఅల్లూరి సీతారామ రాజు జిల్లాలో రవాణా శాఖ ప్రజలకు మరింత చేరువగా ఉండేలా అవగాహన కార్యక్రమాలను కూడా చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా శాఖ సిబ్బంది, సహోద్యోగులు సాయి రమేష్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు.

# కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా పెదిరెడ్డి చిట్టిబాబు నియామకం.



పాయకరావుపేట నవంబర్ 10 మనసులో మాట.

రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా పాయకరావుపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పెదిరెడ్డి చిట్టిబాబు నియమితులయ్యారు.గతంలో పెదిరెడ్డి చిట్టిబాబు పాయకరావుపేట సర్పంచ్ గా, టిడిపి మండల అధ్యక్షుడిగా చేశారు.ప్రస్తుతం తుని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా ఉన్నారు చిట్టిబాబుకు డైరెక్టర్ పదవి రావడం పట్ల టిడిపి శ్రేణులు,చిట్టిబాబు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు

# హుకుంపేట మండల ప్రజాపరిషత్ సర్వసభ సమావేశం

**సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర**
**సుభద్ర కు సమస్య వివరిస్తున్న వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలరావు.**

హుకుంపేట నవంబర్ 10 (మనసులో మాట )

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ఎంపీపీ కూడ రాజు బాబు అధ్యక్షత వహించగా, ఎంపీడీవో రమదేవి ఆధ్వర్యం వహించారు.సభలో ఎంపీటీసీలు మజ్జి హరి, మహేష్, వైస్ ఎంపీపీ సూదిపల్లి కొండలరావు, సర్పంచులు రంజిత్‌కుమార్, సాంబ, బాకూరు వెంకటరమణ రాజు తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారుహైడ్రోపార్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని సభ్యులు డిమాండ్ చేశారురెవెన్యూ శాఖపై విమర్శలు వ్యక్తం చేస్తూ వైస్ ఎంపీపీ సూదిపల్లి కొండలరావు మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాలను గుర్తించి కాపాడాలని, అక్రమ కట్టడాలు నిలిపివేయాలని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వ భూములు ధారాధత్తం చేయడాన్ని ఖండించారుఅధికారులు తమ శాఖల నివేదికలను సమర్పించారు. ఈ సందర్భంగా సూడి పల్లి కొండలరావు, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్రకు విజ్ఞప్తి చేస్తూ, హుకుంపేట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం బాలుర పాఠశాలకు సొంత భవనం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తగిన భవనం ఏర్పాటు చేయాలని కోరారుఅలాగే తాడిగిరి సర్పంచ్ పెనుమల రంజిత్‌కుమార్ పాఠశాలల్లో హెల్త్ వర్కర్లు, వాచ్‌మెన్‌ల నియామకంతో పాటు హాస్టల్ సమస్యల పరిష్కారాన్ని కోరారు.జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ,



ప్రజాప్రతినిధులు%-%అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. విద్య, వైద్య రంగాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని పేర్కొన్నారు.రెవెన్యూ శాఖ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె,"ప్రైవేట్ వ్యక్తులకు ఎల్పీసీలు ఇవ్వడాన్ని నిలిపివేయాలి. అక్రమ కట్టడాలకు తావు లేకుండా రెవెన్యూ అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించాలి" అని ఆదేశించారు.పాఠశాల భవనాలకు స్థలాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వెలుగు సిబ్బంది నిధుల పంపిణీపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలి. మేకలు, గొర్రెల పథకాలు గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా అమలు కావాలి" అని పేర్కొన్నారు.పంచాయతీరాజ్ శాఖ పనితీరుపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తారు రోడ్ల నిర్మాణాలు నాణ్యతతో పూర్తి చేయాలి. జిల్లాపరిషత్ స్థాయికి సమస్యలు రాకుండా స్థానికంగా పరిష్కరించాలి. మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు, పి ఆర్ జె ఈఈ సంజీవరావు, సీడీపీఓ గునుపూడి సువర్ణమ్మ, వ్యవసాయ అధికారి కె. సుధాకర్, ఎంఈఓ సోమేలి చెల్లయ్య, వైద్య, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు కోసం రైతులు పాట్లు అరుపులు, కేకలు, తోపులాటలు

**మునగపాక లో రైతుల ఇక్కట్లు**

మునగపాక, నవంబర్ 10, మనసులో మాట

ఇటీవల కాలంలో మంచి వర్షాలు పడి పంట పొలాలకు ఎరువులు వేయాలని ఎదురుచూస్తున్న రైతులకు, చాలా రోజుల నుండి ఎరువులు అందుబాటులోకి రాలేదు. ఎట్టా కేలకు మునగపాక రైతు భరోసా కేంద్రానికి పది టన్నులు యూరియా వచ్చాయి. సోమవారం ఎరువులు పంపిణీ కార్యక్రమం చేపట్టగా ఎరువులు కోసం ఎదురుచూస్తున్న రైతాంగం పెద్ద ఎత్తున తరలివచ్చి ఒకరినొకరుతోసుకుంటూ,





అరుపులు కేకలతో సచివాలయ ప్రాంతమంతా దద్దరిల్లింది. ఈ విషయం తెలిసిన రైతు సంఘం అధ్యక్షులు ఆడారి వెంకట మహేష్ గ్రామ పెద్దల సహకారంతో రైతులందరినీ సచివాలయం నుండి బయటకు పంపి క్యూ లైన్ లో పెట్టి పంపిణీ చేశారు. మునగపాక పరిధిలోగల గ్రామాల రైతులు కొంతమందికి ఎరువులు లభించకపోవడంతో ఆగ్రహావ్యాసాలు వ్యక్తం చేశారు. పంటలకు సరిపడా ఎరువులను వ్యవసాయ అధికారులు రప్పించకపోవడంపై అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. రైతులు కష్టాలను బాధలను వ్యవసాయ అధికారులు పట్టించుకోవటం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఎరువుల కోసం మహిళలు కూడా పెద్ద ఎత్తున రావడంతో చాలా ఇబ్బందులు పడ్డారు

# జాతీయ కుడో టోర్నమెంట్ లో ఏ బీ ఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



(పరవాడ నవంబర్ 10, మనసులో మాట) 85వ వార్డు ఈ మర్రిపాలెంఏబీఎస్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన కూడో క్రీడ కు ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు 16వ జాతీయ కుడో టోర్నమెంట్ 2025%-% 2026 గుజరాత్ రాష్ట్రంలో సూరత్ లో 24 అక్టోబర్ నుంచి 30 వరకు జరిగిన కూడో పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని తిప్పల షణ్ముఖ (7 వ తరగతి )అండర్ 12 విభాగంలో బంగారు పతకం తిప్పల తనుజాశ్రీ (10 వ తరగతి ) అండర్ 15 విభాగంలో కాంస్య పథకము సాధించారుపాఠశాల లో జరిగిన అభి నందన సభలో వ్యవస్థాపకులు పీ ఎం కొండయ్య , ప్రిన్సి పాల్ పద్మజ , డైరెక్టర్ దీపక్ , వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ .ఆర్ ఎస్ ఈశ్వరరావు మరియు పాఠశాల సిబ్బంది వి ద్యార్థుల విజయంపై అభినందనలు తెలియజేశారు

# యువదినోత్సవ పోటీలలో ప్రతిభ చూపిన జూనియర్ కళాశాల విద్యార్థులు

నక్కపల్లి నవంబర్ 10 మనసులో మాట.

సోమవారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఏ ఎం ఏ ఎల్ కళాశాల ఆవరణలో జరిగిన జిల్లా యువజన ఉత్సవం 2025 పోటీలలో జూనియర్ కళాశాలల విభాగంలో స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు పి .జ్యోతి ప్రకాష్, వ్యాసరచన పోటీలు లో ప్రథమ స్థానం గెలుపొందగా వక్తృత్వంలో కే మహాలక్ష్మి పెయింటింగ్ విభాగంలో పి మాధవి బహుమతులు గెలుచుకున్నారు వీరిని సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ గారు చేతులమీదుగా




బహుమతులు అందజేశారు కళాశాల అధ్యాపకులు గ్రామ పెద్దలు తదితరులు చిన్నారులను అభినందించారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఆరిపాకలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

సబ్బవరం, నవంబర్ 10, ( మనసులో మాట) :సబ్బవరం మండలం ఆరిపాక గ్రామంలో గ్రామ సర్పంచ్ పాలిశెట్టి పార్వతి ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్ రాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెందుర్తి మాజీ శాసనసభ్యులు,రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తూ గత ప్రభుత్వం లో జగన గారు హయం లో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారు,కానీ ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు వైద్యం దూరం చేస్తూ విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేస్తూ ప్రైవేటీకరణంకు సిద్ధం అయ్యారు. వైఎస్ఆర్సీపీ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా గవర్నర్ కి ఇవ్వడ జరుగుతుంది.కావున ప్రతి ఒక్కరు మీ సంతకం రూపంలో



మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొని ప్రైవేటీకరణ అడ్డుకోవాలని కోరారఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా తొలి సంతకం చేసిన రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్ రాజ్, సీనియర్ నాయకులు బొడ్డేటి మహాలక్ష్మి నాయుడుఅనంతరం నూతనంగా నియమితులైన మండల ప్రధాన కార్యదర్శి బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గండి రవి కుమార్, ఎం పి పి బొకం రామునాయుడు, రాష్ట్ర వైసీపీ బీసీ అధ్యక్షులు కోటాన రాము, పార్టీ అధ్యక్షులు కర్రి బాబు , మళ్ళ బాలాజీ, ఎన్ పి రాజు, ఎస్.నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకం

(చింతపల్లి)నవంబర్ 10. (మనసులో మాట) ఏపీ డబ్ల్యు జే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావుఏపీడబ్ల్యూజేఎఫ్ లో చేరిన పాత్రికేయులు సీతారామరాజు జిల్లా ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకమైందని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు అన్నారు .సోమవారం చింతపల్లిలో ఏర్పాటుచేసిన నూతన ప్రెస్ క్లబ్ సమావేశంలో అనకాపల్లి జిల్లా తో పాటు అల్లూరి జిల్లా అధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శులు బి వెంకటేష్ ఏ ఖాదర్ పీడీ చక్రవర్తి ఎస్.కె రహీం తోపాటు అనకాపల్లి జిల్లా నాయకులు త్రిమూర్తులు తో కలిసి ఆయన సమావేశం లో పాల్గొన్నారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించ డంలో భాగంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా, మీడియా పోషించే పాత్ర చాలా కీలకమైందని ఆయన అన్నారు..ఏపీయుడబ్ల్యూజే కు చెందిన 10మంది పాత్రికేయులు ఏపీడబ్ల్యూజే ఎఫ్ లో చేరడం చాలా సంతోష కరమన్నారు.పాత్రికేయ వృత్తి చాలా కష్టతరమైనప్పటికీ, కష్టాలను సైతం పక్కనపెట్టి ప్రజా సమస్యలు పరిష్కరించ డంలోనే ప్రముఖ పాత్ర పోషించడంలో ముందు ఉంటారని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా వృత్తిపరంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించ డమే కాకుండా ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్లి, సమస్యలు పరిష్కరించ బడేంతవరకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిడి చక్రవర్తి షేక్ రహీం, అనకాపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి వెంకటేష్ ఏ ఖాదర్, జిల్లా నాయకులు త్రిమూర్తులు అమీర్, తో పాటు చింతపల్లి పాత్రికేయులు పడాల శ్రీనివాసరావు, షేక్ ఖాసిం వలి పి రాజుబాబు, ఉప్పల బంగారయ్య శెట్టి (రమేష్) కదుళ్ళ శ్రీనివాసరావు, గుర్రం సోమరాజు వంతల బాలరాజు సిహెచ్ తాతారావు తదితరులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన పంచదారల క్షేత్రం

రాంబిల్లి నవంబరు 10(మనస్సులో మాట) ఉత్తరకొస్తా జిల్లాల్లో ప్రముఖ ప్రాచీన పుణ్యక్షేత్రం పంచదార శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి క్షేత్రం కార్తీక మాసం మూడవ సోమ వారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుండి ఇక్కడ క్షేత్రంలోని పంచదారల వద్ద భక్తులు వేలా దిమంది పుణ్య స్థానాలు ఆచరించారు. అనంతరం ఈ క్షేత్రంలోని ప్రధాన దైవమైన శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి వారి ఇది అర్చనలు అభిషేకాలు జరిపించుకున్నారు. ఎండ మెంట్ కార్యనిర్వాహన అధికారి కే వెంకట్ సాయి తేజ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యం తాగునీరు ప్రసాదం అలాగే వైద్య సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు. శానిటేషన్ ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు నీటుగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. మూడవ సోమవారం పురస్కరించుకొని పలు గ్రామాల్లో గల శివాలయాల్లో భక్తులు పూజలు జరిపారు

# నేడు శ్రీ దల్లమాంబ జాతర

### 18న శ్రీబురదలమ్మ పండగ

రాంబిల్లి నవంబరు 10( మనస్సులో మాట) అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ముగ్గురు గ్రామ దేవతల పండగలు మూడేళ్లకొక్కసారి గ్రామస్తులు జరుపుకుంటారు. దీనిలో భాగంగా కార్తీకమాసం ప్రారంభంలో శ్రీ మరిడిమాంబను పండుగ మహొత్సవం ఈ నెల ఆరవ తేదీన వైభవంగా జరిగింది. ప్రధాన పండుగ శ్రీ శ్రీ శ్రీ దల్లమాంబ పండగ ఈ నెల 11వ తేదీ మంగళవారం భారీ ఎత్తున జరుపుతారు. ప్రతి ఇంటి వారు తమ బంధువులను మిత్రులను ప్రత్యేకంగా ఆహ్వానించి చక్కటి పిండి వంటలతో విందులు ఏర్పాటు చేస్తారు. ఈ పండగ శ్రీ దళమాంబ పుట్టుక మహొత్సవము. దీనిలో ప్రత్యేకత ఆకర్షణ వెదుళ్లు పండగ ఈ పండగ జరిగిన మరుశటి వారం బురదలమ్మ పండగను నిర్వహిస్తారు. ఈ పండగలు



తెల్లవారుజాము నుండి బురదపాత్రలు చేతపట్టి కొని వేపకొమ్మలతో ఎదురుగా కనిపించే వారిపై బుర్రలు జల్లీ వారిని ఆట పట్టిస్తారు. ఇదొక ఆ పండగ ఆచారంగా పూర్వం నుండి పండగను కొనసాగిస్తున్నారు ఆరోజు ఎవరూ దిమిలి గ్రామంలో ప్రవేశించారు. పొరపాటున ప్రవేశించిన వారు పూర్తిగా బురద పూచి జాతరలో పాల్గొని ఎలా చేస్తారు. ఈనెల 11వ తేదీన దళమాంబ పండగ సందర్భంగా నిర్వాహకులు భారీ స్టేజ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. వీటిలో శ్రీ బాల సన్యాసమ్మ జీవిత చరిత్ర స్టేజ్ నాటకాన్ని దిమిలి గ్రామానికి చెందిన కళాకారులు ప్రదర్శించడం జరుగుతుందని ఈ నాటకం దర్శకులు కోవెల వెంకట్రావు మాస్టారు తెలిపారు.

# విద్యాశాఖ అధికారులు!

### విధులు అసంపూర్తి ?జీత భత్యం సంపూర్తి

గూడెం / సీలేరు నవంబర్ 10(మనసు లో మాట ).

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బుడ్డి గరువు, మద్రేబు, దాయర్తి, చింతల పాలెం పాఠశాలలకు పనిచేసేటటువంటి ఉపాధ్యాయులు విధులకు హాజరుకాకుండానే జీతాలు తీసుకుంటున్నారని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మండిపడ్డారు. అదేవిధంగా చింతలపాలెం గ్రామం పెద్దకోట పంచాయతీకి సంబంధించిన పాఠశాలకు ఉపాధ్యాయురాలు విధులకు హాజరై రెండు సంవత్సరాల కాలంలో రెండు రోజుల మాత్రమే పాఠశాలకు వెళ్ళటం జరిగింది మరియు బుడ్డిగరువు గ్రామం కివర్ల పంచాయతీకి సంబంధించి పాఠశాలకు ఒక సంవత్సర కాలంలో టీచరు ఒకరోజు మాత్రమే వెళ్ళినటువంటి పరిస్థితి ఉంది, మరియు మద్రేబు గ్రామం పెద్దకోట పంచాయతీకి సంబంధించి రెండు సంవత్సరాల కాలంలో పూర్తిగా రావడం లేదు మరియు దాయర్తి గ్రామం జీనబాడు పంచాయతీకి సంబంధించి అక్టోబర్లో 13 నా పాఠశాలకు చేరి ఇప్పటివరకు కూడా పాఠశాలకు విధులకు హాజరు కావడం లేదని గ్రామస్తులు మండిపడ్డారు. ఈ నాలుగు గ్రామాలకు కూడా నెలవారీ 5000 రూపాయలు ఇచ్చి వాలంటీర్స్ ని పెట్టి, సొంత పనుల్లో నిమగ్నం.ఈ నాలుగు గ్రామాలకు సంబంధించి ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకుండా జీతాలు ఎలా మార్చుకుంటున్నారు? వీరికి %వీజూా% మరియు %ఛ్షశీ% లు ఏ విధంగా జీతాలు యొక్క బిల్లును పెడుతున్నారు, అసలు మిడ్డే మీల్స్ బిల్లులు ఎలా మార్చుతున్నారనేది అంతుచిక్కని ప్రశ్న. అంటే %వీజూా ూుబొ% లకు పాఠశాలలకు హాజరు కావడం లేదని తెలియదా? లేక తెలిసి కూడా వెళ్లకపోయినా పరవాలేదు వెళ్లకుండానే జీతాలు తీసుకోవచ్చు పిల్లలు భవిష్యత్తు



పాడైపోయిన పర్వాలేదు మీరు బాగుంటే చాలు అని బిల్లులు మారుస్తున్నారా? అని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసీ విద్యార్థుల భవిష్యత్ ను పక్కన పెట్టి ఉపాధ్యాయులు కొందరు విధులకు హాజరు కాకుండా డుమ్మా కొడుతున్నారు, %వీజూా ూుబొ% లు పర్యవేక్షణ లు కూడా చేయటం లేదని గ్రామస్తులు చెప్తున్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ మరియు పివో గార్లు పూర్తి సమాచారం తో తక్షణమే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మణుగూరు బాబూజీ, బూడిదే మాధవరావు, బద్నాయిని చంటిబాబు, సత్యనారాయణ, గ్రామస్తులు స్వామినాయుడు, గోపాలకృష్ణ, శ్రీను, వెంకటేష్, నగేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

### అయ్యప్ప నిత్య పారాయణం

# గ్రంథం ఆవిష్కరణ.



పెందుర్తి (మనసులో మాట) నవంబర్ 10 : జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సకల దేవతల కళాక్షేత్రంలో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త వాకాటి చంద్రశేఖర్ రెడ్డి రచించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప నిత్య పారాయణం గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఉదయం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ పండితులు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు, 95 వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు తదితర ప్రముఖులు హాజరై ఆధ్యాత్మిక గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత వాకాటి చంద్రశేఖర్ రెడ్డిని నాయకులు అభినందించారు. ఆయన ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయమని కొనియాడారు కార్యక్రమంలో స్థానికు, అయ్యప్ప మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నేడు శ్రీ భక్తంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన



అనకాపల్లి, నవంబర్ 10 (మనసు లో మాట):

అనకాపల్లి పరమేశ్వరి పార్క్ జంక్షన్ లోనిశ్రీ భక్తంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 11 న భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థాన ట్రస్ట్ పోలిమేర నాయుడు తెలిపారు. ఉదయం నుంచి జై రామదూత జై – జై ఆంజనేయ అను నామంతో ఏకాహం నిర్వహించడం జరుగుతుందని పొలిమేర నాయుడు బ్రదర్స్ తెలియజేశారు. ఈ ఏకాహంలో శ్రీ రామ భజన సమాజం గోవాడ, శ్రీ శేష సాయి భజన సమాజం సుబ్బారావు, టీ తిమ్మాపురం ఏవి సుబ్బారావు, ఏ శ్రీనివాసరావు, ఎం వెంకటరమణ భక్తజన మండలి టీ తిమ్మాపురం, శ్రీకృష్ణ దాసు భజన బృందం, శ్రీ గౌరీ గీతా మహిళా సంఘం, శ్రీ సత్య సాయి సేవా సమితి, శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం భజన బృందం, శ్రీ కృష్ణసత్య భజన బృందం, శ్రీ సంతోషి మాత భజన బృందం, వేగి వీధి భజన బృందం, శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం భజన బృందం మహిళా భక్తులు పాల్గొనే ఈ గ్రూపులు ఏకాహ%శీ% దశలవారీగా భజనలు పాల్గొని తమ సహాయ సహకారాలు అందిస్తున్నారని ట్రస్ట్ పొలిమేర నాయుడు తెలిపారు

### కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా

# మామిడి శివ అప్పారావు.



అచ్చుతాపురం నవంబర్ 10 మనసులో మాట.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ డైరెక్టర్గా మండలంలోని చీమలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మామిడి శివ అప్పారావు నియమయితులయ్యారు గ్రామంలో సర్పంచ్గా గ్రామానికి సేవ చేయడంతో ఈ 10 వరించిందని ఈ పదవికి సహకరించిన టిడిపి సీనియర్ నేత పప్పల చలపతిరావు, ఎలమంచిలి టిడిపి ఇన్చార్జి రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అయినటువంటి ప్రగడ నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడంతో కాపు నాయకుడైన శివ అప్పారావుకు ఈ పదవి రావడం హర్షం వ్యక్తం చేశారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అయినటువంటి పీలా తులసీరాము, కోనిశెట్టి రమణ పతివాడ చిన్నం నాయుడు మండలంలోని టిడిపి నాయకులు అందరూ అభినందనలు తెలిపా

### 87వ వార్డ్ లో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ కేబుల్ పనులను

# రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్)పరిశీలన

గాజువాక (మనసులోమాట)నవంబర్ 10

నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ కేబుల్ పనులు ఏ పి డి పి సి ల్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ పనులను రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం జగన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ జరుగుతున్న పనులు వేగంగా పూర్తి చెయ్యాలని, ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, రాజన్ రాజు, పావాడా రమణమూర్తి, కాంద్రేగుల



శ్రీనివాసనాయుడు,డీవీ. సూరిబాబు,బొడ్డా సన్యాసి,గండేపల్లి రాము, కోరుకొండ కళ్యాణ్ చెక్రవర్తి,సుందర్ సునీల్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# పీఎం జన్మన్ బకాయిలు వెంటనే చెల్లించాలి

### ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్-తహసీల్దార్ కార్యాలయంపై ర్యాలీ.




హుకుంపేట నవంబర్ 10 (మనసులో మాట)

హుకుంపేట మండలంలో పీఎం జన్మన్ గృహాల బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ, ఆందోళన చేపట్టారు.గిరిజన సంఘం కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు తాపుల కృష్ణారావు, కార్యదర్శి పాంగి సోమన్న మీడియాతో మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలు పూర్తయినా బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదు. ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాలేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు" అని విమర్శించారఅదే విధంగా, ఉపాధి హామీ పథకం నుండి రావలసిన పెండింగ్ బిల్లులు కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని, అర్హులైన గిరిజనులకు కొత్త గృహాలు మంజూరు చేసి, నిర్మాణ అనుమతులు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో, ఇన్చార్జ్ అధికారి కృష్ణకుమారికి పీఎం జన్మన్ గృహాలకు సంబంధించిన మెమొరాండం సమర్పించారు. అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు తాపుల కృష్ణారావు, కార్యదర్శి పాంగి సోమన్నమాట్లాడుతూ %కొత్త ఇల్లు కట్టుకోవడానికి పాత ఇళ్లు కూల్చి, చిన్న గుడిసెల్లో నివసిస్తున్న గిరిజనులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. మొన్న కురిసిన మెంథా తుఫానులో చాలా మంది గిరిజనులు గుడిసెలు కోల్పోయారు. అయినా ప్రభుత్వం స్పందించలేదు" అన్నారుఇప్పటికైనా అధికారులు మేల్కొని పూర్తయిన ఇండ్ల బకాయిలను తక్షణమే చెల్లించాలి, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వి. లక్ష్మణ్‌రావు, గిరిజన నాయకులు కృష్ణారావు, సోమన్న, పాలకొండ పడాల్, అలాగే పలు గ్రామాలకు చెందిన పీఎం జన్మన్ లబ్ధిదారులు పాల్గొన్నారు

### పునరావాస కొలనీ లో ఇళ్ల నిర్మాణం కోసం

# భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

నక్కపల్లి, నవంబర్ 10: మనసులో మాట.

పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం బోదుగల్లం గ్రామం కొలనీలో ఉపశమనం మరియు పునరావాసం ( ఆర్ %ಡ% ఆర్ ) క్రింద నిర్మాణం జరుగుచున్న మూలపర్ర, పాటిమీద గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో ఇళ్ల నిర్మాణం చేయుటకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సోమవారం ఉదయం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపశమనం మరియు పునరావాస కొలనీలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని మరియు లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని నిర్ణయించిన నిర్నీత సమయంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు



అందించాలని ఎ పి ఐ ఐ సి, రెవెన్యూ అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమం లో నర్సీపట్నం ఆర్డీఓ వి వి రమణ, నర్సీపట్నం, నక్కపల్లి నక్కపల్లి తహసీల్దార్ టి నరసింహ మూర్తి, ఎ పి ఐ ఐ సి డిప్యూటీ జెడ్ఎం కిషోర్ స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నా

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన రైడ్ అండ్ రైజ్ స్కూల్ విద్యార్థులు



నక్కపల్లి నవంబర్ 10 మనసులో మాట.

అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, రేబాక గ్రామంలో గల రైడ్ అండ్ రైజ్ హైస్కూల్ విద్యార్థులు స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ –2025 ఆర్గనైజేషన్ కేవ్ మార్టల్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరచి, వారి చత్తాని చాటి గోల్డ్ మెడల్స్ పన్నెండు, సిల్వ మెడల్స్ తొమ్మిది, బ్రౌంజ్ మెడల్స్ ఆరు మూడు కరాటేలో కాతా,కుమిటే,

### -ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం.


టీంఖాతా అనే మూడు విభాగాల్లో విజయం సాధించి, ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ ట్రోఫిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భ%శీ%గా స్కూల్ కరెస్పాండంట్ మరియు ప్రిన్సిపాల్ పిల్లలకు కరాటేలో శిక్షణ ఇచ్చి ఇన్ని పతకాలు గెలవడానికి ప్రధాన కారకులు అయిన పి.శివకుమార్ మాస్టారును ప్రశంసించారు. పిల్లలు భవిష్యత్తులో మరెన్నో మెడల్స్,బహుమతులను సాధించి ఉన్నతమైన స్థానంలో ఉండాలని కొనియాడారు.కరాటే లో అద్భుతమైన ప్రదర్శన కనబరచి నందుకు పిల్లల తల్లితండ్రులు కూడా చాలా ఆనందాన్ని వ్యక్తపరచారు. అలాగే మారుమూల గ్రామంలో మన స్కూల్ తరుపున విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇప్పిస్తూ పిల్లల ప్రతిభను వెతికి తీస్తున్న రైడ్ అండ్ రైజ్ మేనేజ్ మెంట్ వారిని గ్రామస్తులు, తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు

# వైభవ వేంకటేశ్వరస్వామి కళ్యాణమహొత్సవంకు విస్తృత ఏర్పాట్లు



ఎస్. రాయవరం, నవంబర్ 10,(మనసులో మాట)


ఎస్. రాయవరం లోని శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి వారివార్షిక దివ్య లీలా కళ్యాణమహొత్సవం 11 వతేదీ మంగళవారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త బోలిశెట్టి గోవిందరావుతెలిపారు. దీనిలో భాగంగా ఉదయం యాగశాలర్చన, హొమములు, స్వామివారి ఉత్సవమూర్తులుకు అభిషేకం అనంతరం పెళ్ళికుమారుడును చేయటం జరుగుతుందన్నారు. సాయంత్రం స్వామివారి తిరువీధి సేవ, ఎదురుసన్నాహ మహోత్సవం అనంతరం స్వామి వారికళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 12 వ తేదీ బుధవారం యాగశాల అర్చన, హొమములు, పూర్ణాహుతి, స్వామివారి చక్రస్నానం, ద్వాదశ ఆరాధన ఉంజల్ సేవ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. మధ్యాహ్నం భారీఅన్నసమారాధన జరుగుతుందని గోవిందరావుతెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం చతుస్నానార్చన యాగశాల అర్చన ,ఐశ్వర్య లక్ష్మి యాగం, వైభవలక్ష్మి వ్రతంతోపాటు సామూహిక కుంకమ అర్చన లు నిర్వహించారు



# చెలరేగిపోతున్న ఇసుక మాఫియా..









- ▸▸ నిబంధనలకు తూట్లు..అనధికార ర్యాంపులు
- ▸▸ రాత్రింబవళ్ళు అక్రమంగా ఇసుక తరలింపు
- ▸▸ గోదావరి నదీ గర్భాన్ని డ్రెడ్జింగ్ లతో దొలిచేస్తున్న ఇసుకాసురులు
- ▸▸ ప్రజాప్రతినిధుల భరోసాతోనే అక్రమ వ్యాపారమని ప్రచారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** అడిగే వాడు లేడు..ప్రశ్నించే వాడు లేడు..కనీసం ఫిర్యాదు చేసే వాడు లేడు..చేసినా పట్టించుకునే నాధుడు లేడు.. దీంతో ఇసుక మాఫియా పెట్రేగిపోతోంది. పగలూ రాత్రి అనే తేడా లేకుండా 24 గంటలూ వందల కొద్దీ భారీ లారీలు, టిప్పర్లతో అడ్డదార్లలో రాజమహేంద్రవరం నగరం నుండి ఇసుక తరలిపోతోంది. ఈ ఇసుక మాఫియా ఇంతలా రెచ్చిపోవటానికి అధికార పార్టీ నేతల అండదండలు పుష్కలంగా ఉండటమే ప్రధాన కారణమనే టాక్ బాహాటంగా వినిపిస్తోంది. ఈ ప్రజాప్రతినిధుల భరోసా చూసుకునే మాఫియా విర్రవీగుతోందని అంటున్నారు. ఇసుక సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాల్సిన మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. వారికి అందాల్సిన వాటా అందుతుండటం వల్లనే..చూసీ చూడనట్టు మిన్నకుంటున్నారని ఆరోపణలైతే ఉన్నాయి. లేదంటే.. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టమొచ్చినట్టు గోదావరి నదీ గర్భాన్ని దొలిచేసి కోట్ల రూపాయల విలువైన ఇసుకను తరలించుకుపోతున్నా ఎందుకు ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందో సంబంధిత శాఖల అధికారులే చెప్పాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు. గాయత్రీ, కాతేరు, కోటిలింగాలు తదితర అనేక ర్యాంపుల్లో ఇసుక మాఫియాదే రాజ్యం. అధికారిక ర్యాంపులు ఎన్ని ఉన్నాయి..అనధికారిక ర్యాంపులు ఎన్ని ఉన్నాయనేదానిపై జిల్లా యంత్రాంగానికి స్పష్టత ఉంది. అనుమతులిచ్చిన ర్యాంపుల కన్నా అనధికార ర్యాంపులే ఎక్కువ. ఈ విషయం సంబంధిత శాఖల అధికారులకు తెలియంది కాదు. తెలిసినా అడ్డుకునే శక్తి ఏ ఒక్కరికీ లేదు. ఎందుకంటే ఈ ర్యాంపుల్లో నాయకుల పేరుతో హడావిడి చేసేది ఈ మాఫియానే. "ఆ లారీ మా సార్ వాళ్ళ తాలూకుది..ఇదిగో ఈ లారీ మా బాస్ వాళ్ళది. ఈ ర్యాంపు మా నేతది. ఇక్కడ పూర్తి పర్యవేక్షణ మాదే".." హలో సార్..మీరెవ్వరో మాకు తెలియదు..ఏదైనా మా బాస్ తో మాట్లాడుకోండి"..ఇవీ ఆ నాయకుల అనుచరుల వీరంగం. నెల నెలా ఎవరి ముడుపులు వారికి వెళు తున్నాయి..మీకు తెల్వదేమో..అంటూ గారపళ్ళన్నీ కనిపించేలా నవ్వు ఒకటి. గోదావరి నది నుంచి ఇసుకను సేకరించేందుకు ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది. నదిలో నుంచి ఇసుకను మనుషుల ద్వారానే వెలికి తీయాలి. కానీ ఏ ర్యాంపులోనూ ఆ నియమం పాటించడం లేదు. డ్రెడ్జింగ్ బోట్లతో నదీ గర్భాన్ని దొలిచేస్తున్నారు. పగలూ, రాత్రి తెల్లవార్లూ ఇదే తీరు. ర్యాంపుల వద్ద బారులు తీరి పెద్ద పెద్ద లారీలు నిలిచి ఉంటాయి.



**అనేక లారీలకు ఒకటే నెంబర్.. ఒకే బిల్లు..!**

రీచ్ ల నుంచి ఇసుక తీసుకు వెళ్ళే లారీలు ఎన్ని ఉన్నా..ఆ లారీల నెంబర్లు కూడా మారకపోవడం వెనుక భారీ మోసం దాగి ఉంది. అదే పెద్ద మాయాజాలం. అంటే నాలుగైదు లారీలకు ఒకటే నెంబర్ ఉండటం గమనార్హం. అలాగే ఒకే బిల్లుతో అనేక లారీలతో ఇసుక గోదావరి నుండి అడ్డదారిలో అక్రమంగా తరలిపోతోంది. దీనిని బట్టి ఎన్ని లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పోకుండా అక్రమార్కుల జేబుల్లోకి పోతోందో గమనించవచ్చు. మరొక విచిత్రం ఏమిటంటే.. బిల్లులో చూపించే ఇసుక కంటే అధికంగా (ఓవర్ లోడింగ్) ఇసుక తరలిపోతోంది. దీని వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోంది. రీచ్ ల నుంచి ఇసుక తీసుకు వెళ్ళి బిల్లింగ్ చేయాల్సిన మైనింగ్ శాఖ అధికారులు ఇసుక మాఫియాతో చేతులు కలపడం వల్లనే ఇంత దారుణంగా ఎంతో విలువైన ఇసుక అత్యంత రహస్యంగా బయటకు వెళ్ళిపోతోందని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'ఉచిత ఇసుక' పథకం కూటమి ప్రభుత్వం గొప్పలకే కానీ ఆ పథకం ద్వారా ప్రజలకు జరిగే మేలు చాలా చాలా తక్కువ అని ప్రజల నుంచి అసంతృప్తి వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నేతలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ యంత్రాంగానికి మాత్రం కాసుల పంట అయిందనే చెప్పాలి.

**ప్రతిపక్ష నేతల సవాళ్ళకు ఎమ్మెల్యేలు ఎందుకు స్పందించటం లేదు?..**

ఇసుక వ్యవహారంలో ఎమ్మెల్యేలకు భారీగానే ముడుపులు అందుతున్నాయని రాజమహేంద్రవరం రూరల్, అర్బన్ ఎమ్మెల్యేలపై ప్రతిపక్ష వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నా స్పందించకపోవడం చూస్తుంటే ప్రజల్లో పలు సందేహాలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసుకు ఇసుక ర్యాంపుల ద్వారా నిత్యం లక్షలాది రూపాయలు అందుతున్నాయని, అందుకే ఇసుక మాఫియా ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా పట్టించుకోకుండా పెట్రేగిపోతోందని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఇప్పటికే అనేక సార్లు మీడియా సమావేశాలలో ఆరోపణలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలపై సిటీ ఎమ్మెల్యే వాసు స్పందించిన దాఖలాలు లేవు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పై మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ.. పలు ఆరోపణలు చేశారు. ఇసుక ర్యాంపుల్లో పెత్తనమంతా మీదే కదా..మీ వాళ్ళను అక్కడ నియమించి వ్యవహారం చేస్తున్నారు కదా అని చెల్లుబోయిన ఆరోపించారు. గతంలో ఒకసారి మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్లను ఒక సీనియర్ విలేకరి ఇదే ప్రశ్న వేస్తే..అంతెత్తు ఎగిరారు. మా మనుషులు ఎవరు?..ఎవరు డబ్బులు వసూలు చేస్తున్నారు.. మీరు వసూలు చేస్తున్నారేమో అంటూ ఆగ్రహంతో ఎమ్మెల్యే గోరంట్ల ఊగిపోయారు. సదరు విలేకరి కూడా అదే స్థాయిలో సమాధానం చెప్పారు. విలేకరి కాబట్టి ఒంటి కాలిపై లేచారు. మరి మాజీ మంత్రి చెల్లుబోయిన ఆరోపణలను ఎందుకు ఖండించలేదు. ప్రతిపక్ష నేతగా చెల్లుబోయిన చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే గోరంట్ల సమాధానం చెబుతారని అంతా భావించారు. ఎందుకంటే ఇసుకను భారీ లారీలతో జనాల మధ్య నుంచి వేగంగా వెళ్లడాన్ని గమనించిన మాజీ మంత్రి చెల్లుబోయిన శంభూ నగర్ రైతు బజార్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. లారీలను నిలిపివేసి బిల్లులు పరిశీలించారు. లారీలలో ఉన్న ఇసుకకు, బిల్లులో ఉన్న ఇసుకకు



వ్యత్యాసం భారీగా ఉంది. ఆ సమయంలో చెల్లుబోయిన ఎమ్మెల్యే గోరంట్లను సూటిగా ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలే ప్రభుత్వానికి అప్రదిష్ట తెచ్చేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అక్రమంగా ఎవరైనా ఇసుకను తరలిస్తుంటే నిలువరించాల్సిన మీరు ఇసుక మాఫియాకు వత్తాసు పలకడం న్యాయమా అని ప్రశ్నించారు. అయితే ఇప్పటి వరకూ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు ప్రతిపక్ష నేతల ఆరోపణలకు ఎటువంటి సమాధానం ఇవ్వకపోవడం గమనార్హం.

**హుకుంపేటలో ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు..**

రాత్రి వేళ గాయత్రీ ఇసుక రీచ్ నుండి నిబంధనలకు విరుద్ధంగా భారీ లోడింగ్ తో ఇసుకను తరలిస్తున్న లారీలను రాజమండ్రి రూరల్ హుకుంపేట గ్రామస్థులు అడ్డుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి 5 లారీలను అదుపులోకి తీసుకున్నారు. వీటిలో ఒక లారీకి 20 టన్నుల బిల్లు..30 టన్నులకు పైగా లోడింగ్ కలిగి ఉన్నాయి. మరో మూడు లారీలను జాతీయ రహదారిపై లాలాచెరువు సమీపంలో పట్టుకుని బొమ్మూరు పోలీసు స్టేషన్ కు ఏఎస్ఐ నాయక్ తరలించారు. వీటికి 20 టన్నులకు మాత్రమే బిల్లు. 30 టన్నులకు పైగా లోడింగ్ చేసినట్టు గుర్తించారు. ధవళేశ్వరం గాయత్రీ ఇసుక రీచ్ ల నుంచి రాత్రి వేళల్లో హుకుంపేట, వేమగిరి ల మీదుగా ఇసుక లారీలు అడ్డగోలుగా తరలిపోతున్నాయి. రాత్రి 10 గంటలకు గాయత్రీ ర్యాంపులో లోడింగ్ చేసినట్టు లారీ సిబ్బంది చెప్పారు.

# దేదీప్యమానంగా లక్ష దీపోత్సవం

- పంచాక్షరీ మంత్రంతో మార్మోగిన కోటిలింగాల ఘాట్ ప్రాంతం
- పార్టీలకు అతీతంగా కదలివచ్చిన రాజకీయ ప్రముఖులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:**'ఓం నమశ్శివాయ'..పంచాక్షరీ మంత్రంతో కోటిలింగాల ఘాట్, పరిసర ప్రాంతాలు మార్మోగాయి. సోమవారం రాత్రి స్థానిక కోటిలింగాల ఘాట్ లో శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం, పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు, పందిరి మహాదేవుడు సత్రం సంయుక్త ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపోత్సవం భక్తులకు నేత్రపర్వమైంది. ఆధ్యాత్మిక పరిమళాలతో, భక్తుల భగవన్నామ స్మరణతో పవిత్ర గోదావరి చెంతన గల కోటిలింగాల ఘాట్ పులకించిపోయింది. ఈ కార్యక్రమంలో పార్టీ రహితంగా రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. వచ్చిన అతిథులను పంతం చారిటబుల్ ట్రస్ట్ తరపున పంతం కొండలరావు సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సముచితరీతిన సత్కరించారు. కోటిలింగాల ఘాట్ వద్ద నయనమనోహరంగా అలంకరించిన వేదికపైకి శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం నుంచి స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిర్వహణా కమిటీ కీలక ప్రతినిధులు, భక్తులు వచ్చారు. కొలసానపల్లి హనుమంతరావు శంఖానాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి అప్పారావు (వాసు), ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, వీరరాఘవమ్మ (మాజీ మేయర్), మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, నగర పాలక కమిషనర్ రాహుల్ మీనా, వైసీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు, డీసీసీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైసీపీ నేత చందన నాగేశ్వరరావు దంపతులు, బీజేపీ నాయకురాలు కే హారిక, కూటమి, వైసీపీ నేతలు, మాజీ కార్పొరేటర్లు ప్రధాన వేదికపైకి వచ్చి అఖండ దీపాన్ని వెలిగించారు. గోదావరి మాతకు హారతులిచ్చారు. పరమేశ్వరునికి హారతులిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజమహేంద్రవరం కోటిలింగాల ఘాట్ వద్ద ప్రతీ ఏటా పంతం చారిటబుల్ ట్రస్టు పర్యవేక్షణలో లక్ష దీపోత్సవం నిర్వహించడం హర్షనీయమని కొనియాడారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి ఆ పరమేశ్వరునికి దీపార్చన నిర్వహించారు. లక్ష దీపోత్సవంతో కోటిలింగాల ఘాట్ దేదీప్యమానంగా వెలుగొందుతూ కొత్త కాంతులతో భక్తులను పరవశింపజేసింది.





ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో తోడ్కొని



గత వైసీపీ పాలనలో

# రాష్ట్రం సర్వ నాశనం అయింది..

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**అనపర్తి (మనసులో మాట) నవంబరు 10:** అనపర్తి మండలం పెదపర్తి శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో 41 రోజుల పాటు నిర్వహించనున్న మహా కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన, రుద్రయాగ, చండీయాగ, నవగ్రహ యాగ లను చేశారు. బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తి శివాచార్య ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పూర్వ కాలంలో రాక్షసుల భారి నుంచి రాజ్యాన్ని కాపాడుకునేందుకు, ప్రజలను రక్షించుకునేందుకు యాగాలు చేసేవారన్నారు. అలాంటి రాక్షసుల పాలన రాష్ట్రంలో గత వైసీపీ కాలంలో వచ్చిందన్నారు. కొంతమంది దుర్మార్గులు రాజకీయం అంటే తెలియని వాళ్లు, రాజకీయాలకు అర్థం తెలియని వాళ్ళు గత ప్రభుత్వంలో ప్రభువులయ్యారన్నారు.

రాష్ట్ర ప్రజల కర్మ కొద్దీ గతంలో ప్రభువులయ్యారన్నారు. గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప పరిపాలన తెలియదని ఎద్దేవా చేశారు. మూర?త్వంగా, రాక్షసంగా ప్రజలను ఇబ్బందులు పెట్టారన్నారు. రాష్ట్ర ఖజానాను దోచుకున్నారన్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అటువంటి దుర్మార్గుల నుంచి కాపాడాలన్నారు. ప్రజలు కూడా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కాపాడరన్నారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో చిత్తశుద్ధిగా పనిచేస్తుంటే, వైసీపీ నాయకులు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో "సాన్స్ ప్రోగ్రాం- 2025"

# గోడ ప్రతుల ఆవిష్కరణ

- ఈ నెల 17 నుండి 30 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ప్రారంభం
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "సాన్స్ ప్రోగ్రాం – 2025" గోడ పత్రికలను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ న్యుమోనియా, కుష్ఠు వంటి వ్యాధులు పూర్తిగా నివారించగలిగినవే అన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సమయానికి వైద్యులను సంప్రదించడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు అన్నారు. ప్రతి కుటుంబం జాగ్రత్తగా ఉండి, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలి అని సూచించారు. కేంద్ర ప్రభుత్వం 2019 నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ సంవత్సరం 'న్యుమోనియా నహీ – తో బచ్చన్ సహీ' అనే నినాదంతో నవంబరు 12 నుండి ఫిబ్రవరి 28 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహనా ప్రచారం కొనసాగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలో 0–5 సంవత్సరాల వయస్సు గల 1,27,074 మంది పిల్లల ఆరోగ్య పరిస్థితిని ఏఎన్ఎం, ఆశా, సీహెచ్ఓ లు ఇంటింటికి వెళ్లి సర్వే చేయనున్నారని వైద్య అధికారులు తెలిపారు. న్యుమోనియా లక్షణాలు గల పిల్లలకు తక్షణ చికిత్స అందించబడుతుందని కలెక్టర్ చెప్పారు. తల్లిపాలు, పోషకాహారం, పరిశుభ్రత, సమయానికి టీకాలు (పీసీవీ) వేయించుకోవడం వంటి చర్యలతో న్యుమోనియా నివారణ సాధ్యమని వివరించారు. పీహెచ్సీ, సీహెచ్సీలలో అవసరమైన మందులు, ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు, నెబిలైజర్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

**లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ – నవంబరు 17 నుండి 30 వరకు..**

తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ లను ఈ నెల 17 నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మైక్రోబాక్టీరియా లెప్రీ అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే చర్మవ్యాధిని పూర్తిగా నయం చేయగలమని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. చర్మంపై స్మర్శలేని మచ్చలు, బొడిపెలు, నరాల సమస్యలు గల వారు సమీపంలోని పీహెచ్సీ లేదా సీహెచ్సీ లను వెంటనే సంప్రదించాలి. చికిత్స, మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తిగా ఉచితం" అని చెప్పారు. ఈ కార్యక్రమాలలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, డీఎంహెచ్వో డాక్టర్ కే వెంకటేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్వో ఎన్ వసుంధర, ఇతర వైద్య అధికారులు పాల్గొన్నారు.



## అన్నదాన పథకానికి రూ.లక్ష 40వేలు 999 విరాళం

**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 10:** ప్రముఖ పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే అన్నదాన పథకానికి రాజమహేంద్రవరం ఎస్ వి ఎస్ ఆటోమొబైల్స్ ఎల్ఎల్పి,టి శ్రీధర్, పద్మజ దంపతులు, రూ లక్ష 40 వేలు 999, ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించాశారు. అర్చకులు ఆలయ విశిష్టత తెలిపి స్వామివారి చిత్రపటం అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్న ఈశ్వరుడు కు ఘనసత్కారం



**రౌతులపూడి (మనసులో మాట)నవంబర్ 10:** రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇటీవలే ఆంధ్రప్రదేశ్ రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికై ప్రమాణం స్వీకారం చేసిన వెన్న ఈశ్వరుడు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న నాయకులు అందరూ వెన్న ఈశ్వరుడు కు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి బుచ్చి సీతమ్మ సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, మల్లవరం తెలుగుదేశం నాయకుడు లెక్కల రాము, గాడి రాజబాబు, తిరుమల దొర, మరియు రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి సైన్స్ సెమినార్లో

## జెడ్పీ విద్యార్థి ప్రభంజనం



పెద్దాపురం, (మనసులో మాట) నవంబర్ 10బీ న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ సెమినార్ కు సామర్లకోట జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థి మహమ్మద్ తమన్నా కాటూన్ పాల్గొని ఘనవిజయం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.విజయలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖ నుండి 52 మంది విద్యార్థులను ఎంపిక చేయగా, కాకినాడ జిల్లా సామర్లకోట జడ్పీ బాలికల పాఠశాల నుండి తమన్న ఎంపిక కావడం జరిగిందన్నారు. విమానా సంస్థ ద్వారా న్యూఢిల్లీలోని రాకెట్ ఇంజనీరింగ్ కళాశాల, రష్యన్ హౌస్, రాష్ట్రపతి భవన్, నెహ్రూ ప్లానిటోరియం, నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్, నేషనల్ మ్యూజియం సందర్శన విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా విద్యార్థులు పురస్కారాన్ని పొందినట్లు తెలిపారు. జాతీయ స్థాయి సెమినార్లో విద్యార్థి తమన్న ఘన విజయం సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్ప, విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ తమన్నను అభినందించారు.

### జిల్లాస్థాయి డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలలో

## శ్రీహర్ష విద్యార్థి కి ప్రథమ స్థానం




**రౌతులపూడి, (మనసులో మాట) నవంబర్ 10 :** కాకినాడ లోని జిల్లాస్థాయి కిడ్స్ కార్నివాల్ పోటీలలో రౌతులపూడి శ్రీహర్ష ఇంగ్లీష్ మీడియం 5వ తరగతి విద్యార్థి కె.చంద్ర సాయి డ్రాయింగ్ పెయింటింగ్ విభాగాల్లో ప్రథమ స్థానంలో గెలుపొందారని శ్రీ హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ కొరుప్రోలు బుజ్జిబాబు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా చంద్ర సాయినీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గాలి కృష్ణ, మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# చిట్యాలలో పర్యటించిన కేంద్ర బృందం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** గోపాలపురం మండలం చిట్యాల గ్రామంలో సోమవారం సాయంత్రం కేంద్ర బృందం పర్యటించింది. మొంథా తుపాను ప్రభావం వల్ల జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో ఈ బృందం నిశితంగా పరిశీలించింది. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కే పొన్నుసామి, జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఎంఎ డీటీఈ, సీడబ్ల్యూసీ డైరెక్టర్ శ్రీనివాసు బైరీ, విద్యుత్తు మంత్రిత్వ శాఖ సీఈఏ, డిప్యూటీ డైరెక్టర్ ఆర్తి సింగ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా వంటి సభ్యులు ఈ కేంద్ర బృందంలో ఉన్నారు. తుపాను ప్రభావిత గోపాలపురం మండలం చిట్యాల గ్రామంలో పర్యటించారు. రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారి డిల్లీ రావు, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, జిల్లా పౌర సరఫరా మేనేజర్ గణేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. రైతులు పంట నష్టం వివరాలు తెలియజేశారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 53 ఫిర్యాదుల స్వీకరణ

**కాకినాడ (మనసులో మాట), నవంబర్ 10:** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా మాధవ్, మొత్తం 53 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భూ తగాదాలు – 23, కుటుంబ కలహాలు – 9, ఇతర విభాగాలకు చెందినవి – 21 అర్జీలు అందినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్, సంబంధిత అధికారులను ఆదేశిస్తూప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 7 రోజుల లోగా విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని, చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలన్నారు.



# కలెక్టరేట్‌లో ఘనంగా సీపీ బ్రౌన్ జయంతి వేడుకలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** తెలుగు భాష, సాహిత్యానికి విశేష సేవలందించిన ఆంగ్లేయుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (సీపీ బ్రౌన్) జయంతిని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా హాజరై సీపీ బ్రౌన్ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ "సీపీ బ్రౌన్ తెలుగు భాషకు చేసిన సేవలు మరపురానివి. తెలుగు భాష అంతరించిపోతుందనే పరిస్థితుల్లో దానిని పునరుద్ధరించి, నిఘంటువు రూపంలో ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడు బ్రౌన్. ఆయన కృషి వల్లే ఈ రోజున తెలుగు సాహిత్యానికి ఒక విశిష్టమైన గుర్తింపు లభించింది" అన్నారు. అలాగే తెలుగు భాషను అభ్యసించేవారికి సీపీ బ్రౌన్ ఒక ప్రేరణగా నిలుస్తారన్నారు. పలువురు వక్తలు..సీపీ బ్రౌన్ జీవిత చరిత్ర, ఆయన రూపొందించిన తెలుగు-ఇంగ్లీషు నిఘంటువు ప్రాముఖ్యత, వేమన పద్యాలను ప్రపంచానికి పరిచయం చేసిన విధానం గురించి వివరించారు. తెలుగు భాష అభివృద్ధిలో ఆయన పాత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పీహెచ్వీ రమాదేవిని కలెక్టర్ కీర్తి చేకూరి సన్మానించారు. తెలుగు భాషపై పరిశోధనలలో, బోధనలో ఆమె చేస్తున్న సేవలను కలెక్టర్ ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పీ శ్రీనివాసరావు, జిల్లా ప్రజా సంబంధాల అధికారి, గ్రంథాలయాధికారి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రౌన్ పురస్కారం అందెశ్రీకి అంకితం

- రూ.120 కోట్లతో విశ్వ విద్యాలయం అభివృద్ధికి కార్యాచరణ
- బ్రౌన్ మందిరంలో తెలుగు విశ్వ విద్యాలయం వీసీ మునిరత్నం నాయుడు వెల్లడి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** సీపీ బ్రౌన్ మందిరం ప్రదానం చేసిన 'బ్రౌన్ స్మారక సాహిత్య పురస్కారం' తెలంగాణ కవి అందెశ్రీకి అంకితం ఇస్తున్నట్లు తెలుగు విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య డీ మునిరత్నం నాయుడు ప్రకటించారు. సోమవారం సాయంత్రం సీపీ బ్రౌన్ మందిరం తొలి పురస్కారాన్ని మందిరం నిర్వాహకుడు సన్నిధానం నరసింహ శర్మ అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మునిరత్నం నాయుడు మాట్లాడుతూ ప్రజాకవి అందెశ్రీ మరణించిన రోజు ఈ పురస్కారం ఆయనకే అంకితమన్నారు. తెలుగు భాషను అభివృద్ధి చేయడంలో అంకుఠిత దీక్ష కలిగిన బ్రౌన్ పురస్కారం పొందటం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం నరసింహ శర్మ అధ్యక్షతన సాహితీ వేత్తల సమక్షంలో డాక్టర్ మునిరత్నం నాయుడుకి సీపీ బ్రౌన్ స్మారక సాహిత్య పురస్కారం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగు విశ్వ విద్యాలయం భవిష్య కార్యాచరణకు రూ.120 కోట్లతో ప్రణాళిక ఉందని చెప్పారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత ఆంధ్రప్రదేశ్ కి రావాల్సిన ఆస్తులను పొందే విషయంలో కృషి జరుగుతోందని చెప్పారు. కళలకు, చరిత్ర, సంస్కృతికి పెద్ద పీట వేయడమే తెలుగు విశ్వ విద్యాలయం లక్ష్యమని మునిరత్నం నాయుడు తెలిపారు.

**విదేశాలలో విజృంభణ..**

తెలుగు భాష సంస్కృతుల పట్ల, తమిళంతో విదేశాలలో ఆంధ్రప్రదేశ్ పోటీ పడుతోందని మునిరత్నం నాయుడు చెప్పారు. తెలుగుకు ఊహించనంత ఉత్సాహం ఉందని డాక్టర్ మునిరత్నం నాయుడు తెలిపారు. తెలుగు భాషా వికాసానికి సీపీ బ్రౌన్ మందిరం చేస్తున్న కృషి, సన్నిధానానికి బ్రౌన్ పై గల భక్తి ఆనందం కలిగిస్తోందన్నారు. డాక్టర్ మునిరత్నం నాయుడుకు బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం శాస్త్రి బ్రౌన్ పురస్కారం అందజేసి, సన్మాన పత్రం సమర్పించారు. సరస్వతి పుత్రుడు డాక్టర్ కర్రి రామారెడ్డి, హరిత దళం ప్రతినిధి యార్లగడ్డ చిట్టిబాబు, మల్లాది శ్రీరామ్, కోసూరి చండిప్రియ, గరికిపాటి భవాని తదితరులు మాట్లాడారు.

# శివ నామ స్మరణతో మారు మ్రోగిన దేవాలయాలు



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 10 :** ఓం నమఃశివాయం అంటూ పంచాక్షరీ మంత్రంతో ఆలయాలన్నీ మారుమ్రోగాయి... పరమ శివున్ని పంచామృతాభిషేకాలు నిర్వహించి భక్తజనం పులకించారు. హిందువులు అతి పవిత్రంగా భావించే కార్తీక మాసం మూడో సోమవారం నగరంలోని శివాలయాలన్నీ తెల్లవారు జామును మూడు గంటల నుంచే భక్తజనంతో కిక్కిరిసాయి. తెల్లవారు జామునుంచే మహిళలు అధిక సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి కార్తీక దీపాలను వెలిగించి తరించారు. ఉదయం ఆలయాల్లో శివలింగాలకు పంచామృతాలు, పండ్ల రసాలు, సుంగధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. నగరంలోని దేవాలయం వీధిలోని పెద్ద శివాలయంలో భీమేశ్వరస్వామికి అభిషేకాలు, లక్ష బిల్వార్చనలు జరగ్గా, స్వామివారు ఆవునేతి దీపాల వెలుగుల్లో భక్తులను దర్శనమిచ్చారు.. అలాగే శ్రీభ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామికి పంచామృతాలు, పవిత్ర నదీ జలాలతో అభిషేకాలు జరిగాయి. రామారావుపేట శివాలయంలో స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అలాగే భానుగుడి సెంటర్ భానులింగేశ్వరస్వామి ఆలయ క్యూలైన్లు భక్తజనంతో నిండిపోయింది. సూర్యారావుపేట బాలాత్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి, జగన్నాథపురంలో భీమేశ్వరస్వామి, శ్రీనగర్, సాంబమూర్తినగర్, మెహర్ నగర్ తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు జరగ్గా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ కమిటీలు, దాతల సహాకారంతో భక్తులకు ప్రసాద వితరణలు, అన్నదానాలు జరిగాయి. సాయంత్రం ఆలయాల్లో కార్తీక దీపాలను వెలిగించారు. ఆకాశ దీపాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యారావుపేటలోని భోగి గణపతి పీఠంలో శ్రీకాళహస్తీశ్వర లింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి.




### ఇర్రిపాక శివ కేశవుల ఆలయాలను,ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్న

## అరుణాచల మాధవి అమ్మ

**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 10 :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వానం మేరకు, ప్రముఖ నాయనార్ల చరిత్రకారిణి,ఆధ్యాత్మిక ప్రవచనకర్త,అరుణాచలమాధవి అమ్మ జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన ఉన్న శివ కేశవుల క్షేత్రాన్ని దర్శించుకున్నారు. వారికి ఆ క్షేత్రం యొక్క విశిష్టత కోటి పార్థివ లింగాలు తయారుచేసి ఏలేరు నదిలో నిక్షిప్తం చేయడం, శివ కేశవుల విగ్రహ ప్రతిష్ట ,త్వరలో జరగబోయే కోటి రాతి లింగాల ప్రతిష్ట గురించి, ఆలయ విశిష్టత గురించి, మాధవి అమ్మ కి ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. జ్యోతుల నెహ్రూ మణి దంపతులు ఆమెను ఘనంగా స్వాగతించి ఆలయమంతా తిలకింపజేశారు. జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్తీక మాసంలో, ఆఖరి సోమవారం రోజున, శివ కేశవుల ఇరువురికి ఒకేసారి పంచామృత అభిషేకాలు, ఏలేరు లో ప్రవహిస్తున్న నదీ జలాలతో 108 బిందెల తో జలాభిషేక మహోత్సవం గురించి,అమ్మకితెలియజేశారు,ఈ సందర్భంగా మాధవి అమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ చాలా ఆధ్యాత్మిక సంపదను పొందిన వ్యక్తి, వారి యొక్క సేవలు ఆ పరమేశ్వరుడు వెంకటేశ్వర స్వామి వారు స్వీకరిస్తున్నారు. అందుకే వారితో మహత్కార్యాలుచేయిస్తున్నారని వారి ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు, ఈ యొక్క పుణ్యక్షేత్రం చాలా పవిత్రమైనది ఏలేరు జలాలతో జ్యోతిర్లింగాలతో శివ కేశవులతో ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం ఈ యొక్క క్షేత్రాన్ని పరిసర ప్రాంత ప్రజలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ సద్వినియోగం చేసుకొని ఈ క్షేత్రాన్ని దర్శించుకుని శివ కేశవులు యొక్క కరుణాకటాక్షాలు పొందాలని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి మాధవి అమ్మని తీసుకురావడమే కాకుండా వారిని క్షేమంగా గమ్య స్థానానికి వెళ్లే వరకు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగేంద్ర చౌదరి బాధ్యత వహించారు,ఈ కార్యక్రమంలో అమ్మని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు కార్యకర్తలు పాల్గొన్నారు,

### జగ్గంపేట కోనేటి వద్ద నూకాలమ్మ

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 10 :** స్థానిక కోనేటి వద్ద నూకాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన మహోత్సవం జరిగింది. ఈ మహోత్సవానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీను మణిబాబు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయ నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసి శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు, జగ్గంపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్,జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ సంఘంఅధ్యక్షుడుమొరుకుర్తిరాజుమాట్లాడుతూ జగ్గంపేట గ్రామ పెద్దలు, ప్రజలు సహకారంతో కోనేటి వద్ద కోరిన కోర్కెలు సిద్ధించే అమ్మవారు నూకాలమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి సోమవారం ముహూర్తం ఖరారు చేయడంతో గ్రామ పెద్దలు చేతుల మీదుగా భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దేవరపల్లి మూర్తి, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టౌన్ టిడిపి అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు, బీసీ నేత పీలా మహేష్, మాజీ యాదవ సంఘం అధ్యక్షుడు వైభోగుల శ్రీనివాస్ యాదవ్,నల మాటి ఆనంద్, వెలిశెట్టి బుజ్జి, కోడూరి రమేష్ , బాలు రెడ్డి, పురం శెట్టి వీరబాబు, చేలికాని హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

- రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ రిశ్వంత్



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబర్ 10 :** అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం అన్నారు. ద్రాక్షారామంలో సోమవారం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దీనికిగాను రామచంద్రపురం నియోజవర్గంలో 62 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వీటిలో రామచంద్రపురం మండలంలో 21, కె గంగవరం మండలంలో 19, కాజులూరు మండలంలో 22 ఉన్నాయన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తూనే పంటకు తగ్గ గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని వెల్లడించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ 2025- 26 ఖరీఫ్ కు సంబంధించి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సేకరణ లక్ష్యంగా రైతు సేవా కేంద్రాలు కృషి చేస్తా యన్నారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్కు రూ. 2,389/- సాధారణ రకానికి రూ. 2,369/- గా ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. రైతులకు ఇతరత్రా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 83094 32487,94416 92275 నెంబర్ల కు, టోల్ ఫ్రీ నెంబర్ 1967 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ దళారులను, మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా రైతు సేవ కేంద్రాల్లో అమ్మకాలు చేసుకోవాలని రైతులకు సూచించారు. అన్నదాతలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మరిన్ని వివరాల కోసం రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఎ బి నాగ కుమార్ , ఏఈ మణిదీప్, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, ద్రాక్షారామం పిఏసిఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శీను బాబు, ఏఎంసీ డైరెక్టర్లు, కూటమి పార్టీ నాయకుడు పెంకే సాంబశివరావు, సంపత్ సత్యనారాయణ, వాసంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు. తొలుత రైతుల సౌకర్యార్థం ముద్రించిన కరపత్రాలను వాసంశెట్టి సత్యం, అధికారుల చేతుల మీదుగా విడుదల చేశారు.



## అంతరిక్ష యాత్రకు ఎంపికైన కైవల్యరెడ్డికి
# కలెక్టర్ కీర్తి చేకూరి అభినందనలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కైవల్య రెడ్డి అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్ సంస్థ 2029లో చేపట్టబోయే అంతరిక్ష యాత్రలో ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అభినందనలు తెలిపారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆస్ట్రోనాట్ అభ్యర్థి కైవల్య రెడ్డి మర్యాదపూర్వకంగా కలెక్టర్ కీర్తి చేకూరిని కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ కైవల్య రెడ్డి సాధన తూర్పు గోదావరి జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. అంతరిక్ష రంగంలో మహిళగా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం అభినందనీయం అన్నారు. కైవల్య రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ కీర్తి చేకూరి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కైవల్య తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహం, కృషి ప్రత్యేకంగా ప్రశంసించారు.

# ఆగిపోయిన 'నిప్పుల వాన'
## - అందెశ్రీ మృతిపై సన్నిధానం దిగ్భ్రాంతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** తెలంగాణా ప్రభుత్వ అధికార గీతకర్త ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని సీపీ బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం నరసింహ శర్మ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గతంలో బ్రౌన్ మందిరం సందర్శించినప్పుడు ఆయన పాడిన గేయాలు ఇప్పటికీ మారు మ్రోగుతున్నాయని సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'నిప్పుల వాన' సంకలనంతో సంచలనం సృష్టించిన అందెశ్రీ మరణంతో ఒక సంచలన కవిని కొల్పోయామన్నారు. తమ కుటుంబానికి ఆత్మీయ మిత్రుడైన అందెశ్రీ ఇక విషయం ఊహించుకోలేక పోతున్నామని సన్నిధానం పేర్కొన్నారు. నేదునూరి గంగాధరం శత జయంతి ఉత్సవాలకు అందెశ్రీ రావడంతో ఉత్సవాలు కళ కట్టాయన్నారు. గంభీర కంఠంతో భావ విన్యాసాలతో అందెశ్రీ పాడిన పాటలు మరచి పోలేనివని సన్నిధానం నివాళులర్పించారు.

## జగ్గంపేట అన్నాక్యాంటీన్ వద్ద
# అన్నదానం



**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 10..** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ సోమవారం ఆర్థిక సహాయం అందించిన దాత కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామానికి చెందిన స్వర్గీయ బొజ్జపు మాధవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొజ్జపు శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరిగింది ఈ ఉచిత అన్న క్యాంటీన్ కు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్నా క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షుడు జీను మణిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, సర్పంచ్ పట్టు చంటిబాబు, ఎంపీటీసీ గారగా గోవిందు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోడే బాల, మాజీ ఎంపీటీసీ బొజ్జపు నాగేశ్వరరావు, రాయి సాయి, పీలా మహేష్, బద్ది సురేష్, దాపర్తి సీతారామయ్య, య ల్లమిల్లి సీఎం, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, ఎండి కాజా, మాజీ ఎంపీటీసీ అల్లుమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సోము.. ఇలా మారిపోయారేంటి?!
## కూటమి ప్రభావమా..

- మద్యం సిండికేట్, ఇసుక సిండికేట్, స్థానిక ఎమ్మెల్యే అనుచరుల భూ కబ్జాలపై ఎందుకు మౌనం?
- ప్రజలకు కీడు చేసే అంశాలపై మీ లాంటి మేధావుల మౌనం సమాజానికి ప్రమాదం కాదా ?
- చాలా బాధాకరం తమరి మాటలు - రాజమహేంద్రవరం మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** ఆ నాయకుడేనా..ఈ నాయకుడు అన్నట్టు బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మారిపోయారని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆశ్చర్యాన్ని, ఒకింత ఆవేదనను వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

"ఎమ్మెల్సీ సోము వీర్రాజు అంటే నాకెప్పుడూ గౌరవమే. వయసుకన్నా గౌరవం ఇవ్వాలి కదా.. ఆయన ఇటీవల ఒక మీటింగ్ లో చేసిన వ్యాఖ్యలు నన్ను బాధించాయి. పెద్దల పట్ల నేను ఎప్పుడు గౌరవంగానే ఉంటా. ముఖ్యంగా సోము వీర్రాజు అంటే ప్రత్యేకం అనే చెప్పాలి. ఎందుకంటే ఒకే పార్టీలో నాలుగు దశాబ్దాలకు పైబడి ఆయన తన పార్టీలో కానీ ప్రభుత్వంలో కానీ పదవి ఉన్నా లేకపోయినా నిబద్ధతతో క్రమశిక్షణతో తన రాజకీయ ప్రయాణం కొనసాగిస్తూ వస్తున్నారు. మాలాంటి యువ రాజకీయ నాయకులకు ఇది ఎంతో స్ఫూర్తి. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవుల కోసం నమ్మిన పార్టీనే నట్టేట ముంచి జంప్ అయ్యే ఈ రోజుల్లో మీలా ఒక సిద్ధాంతానికి ఒక పార్టీకి కట్టుబడి పనిచేసేవారికి ఎప్పుడు ప్రజల్లో కానీ నాయకుల్లో కానీ గౌరవం ఎప్పుడు ఉంటుంది. నాకూ మీ విషయంలో అదే గౌరవం ఉంది. ఇక తారకరామా నగర్ సమస్యలపై మీరు నా దృష్టికి తెచ్చినప్పుడు నేను కమిషనర్ తో కలిసి పర్యటించి అక్కడికక్కడే సమస్యలకు చెక్ పెట్టాలన్న ఆలోచనతో ఆ రోజు చెప్పడం జరిగింది. రాజకీయం కోసమే అయితే మీతో పర్యటించి ప్రచారం చేసుకోవడంతో సరిపెట్టుకోవొచ్చు. కానీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి స్థానంలో మీరు, ఎంపీ..ప్రతిపక్ష పార్టీ చీఫ్ విప్ స్థానంలో ఉన్న నేను అధికారులు లేకుండా వెళితే పలువురు పలు రకాలుగా అంటారనే ఉద్దేశ్యంతో అలా చెప్పడం జరిగింది తప్ప ఇంకో ఉద్దేశ్యం కాదు అని మీరు గమనించాలి" అన్నారు. "కానీ అప్పుడు మా ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గౌరవించేది. అందువల్ల ప్రజాప్రతినిధిగా మన దృష్టికి వచ్చిన విషయాలు అధికారులకు చెప్పడం, ఆ తరువాత వారు పర్యటించి పనులు చేయించడం జరిగేవి. దీనికి చాలా సమయం పడుతుందనే ఉద్దేశ్యంతోనే నేను ముగ్గురు కలిసి పర్యటించాలని వెంటనే అక్కడ సమస్యలకు మోక్షం కలుగుతుందని నమ్మి అలా చెప్పడం జరిగింది తప్ప మిమల్ని నొప్పించాలన్న ఆలోచన లేదు. విలువలకు విశ్వసనీయతకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిత్వం నాది..ఇది సోము గమనించాలన్నారు. "మోరంపూడి ఫ్లై ఓవర్ పై మీ వ్యాఖ్యలు ఆశ్చర్యకరం..కూటమి ప్రభుత్వంలో ఉన్నారు కనుక మీరు ఈ వ్యాఖ్యలు చేశారని నేను భావిస్తున్నా. మోరంపూడి ఫ్లై ఓవర్ గతంలో మంజూరు అయ్యిందని దానికి భరత్ రామ్ గొప్పేమి లేదనడం ఆత్మద్రోహమే. ఎందుకంటే మీరన్నట్లు 2019 కి ముందు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి వర్చ్యువల్ విధానంలో ఏపీలో కొన్ని పనులకు శ్రీకారం చుట్టిన మాట వాస్తవమే. అయితే అవేమి గ్రౌండ్ కాలేదు. మా పార్టీ అధికారంలోకి వచ్చాకే వెనక్కి పోయిన రాజమండ్రి మోరంపూడి ఫ్లై ఓవర్ పనులను తిరిగి మంజూరు చేయించుకోవడం, మా స్థలంలో నిర్మాణ సామాగ్రి పెట్టి మరీ దగ్గరుండి పర్యవేక్షిస్తూ పనులు వేగంగా జరిగేలా చూడటం ప్రజలందరికి తెలుసు. అది ప్రారంభించే లోపు ఎన్నికలు రావడం... సర్వీస్ రోడ్లు, లైటింగ్ వంటి వాటిపై దృష్టి పెట్టడం వదిలి గడ్కరీ శిలాఫలకం ధ్వంసం ప్రథమ కర్తవ్యంగా భావించడం వీడియోల సాక్షిగా జనం చూశారు. అంతా ఛీ అనడంతో ఆ శిలాఫలకం పునః ప్రతిష్ట చేసిన నిర్వాకం అందరికి తెలుసు. నా పాత్రే లేనప్పుడు ఆ శిలాఫలకం ధ్వంసం దేనికి?, తిరిగి పెట్టడం దేనికి అని ప్రశ్నిస్తున్నా ? అలాగే ఆ శిలాఫలకం వేసినా వేయకపోయినా ప్రజల హృదయాల్లో చిత్తశుద్ధితో ఆ పై వంతెన నిర్మాణం ఎవరి వలన జరిగిందో ప్రజల హృదయాలలో నిలిచిపోయే వుంది. ఎందుకంటే వీటితోపాటు మంజూరు అయిన ఏ ప్రాజెక్ట్ ఇప్పటికి పూర్తికాకపోవడం, ఈ వంతెన మాత్రమే పూర్తికావడం నా నిబద్ధతకు నిలువుటద్దం. అది పక్కన పెడితే క్రెడిట్ నాకేదో దక్కుతుందని కూటమిలో ఉన్నాం కాబట్టి ఎదో మాట్లాడి అనుకుని మీలాంటి వారు అసత్యాలు వల్లే వేస్తే నేటితరం రాజకీయాలను మరింత భ్రష్టు పట్టించేవారు అవుతారన్నది నా ఆవేదన. అలాగే మీ మూడు పార్టీలు వంతెన ప్రారంభం కోసం చేసిన హడావిడి ముగిసి రెండేళ్ళు దగ్గర పడుతుంది.. మరి ఇప్పటికీ సర్వీస్ రోడ్లు, లైటింగ్ సమస్యలకు శిలాఫలకం ధ్వంసకర్త ఎందుకు ప్రజల కోసం చిత్తశుద్ధితో దృష్టిపెట్టి వాటిని పూర్తి చేయలేకపోయారో మీరే చెప్పాలి. నేటికీ ఆ సమస్యలు అలాగే ఉండటానికి కారణం ఎవరు ? విజ్ఞులైన మీరే ఇప్పటికైనా ఇలాంటి విమర్శలు మాని సర్వీస్ రోడ్లు లైటింగ్ ఏర్పాటు చేసి అందరి అభినందనలు స్వీకరించాలని నా విన్నపం. కొందరు చెప్పే తప్పుడు మాటలకు మీలాంటి సుదీర్ఘ రాజకీయ వేత్తలు నమ్మి మాట్లాడినా నిజం ఎప్పుడు నిప్పులాంటిదే. అలాగే జొన్నాడ ఫ్లై ఓవర్ పనులు ఎందుకు ఆగిపోయాయో మీ కూటమి ప్రభుత్వంలో చెప్పగలరా?.. ఇద్దరు శాసన సభ్యులు, ఒక శాసనమండలి సభ్యుడు, ఒక మంత్రి, ఒక పార్లమెంట్ సభ్యురాలు ఇంత మంది ఉండి ఏమి చేశారో చెప్పండని ఎమ్మెల్సీ సోమును భరత్ ప్రశ్నించారు. శిలాఫలకం ధ్వంసం మళ్లీ పునర్నిర్మాణం పై మీ స్పందనే లేకుండా పోయింది ఎందుకు ? ఇది మంచి సంప్రదాయమా ? పోతే ఇప్పుడు సర్వీస్ రోడ్లు, లైటింగ్ ఏర్పాట్లు మీ ముందున్న తక్షణ కర్తవ్యం. వేలాదిగా ప్రజలు ఉపయోగించే జాతీయ రహదారి అంశం ఇది. నిత్యం ప్రమాదాలకు కేంద్రంగా మారకుండా చూడండి. తారకరామ నగర్ తో పాటు నగరంలో అనేక ప్రాంతాల్లో దయనీయ పరిస్థితులు ఉన్నాయి. దయచేసి వాటిపై కూడా దృష్టి పెట్టి పరిష్కారం చూపాలని" మాజీ ఎంపీ భరత్ ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు విజ్ఞప్తి చేశారు.

## సమర్థులైన పౌరులను
# సమాజానికి అందించడమే లక్ష్యం
## -వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** విశ్వ విద్యాలయంలో డిగ్రీలు ప్రదానం చేయడం మాత్రమే కాకుండా ప్రొఫెషనల్ ప్రపంచాన్ని జయించడానికి సిద్ధంగా ఉన్న సమర్థులైన, నమ్మకంగా వ్యక్తిత్వం మీద ఆధారపడిన వ్యక్తులను రూపొందించడమే మా లక్ష్యమని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో "క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్" ప్రోగ్రామ్ ను నవంబర్ 3 నుండి 7వ తేదీ వరకు నిర్వహించారు. శుక్రవారం దీనికి సంబంధించిన ముగింపు సమావేశాన్ని యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వీసీ మాట్లాడుతూ మహీంద్రా ప్రైడ్ సీఎస్ఆర్ లో భాగంగా నాంది ఫౌండేషన్ చే విశ్వ విద్యాలయం లో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు విశేష స్పందన వచ్చిందని, ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అన్ని కళాశాలల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నాంది ఫౌండేషన్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తొలి విశ్వ విద్యాలయం ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయమని అన్నారు. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ లోని ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులంతా ఎంతో ఆసక్తితో ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో పాల్గొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారని చెప్పారు. లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్, ఎంప్లాయబిలిటీ స్కిల్స్, హెచ్ఆర్ రౌండ్ అధిగమించడం వంటి ఇంటర్వ్యూ స్కిల్స్ పై విద్యార్థులు పట్టు సాధించారని తెలిపారు. ఉన్నత విద్య పూర్తి చేసుకుని కార్పొరేట్ రంగంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమవుతున్నప్పుడు, ఈ శిక్షణ ముగింపు కాదని, ప్రారంభం అని గుర్తు చేశారు. విద్యా నైపుణ్యం, కార్పొరేట్ విజయాల మధ్య అంతరాన్ని తగ్గించడం అనే ఏకైక, శక్తివంతమైన దృష్టితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన నాంది ఫౌండేషన్ రీజినల్ మేనేజర్ శ్రీలక్ష్మీ, యూనివర్సిటీ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య బీ జగన్మోహన్ రెడ్డి ని వీసీ అభినందించారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న 400 మంది విద్యార్థులకు సర్టిఫికెట్టులు అందజేసి, ట్రైనర్స్ ను సన్మానించి అభినందించారు. యూనివర్సిటీ ప్లేస్మెంట్ సెల్ తరపున వీసీ ప్రసన్నశ్రీ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య బీ జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆచార్య డీ జ్యోతిర్మయి, డాక్టర్ పీ విజయనిర్మల, ట్రైనర్స్ కే గౌరమ్, వీ చైతన్య, ఎన్ తపశ్వి, బీ నాగరాజు, టీ త్రినాథ్, డీ సౌమ్య, ఎన్ అబిషా, టీ ప్రత్యూష, డీ నిరుపమ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలకు ప్రత్యేక భూమి కేటాయించండి

- వచ్చే గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను భర్తీ చేయండి
- కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** రాజమహేద్రవరం నగర పాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు ఇళ్ల స్థలాల లేక ఇబ్బంది పడుతున్నారని, వారందరికీ ఆవ రోడ్లోని మేకల కబేలా వద్ద ఉన్న స్థలాన్ని కేటాయించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు కమిషనర్ ను కోరారు. ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఎవరైతే విధి నిర్వహణలో చనిపోయారో వారందరికీ వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

వచ్చే గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను భర్తీ చేయాలని మధు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రెడ్డి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనాల దుర్గమ్మ, కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ గ్రీవెన్స్ కార్యక్రమానికి 449 అర్జీలు

**కాకినాడ( మనసులో మాట), నవంబర్ 10:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ట్రైనీ కలెక్టర్ మనీషా, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ త్రినాథ్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్ శ్రీధర్, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి రత్నమణి, డీపీవో వి రవికుమార్ బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసులతో కలిసి హాజరై కాకినాడ జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, వివిధ సంక్షేమ పథకాల లబ్ది వంటి అంశాలకు చెందిన మొత్తం - 449 అర్జీలు అందాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా వివిధ శాఖలో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి నాణ్యతతో అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. తప్పనిసరిగా అర్జీలను గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ అర్జీలను జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్కి పంపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.


ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీ దార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ రిప్స్ పోస్టర్ ఆవిష్కరణ



**కాకినాడ(మనసులో మాట), నవంబర్ 10:** మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న ముంబైలో, 18న ఢిల్లీలో జరుగుతున్న ధర్నాలు జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (ఎపిఎంఎస్ఆర్యు) ప్రధాన కార్యదర్శి సి వెంకట్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ల వల్ల మెడికల్ రిప్రజెంటేటివ్స్ చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ చేసిన తీర్మానం రద్దు చేయాలన్నారు. మందుల కంపెనీలు మెడికల్ రిప్రజెంటేటివ్స్పై తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నాయన్నారు. ఇష్టానుసారంగా బదిలీలు చేస్తూ ఉపాధిపై దెబ్బ కొడుతున్నారని విమర్శించారు. పని పద్దతుల్లో డిజిటల్ ద్వారా రకరకాల ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మరొక ప్రక్క జనరిక్ మందుల గురించి జరుగుతున్న ప్రచారం చూస్తున్నామన్నారు. అయితే ఆ మందులలో నాణ్యత గురించి సరైన పరిశీలన, తనికీ ఉండాలన్నారు. మెడికల్ రిప్రజెంటేటివ్ను హైలీ స్కిల్డ్ ఎంప్లాయిస్ గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతున్నామన్నారు. తమ సమస్యలపై ఈనెల 17న ముంబైలో, 18న ఢిల్లీలో జరుగుతున్న ధర్నాలు జయప్రదం చేయాలని మెడికల్ రిప్స్ను కోరుతున్నామన్నారు. ప్రజలంతా మెడికల్ రిప్స్ ఉద్యమానికి సహకారం అందించాలని కోరుతున్నామని వెంకట్రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, కాకినాడ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం అప్పలస్వామి, ఎఆర్సి వర్మ, కమిటీ సభ్యులు కె రామకృష్ణ, బి శేఖర్, ఆర్ శ్యామ్ కుమార్, కెటి అప్పారావు, జె రామ్మూర్తిలతో పాటు సిఐటియు నాయకులు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషనులో కుక్కల బెడదను నివారించాలి
## నగర పాలక సంస్థ కమిషనర్ కి రైల్వే అధికారులు, సలహా సంఘ సభ్యులు వినతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** రాజమహేద్రవరం రైల్వే స్టేషనులో కుక్కల బెడదను నివారించాలని కమిషనర్ ను రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ మేనేజర్ ఏవీఎస్ రంగనాథ్, సుంకర చంద్రమౌళి, రోహిత్ కుమార్, రైల్వే స్టేషన్ అభివృద్ధి అడ్వైజరీ బోర్డు కమిటీ సభ్యులు పీవీ సుబ్రమణ్యం, యానాపు ఏసు, ఎన్ పరశురాం, కృష్ణచార్యులు, ముంగండి సూర్యనారాయణ తదితరులు కోరారు. ఈ మేరకు రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కమిషనర్ కి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో అతి పెద్ద రైల్వే స్టేషన్ గా ఉన్న రాజమహేద్రవరం రైల్వే స్టేషన్ ద్వారా ప్రతి రోజు వేలాదిమంది ప్రయాణికులు తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారని, అయితే ఇటీవల కాలంలో స్టేషన్ ప్రాంగణం, ప్లాట్‌ఫారమ్ లలో వీధి కుక్కలు ఎక్కువగా తిరుగుతూ ఉండటం వలన ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులను ఆదేశించి కుక్కల బెడదను శాశ్వతంగా నివారించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నన్నయ వీసీని కలిసిన ఎస్టీ కమిషన్ మెంబర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ నెంబర్ పీ వెంకటప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం విశ్వ విద్యాలయంలో వీసీని కలిసిన వెంకటప్ప గిరిజన భాషాభివృద్ధికి విసి ప్రసన్న శ్రీ చేసిన కృషిని ప్రశంసించి సన్మానించి అభినందనలు తెలిపారు. విశ్వ విద్యాలయంలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వీసీ తెలియజేశారు. విశ్వ విద్యాలయ అభివృద్ధిలో ఎస్టీ కమిషన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వెంకటప్ప తెలిపారు. త్వరలో విశ్వ విద్యాలయంలో గిరిజనాభివృద్ధి భాషా సంస్కృతికి సంబంధించిన పలు కార్యక్రమాలు చేపట్టవచ్చునని చర్చించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయనిర్మల, టీఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు అక్కులప్ప నాయక్, టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, టీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడవత్ విష్ణు నాయక్, టీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీంద్ర నాయక్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**రౌతులపూడి (మనసులో మాట) నవంబర్ 10..** మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పర్యటించారు. ముందుగా రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ములగపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని పూజ అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మల్లంపేట గ్రామంలో తెలుగుదేశం నాయకులు శ్రీరంరెడ్డి శ్రీను, శృంగవరం గ్రామంలో తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన వనభోజనాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పైల వేణుగోపాల్, మాజీ ఎంపీపీ ఇట్టం శెట్టి సూర్య భాస్కర బాబు, ములగపూడి ఎమ్ పి టీ సి యమాల సురేష్, రౌతులపూడి పిఎసిఎస్ డైరెక్టర్ తంటపరెడ్డి అప్పారావు, ఇట్టం శెట్టి అశోక్, మరియు రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికాస ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 10 :** "వికాస" ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ మంగళవారం "వికాస" కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ"లో హెచ్.సి.ఎల్ (స్మార్ట్ బ్రెయిన్స్) కంపెనీలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వికాస పిడి కరణం లచ్చారో తెలిపారు. హెచ్.సి.ఎల్ (స్మార్ట్ బ్రెయిన్స్) కంపెనీలో నెట్వర్క్ ఇంజనీర్, డెస్క్ టాప్ ఇంజనీర్, ఎల్1 సపోర్ట్, డేటా సెంటర్ ఆపరేటర్ ఉద్యోగాలకు బి.టెక్ (ఆల్ స్ట్రీమ్స్), బిసిఎ, ఎంసిఎ 2019 నుండి 2025సం?ల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని, అలాగే ఎడ్యుకేషన్లో ఒక సం? అంతరాయం ఉన్నా ఇంటర్వ్యూకు హాజరుకావచ్చు నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆరు నెలల ట్రైనింగ్లో రూ. 2. 2లక్షలు నుండి రూ. 2. 5లక్షలు జీతం ఉంటుంది. ట్రైనింగ్ అనంతరం రూ. 3. 5లక్షలు నుండి రూ. 3. 8లక్షలు జీతం ఉంటుందని,ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 11వ తేదీ మంగళవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9 గం?లకు సర్టిఫికెట్స్ జెరాక్స్లతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7799376222 www.vikasajobs.com సంప్రదించాలని తెలిపారు.

## చలో ఢిల్లీ విజయవంతం చేయండి



**- ఎమ్మార్పీఎస్**

**పల్నాడు, నవంబర్ 10,(మనసులో మాట):** చలో ఢిల్లీ విజయవంతం చేయడం ద్వారా దేశానికి ఎమ్మార్పీఎస్ ఒక దిక్సూచిలా నిలబడాలి అని పెదకూరపాడు నాయకులు కంచర్ల జానుబాబు మాదిగ అన్నారు .ప్రతి సంఘం తమ నేతలను కార్యకర్తలను తరలిస్తూనే ఒక్కొక్కరు ఒక్కో విద్యార్థినైనా తీసుకొని రావాలి నియోజకవర్గ మాదిగ సోదరులకు తెలిపారు. సామాజిక న్యాయం కోరుకునే అన్ని వర్గాల శక్తులను నవంబర్ 17న ఢిల్లీకి వచ్చేలా చూడండి అని ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## రూ.12 కోట్లతో 9వ డివిజన్లో

# అభివృద్ధి పనులు

### రూ. 14 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కేవలం 9వ డివిజన్లోనే సుమారు రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. వాటిలో కొన్ని పనులు పూర్తయ్యి ప్రారంభోత్సవం చేసుకోగా, మరికొన్ని పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. స్థానిక 9వ డివిజన్ మహాలక్ష్మీ దేవి ఆలయం రోడ్డులో రూ. 14 లక్షలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే వాసు.. ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 9వ డివిజన్ కు సంబంధించి ఇంకా రూ. 36 కోట్లతో పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో తాము వందల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికీ తాము గత వైసీపీ పాలకుల మాదిరిగా ప్రచార ఆర్భాటానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రజలు గమనించాలన్నారు. ఈ డివిజన్లోనే రూ. 12 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా, ఇంకా రూ. 36 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉందని, తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఈ విషయాలను గుర్తించామని, గత వైసీపీ పాలకులు ఐదేళ్లు ఏం చేశారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సారథ్యంలో నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్టు ఎక్కడ ఏమి అవసరమో వాటిని గుర్తించి ఆ మేరకు అభివృద్ధి పనులు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిచక్ర పందిళ్ళపల్లి త్యాగం స్ఫూర్తిదాయకం

### అమరజీవికి ఘనంగా 34 వ వర్ధంతి నివాళి - పందిళ్ళపల్లి విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన ఐఎఫ్ఎస్ అధికారి పందిళ్ళపల్లి శ్రీనివాస్ 34వ వర్ధంతి సందర్భంగా స్థానిక అన్నపూర్ణమ్మపేటలోని ఆయన ఇంటి వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కీర్తి చక్ర శ్రీనివాస్ చిత్రపటానికి ఆయన బంధువులు, స్థానికులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పందిళ్ళపల్లి శ్రీనివాస్ సోదరుడు, కాకినాడ జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీహరి జగన్నాథరావు మాట్లాడుతూ అటవీ సంపద సంరక్షణలో గంధపు చెట్ల స్మగ్లర్ వీరప్పన్ చేతుల్లో వీరమరణం పొందిన కీర్తిచక్ర పందిళ్ళపల్లి శ్రీనివాస్ త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని స్మరించుకునే విధంగా రాజమండ్రి నగరంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత ఏడాది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మా సోదరుడు శ్రీనివాస్ బంధువులను వారి వద్దకు ప్రత్యేకంగా పిలిపించుకుని శ్రీనివాస్ విగ్రహం ఏర్పాటుకు హామీ ఇచ్చారన్నారు. కీర్తిచక్ర శ్రీనివాస్ జయంతి సెప్టెంబరు 12 లేదా జయంతి నవంబరు 10 వ తేదీ నాటికి నగరంలో ముఖ్య ప్రాంతంలో ఆయన విగ్రహాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఇప్పటికే విగ్రహ తయారీ పూర్తయిందన్నారు. కీర్తి చక్ర శ్రీనివాస్ గంధపు చెట్ల స్మగ్లర్ వీరప్పన్ ను తొలిసారిగా పట్టుకోవడం జరిగిందని, సత్యమంగళం అటవీ ప్రాంతంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి, అక్కడి ఆటవీకులకు అండగా నిలిచారన్నారు. వీరప్పన్ వంచనతో శ్రీనివాస్ ను హతమార్చారన్నారు. కీర్తిచక్ర శ్రీనివాస్ మన రాజమహేంద్రవరం నగరానికి ఎంతో కీర్తిని తీసుకువచ్చారని, ఆయనను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు. వైసీపీ నాయకుడు బురిడి త్రిమూర్తులు మాట్లాడుతూ పందిళ్ళపల్లి శ్రీనివాస్ అన్నపూర్ణమ్మ పేట వాసి కావడం మా అందరికీ ఎంతో గౌరవం, గర్వ కారణం అన్నారు. ఆయన యువతకు నిత్య చైతన్యం అన్నారు. పందిళ్ళపల్లి.. వీరప్పన్ ను పట్టుకోవడమే బాధ్యతగా కాకుండా అక్కడ ఆదివాసీలను సంస్కరించడం, వారికి చదువు నేర్పించడం వంటి సామాజిక బాధ్యతను నిర్వర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి శ్రీనివాస్ సోదరుడు సత్యనారాయణ, సోదరి రాజ్యలక్ష్మి, బావ రూప్ కుమార్, అన్నపూర్ణమ్మ పేట యూత్, వివేకనంద స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు రాజేష్, ఫణి, సింహాచలం, శ్రీను, మురళీకృష్ణ, కాళ్ళ సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచారామ క్షేత్రం అమరావతిలో శివనామ స్వరంతో

# మారుమోగిన అమరేశ్వర ఆలయం



**పల్నాడు, సెప్టెంబర్ 10,(మనసులో మాట):** పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి దేవాలయం అమరావతి మూడవ కార్తీక సోమవారం కావడంతో శ్రీ అమరేశ్వరాలయంలో శివనామ స్వరముతో మారుమోగింది. తెల్లవారు జామున నాలుగు గంటలకు అమరేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం జరిపిన అనంతరం స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక అలంకరణలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్ లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ రేఖ చూశారు. నది తీరాన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూశారు. మూడో కార్తీక సోమవారం కావడంతో భక్తులు నది స్థానం అనంతరం కుటుంబ సమేతంగా కార్తీకదీపంలు వెలిగించి భక్తి చాటుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## వైద్యమిత్రాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలుకు వినతి పత్రం అందజేసిన వైద్యమిత్రాలు



**పల్నాడు, నవంబర్ 10,(మనసులో మాట):** వినుకొండ పట్టణంలో వై కన్వెన్షన్ సెంటర్ నందు జరిగిన బ్యాంకర్ల సమావేశము నకు వచ్చిన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలు ను ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన వైద్య మిత్ర కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి రాష్ట్రంలోని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ ఎంప్లాయ్ హెల్త్ స్కీం వంటి పథకాల లో పనిచేస్తున్న వైద్యమిత్రాల సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ పథకంలో 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నామని మాకు అతి తక్కువ వేతనం ఇస్తున్నారని మాకు ఎటువంటి సంక్షేమ పథకాలు రావడం లేదని తల్లికి వందనం రేషన్ కార్డులు ఫీజు రీఎంబర్స్మెంట్, పింఛన్లు తదితర పథకాలు రావడం లేదని తెలియజేశారు.దీనికి కారణం అవుట్సోర్సింగ్ ఉద్యోగులను సిఎఫ్ఎంఎస్ ఐడి ఉండుట వల్ల గ్రామ సచివాలయం వెబ్సైట్ నందు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని దానివల్ల మాకు ఎటువంటి సంక్షేమ పథకాలు రావడంలేదని ఎంపీకి వివరించడం జరిగిందన్నారు. మాతో పాటు పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులకు 28 వేల లోపు జీతం ఉన్న స్టాఫ్ నర్స్ ల్యాబ్ టెక్నిషియన్లకు అన్ని పథకాలు వస్తున్నాయని మాకు మాత్రం అతి తక్కువ వేతనం పథకాలు రావడం లేదని పార్లమెంట్ సభ్యులు కృష్ణదేవరాయలకు వివరించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 25 వేల లోపు జీతం ఉన్న ప్రతి ఉద్యోగికి సంక్షేమ పథకాలు ఇస్తామని ముఖ్యమంత్రి ఎన్నికలలో హామీ ఇవ్వడం జరిగిందని, మాకు సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ మీద వేసిన మంత్రుల కమిటీకి మీ ద్వారా ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచే స్తున్న వైద్య మిత్రాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని తెలియజేయగా వారు స్పందిస్తూ తప్పకుండా నా వంతు ప్రయత్నం చేస్తానని మీకు రావలసిన సంక్షేమ పథకాల గురించి మీరు చేసిన సర్వీసును, సీనియార్టీని గుర్తించి తగిన విధంగా ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లో కేడర్ 1, సమాన పనికి సమాన వేతనం హెచ్ఆర్ పాలసీ వచ్చే విధంగా ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ గ్రూప్ ఆఫ్ మినిస్ట్రీ మంత్రులతో మాట్లాడి తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.తరువాత చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కూడా ఔట్సోర్సింగ్ మంత్రుల కమిటీకి వెంటనే సిఫార్సు చేస్తానని తెలిపారన్నారు. మా సమస్యల పట్ల స్పందించి మాకు న్యాయం చేస్తారనే ఆశ భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ జిల్లా నాయకులు గద్దల బాబు తదితరులు పాల్గొన్నారు



## జీవో 60 ప్రకారం 27 వేలు వేతనం చెల్లించాలని ధర్నా

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 10:** ఏపీ గవర్నమెంట్ 2వ ఎ.ఎన్.ఎం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం ర్యాలీగా కలక్టరేట్ వద్దకు చేరుకుని గ్రీవెన్స్ లో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, కోనసీమ శ్రామిక మహిళా నాయకురాలు కృష్ణవేణి మాట్లాడుతూ,కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన 2వ 2వ ఎ.ఎన్.ఎం సమస్యలు సంవత్సరాల తరబడి పెరుకోపోయాయని, నివాసాలకు దూరంగా ట్రాన్స్ ఫర్స్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెం 60 ప్రకారం స్పష్టమైన ఆదేశాలు ఉన్నా తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని, తక్షణం 27వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎంటీఎస్, హెచ్.ఆర్ పాలసి అమలుకోసం పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 2వ ఎఎంఎంలు జి.సత్యకుమారి, ఎం.లీలాకుమారి, కె.రాణి, పి.మరియమ్మ, ఆర్.వెంకటలక్ష్మి, బి.వరలక్ష్మి, బి.సంధ్యా, జి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థుల కు బహుమతులు అందజేత



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 10:** కాకినాడ నాగమల్లి తోట జంక్షన్,సత్కళావాహిని లో బాలల దినోత్సవాన్నిపురస్కరించుకొని కృష్ణమాచారి దంపతుల ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యమానికి ఏం ఎల్ సి కర్రి. పద్మశ్రీ, మాజీ మేయర్ రాష్ట్రతెలుగు దేశం పార్టీ కార్యనిర్వాక కార్యదర్శి సుంకర పావని తిరుమల కుమార్ పాల్గొని విద్యార్థులను అభినధించారు. అనంతరం ఉపాధ్యాయులలను, కవులను ముఖ్య అతిధులను కృష్ణమాచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## చారిటీస్ అభివృద్ధికి కృషి చేస్తాను


### ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు



**కాకినాడ (మనసులో మాట) నవంబరు 10:** ఎం.ఎస్.ఎన్ చారిటీస్ అభివృద్ధి కోసం ప్రతి విధంగానూ కృషి చేస్తాను. ఈ సంస్థ విద్య, సేవ, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలుస్తోంది అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు.సోమవారం ఎం.ఎస్.ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల లో 1986 బ్యాచ్ పూర్వ విద్యార్థి ఎస్. పాల్ అలెగ్జాండర్ మరియు సుజాత దంపతులు కంప్యూటర్లు, గ్రీన్ బోర్డులు, డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మహదాత మల్లాది సత్యం లింగం నాయకర్ సేవలు అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. అలాగే జగన్నాథపురం మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఎదగలన్నరు. ఈ సందర్భంగా అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు, పాఠశాల పూర్వ విద్యార్థి దాసరి మురళి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, పాఠశాల క్రీడామైదానాన్ని అభివృద్ధి చేయడంలో సహకరిస్తున్న వనమాడి వెంకటేశ్వరరావు గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎన్ చారిటీస్ ధర్మకర్తల మండలి సభ్యులు పి.దుర్గ ప్రసాద్, ఎన్.సత్య సాయి, ఎం.చిన్ని, పి.లక్ష్మి ప్రశన్న, ఎం.దుర్గాప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి. ఉషారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజశేఖర్, యాజమాన్య కమిటీ చైర్మన్ జి. సాయినంద్ కుమార్, వైస్ చైర్మన్ కె.లావణ్య, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరవరం గ్రామంలో నందీశ్వరుడు

### విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి (మనసులోమాట) నవంబర్ 10:** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్మించిన నందీశ్వరుడు విగ్రహం ఆవిష్కరణ అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నందీశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మరో విశిష్ట అతిథిగా కాకినాడ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హాజరయ్యారు.అనంతరం జరిగిన అన్నసంతర్పణలో తుమ్మలపల్లి రమేష్ పాల్గొని భక్తులకు అన్నవితరణ గావించారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ తోట గాంధీ,ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు వీరవరం జనసేన నాయకుడు మాదారపు వీరబాబు, జేజేలు గురువు ,మాదారపు సుబ్బారావు, మెడిబోయిన శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడుగు జయబాబు, మాదారపు గౌరీ శంకర్, పవర్ గణేష్,పులి వెంకట రంగారావ్, సుంకర రాజా, కూనపురెడ్డి గొల్లబాబు,గంధం ప్రభాకర్, ఎల్లపు దొరబాబు, చిక్కాల భగవాన్, దేగల విజయ్ కుమార్, మండపాక శివ,గోన శివ,అడబాల వీరబాబు, గోకేడ ప్రసాద్, మలేపల్లి రాజు, వంశి తదితరులు పాల్గొన్నారు

# పేదలకు వైద్య విద్య అందుబాటులో ఉంచాలి

## మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి - తొస్సిపూడిలో రచ్చబండ నిర్వహణ



**అనపర్తి (మనసులో మాట) నవంబరు 10:** నిరుపేదలకు వైద్య విద్యను అందుబాటులో వుంచే విధంగా చూడాలని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం, తొస్సిపూడి గ్రామంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ, కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే నిరుపేదలకు వైద్య విద్య, వైద్యం రెండూ అందని ద్రాక్షగా ఉండిపోతాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి సంతకాల సేకరణలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల వర ప్రసాద్ రెడ్డి (బుజ్జి) (బిక్కవోలు మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్), ద్వారంపూడి వీర వెంకట రామారెడ్డి (తంబి) (గ్రామ ఉప సర్పంచ్), నల్లమిల్లి త్రినాధ్ రెడ్డి (బాబి) (గ్రామ అధ్యక్షులు), కర్రి సుబ్బారెడ్డి, ద్వారంపూడి వెంకట సత్యనారాయణ రెడ్డి (అబ్బులు), తేతలి శేఖర రెడ్డి, కర్రి వరలక్ష్మి, గుబ్బల అన్నవరం (మాజీ సర్పంచ్), విస్సాకోటి సుబ్బారావు (మాజీ సర్పంచ్), పలివెల జార్జి, మల్లిడి జగ్గిరెడ్డి (మాజీ వీఆర్ఓ), తేతలి రామారెడ్డి (కొట్టు రాము), సి. హెచ్. చాణిక్య, మేడపాటి వెంకట కృష్ణా రెడ్డి, మేడపాటి ఆంజనేయ రెడ్డి, దాకమూర్తి అప్పన్న, పల్లి రాముడు, పల్లి రమణ తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కోనసీమలో కేంద్ర ప్రభుత్వ పంట నష్టాల బృందం పర్యటన

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 10:** నేడు కేంద్ర ప్రభుత్వ పంట నష్టాల అంచనా బృందం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్య టించి పంట నష్టాలను శాస్త్రీయంగా అంచనా వేస్తారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు అధికారు లతో కేంద్ర బృందం పర్య టన ఏర్పాట్ల పై సమీక్షిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట మండలంలో కేంద్ర బృందం పర్యటించనున్నదని కొత్త పేటలో జిల్లావ్యాప్తంగా పంట నష్టాలపై చిత్రీక రించిన ఛాయాచిత్రాలతో జరిగిన పంట నష్టాలు ప్రతిబింబించేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పంట నష్టం అంచనాలపై వీడియో క్లిప్పింగులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపొందిం చాలని అధికారులకు సూచించారు. జిల్లాలో తుఫాన్ మూలంగా సంభ వించిన పంట నష్టాల వివరాలను కేంద్ర బృంద సభ్యులకు వివరించాల్సి ఉంటుందన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు తుఫాన్ ప్రభావంతో జరిగిన ఖరీఫ్ పంట నష్టాలను, పౌరసర ఫరాల జిల్లా మేనేజర్ పి శ్రీనివాస్, తుఫాన్ కు ముందుకు టార్గెట్ అంచనాలు తుఫాను మూలంగా జరిగిన పంటనష్టాలపై డామేజీని మూలంగా తగ్గిన టార్గెట్ అంశాలను తెలియ జేయా లన్నారు. అదేవిధంగా రంగు మారిన ధాన్యం తేమ శాతాలను బృంద సభ్యు లకు తెలియజేయాలన్నారు. రహదారులు భవనాల, పంచాయతీరాజ్ శాఖలు రోడ్ల గురించి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న సీపీ డబ్ల్యూ స్కీమ్స్ ఓహెచ్ఎస్ ఆర్లు వివరాలను తెలియ జేయాలన్నారు. తుఫాన్ సంభవించినప్పుడు చేపట్టిన రిస్క్యూ ఆపరేషన్ తుఫాన్ అనంతరం చేప ట్టిన సహాయ పునరావాసఉపశమన కార్యక్రమాలను ప్రజాభిప్రాయాన్ని సంతృప్తి స్థాయిలను తెలియ జేసేందుకు లబ్ధిదారులను ఆహ్వా నించాలనిఅధికారులకు కలెక్టర్ సూచించారు. ఏపీ ఈపీడీ సీఎల్ వారు తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాల ను బృందానికి నివేదించా లన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్ఓ కే మాధవి ఆర్డిఓ పి శ్రీకర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్, ఇ ఏవీఎస్ రాజన్, పంచాయ తీరాజ్ ఎస్. ఇ పీ రామక్ర ష్ణారెడ్డి ఆర్ అండ్ బి ఎస్. ఇ బి రాము. ఏపీఈపీడీ సీఎల్ ఎస్.ఇ బి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు ప్రక్రియ సమగ్రంగా జరిగేలా చూడాలి



**యానాం (మనసులో మాట), నవంబరు 10:** యానాం నియోజకవర్గంలో ఓటర్ల నమోదు ప్రక్రియ సమగ్రంగా జరిగేలా చూడాలని పుదుచ్చేరి బిజెపి నేతలు కోరారు. సోమవారం యానాం లో పుదుచ్చేరి నామినేటెడ్ ఎమ్మెల్యే ఆర్ బి అశోక్ బాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పొహలేంది పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ యానాం శాఖ అధ్యక్షుడు కనకాల రాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలపరచే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పనిచేస్తున్నారన్నారు. ఆయన దూరదృష్టి దేశానికి మంచి భవిష్యత్తును తీసుకువస్తుందన్నారు. ఆయన నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఓటర్ల గణన కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతోందని, బీహార్ రాష్ట్రంలో విజయవంతంగా మొదటి దశ పూర్తి కాగా, ప్రస్తుతం రెండవ దశలో 12 రాష్ట్రాలలో ఈ కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఓటర్ ఎన్యూమరేషన్ ప్రాసెస్ యొక్క ప్రాధాన్యత, విధానం, ప్రతి బూత్ స్థాయిలో చేయాల్సిన చర్యలపై సవివరంగా బూత్ లెవెల్ ఏజెంట్స్ కు, కార్యకర్తలకు వివరణ ఇచ్చారు. ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించడం ప్రజాస్వామ్యానికి పునాది అన్నారు. ప్రతి బూత్ స్థాయిలో ఉన్న కార్యకర్తలు, ఏజెంట్లు సమగ్రంగా పనిచేసి, ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూడాలన్నారు. యానం పరిధిలోని మొత్తం 33 బూత్‌లలో, ప్రతి బూత్‌కు ఒక బూత్ ఏజెంట్‌ను నియమించి, వారి సహకారంతో ఓటర్ల వివరాలు సమగ్రంగా నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం కేవలం పార్టీ కార్యక్రమం కాకుండా, ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంపొందించే ఒక జాతీయ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మోర్చ ప్రెసిడెంట్స్ కార్యకర్తలు, ముఖ్యంగా బూత్ లెవెల్ ఏజెంట్లు విస్తృతంగా పాల్గొన్నారు. మండల జనరల్ సెక్రటరీ సబ్బితీ లోకేశ్వరరావు, చిక్కాల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగరంలో పారిశుద్ధ్య పనులు పరిశీలన



**కాకినాడ(మనసులో మాట), నవంబరు 10:** కాకినాడ నగరంలోని మహాలక్ష్మీనగర్, మేకల కబేళా, ముత్తానగర్ ప్రాంతాలలో పారిశుధ్య పనులను నగరపాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ కె.టి. సుధాకర్ సోమవారం విస్తృతంగా పరిశీలించారు. ఈ పర్యటన సందర్భంగా రోడ్లపై చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీలు నిండిపోవడం, మురికినీరు రోడ్లపైకి రావడం వంటి సమస్యలను గమనించి, సంబంధిత అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. త్రాగునీటి నాణ్యతను కూడా ఇంచార్జ్ కమిషనర్ పరిశీలించి, క్లోరిన్ శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అన్నమ్మగాటి సెంటర్ ప్రాంతంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి, అక్కడ అల్పాహారానికి విచ్చేసిన ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు చెత్తను రోడ్డు మీద వేయకుండా, పారిశుద్ధ్య కార్మికుల చేతిలోనే అందించాలని సూచించారు. నగర శుభ్రతలో ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి కార్పొరేషన్ కు సహకరించాలని ఆయన కోరారు. ఈ పరిశీలనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్, వాటర్ వర్క్స్ డి.ఇ. లక్ష్మీనారాయణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వై.ఎస్.ఆర్. రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో అర్జీలు పరిష్కారానికి చర్యలు

## ఇన్ చార్జీ కమీషనర్ కె.టి. సుధాకర్



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 10..** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులను కాకినాడ నగర పాలక సంస్థ ఇన్ చార్జీ కమీషనర్ కె.టి. సుధాకర్ ఆదేశించారు. ప్రతి సోమవారం శారదమ్మగుడి సమీపంలోని కార్పొరేషన్ కార్యాలయ సమావేశం హాల్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ సోమవారం కూడా యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా ఇన్ చార్జీ కమీషనర్ కేటి సుధాకర్ స్వయంగా అర్జీదారుల నుండి పలు ఫిర్యాదులను స్వీకరించారు. టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజినీరింగ్ వంటి విభాగాలకు సంబంధించిన సమస్యల పై ప్రజలు అర్జీలను కమిషనర్ కు అందజేశారు. ఆయా విభాగాధికారులకు అర్జీలను కమిషనర్ పంపించి వాటిని తక్షణమే పరిష్కరించాలంటూ ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఇన్ చార్జీ కమీషనర్ సుధాకర్ మాట్లాడుతూ, "ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు నిర్వహించిన 'డయల్ యువర్ కమీషనర్' కార్యక్రమంలో మొత్తం 7 మంది ప్రజలు ఫోన్ ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ కె. శ్రీనివాస్, ఎస్.ఇ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వీచరణ్, డిసిపి కృష్ణారావు, టిపిఆర్వో శైలాజ, మేనేజర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.



కొడవలి గ్రామంలో హృదయ విదారక ఘటన

# కుక్క కాటుకు 3 ఏళ్ళ బాలుడు మృతి

## అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తుల ఆవేదన

**గొల్లప్రోలు( మనసులో మాట) నవంబరు10 :** గొల్లప్రోలు మండలపరిధి కొడవలి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన 3 ఏళ్ల బాలుడు కుక్క కాటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. బంధువులు తెలిపిన వివరాల్లోకి వెళితే... కొడవలి గ్రామానికి చెందిన కొలిపే నాగేశ్వరరావు, రత్నం దంపతుల కుమారుడు వయస్సు 3 సంవత్సరాలు గల భరత్ సుమారు నెల రోజుల క్రితం గ్రామంలో తిరుగుతున్న వీధి కుక్క కరిచిందని, ఈ ఘటన తరువాత బాలుడిని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అవసరమైన నాలుగు డోసుల యాంటీ రేబీస్ ఇంజక్షన్లు వేశారని తెలిపారు. కొంతకాలం సవ్యంగా ఉన్న బాలుడు ఆరోగ్య పరిస్థితి ఆదివారం రాత్రి నుంచి బాలుడు ఆరోగ్య పరిస్థితి నీరసంగా ఉండటంవల్ల పరిస్థితి విషమించడంతో తల్లిదండ్రులు బాలుడిని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగానే రాత్రి 12.30 గంటల సమయంలో బాలుడు మృతిచెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది. చిన్నారి మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా వీధి కుక్కలపై నియంత్రణ చర్యలు, చేపట్టాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. గ్రామంలో శిశువు ప్రాణం కోల్పోవడంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది. స్థానికులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుందని. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కుక్కల నియంత్రణ చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను కోరారు.

## మూఢ నమ్మకాలను నిరోధించడంలో

# మెజీషియన్ల పాత్ర కీలకం

- డాక్టర్ ఎస్. మనోహరరావు
- ఘనంగా 41వ ఇంద్రజాల మహోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** మూఢ నమ్మకాలు నిరోధించడంలో మెజీషియన్ల పాత్ర కీలకమని ప్రముఖ మెజీషియన్, డాక్టర్ ఎస్ మనోహరరావు ( స్టిక్ మనోహర్ ) చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 41వ ఇంద్రజాల మహోత్సవం అన్నమయ్య జిల్లా రాజంపేట వజ్రం ఫంక్షన్ హాల్ లో 'మాయాలోకం- 2025' పేరుతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిక్ రంగ అభివృద్ధికి కృషి చేయడంతోపాటు తన ప్రదర్శనల ద్వారా దేశ విదేశాలలో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా సామాజిక చైతన్యానికి పాటుపడుతున్న స్టిక్ మనోహరరావును ఘనంగా శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా మనోహర రావు మాట్లాడుతూ మూఢ నమ్మకాలను నిర్మూలించే కార్యక్రమాన్ని మెజీషియన్లు తమ భుజస్కందాలపై వేసుకుని పట్టణ ప్రాంతాలలోనే కాకుండా పల్లెల్లో ఉన్న ప్రజలను కూడా చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెజీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జేవీఆర్, సెక్రటరీ డాక్టర్ ఆర్యల్, ఫెస్టివల్ కన్వీనర్ యూపీ రాయుడు, కడప మెజీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పీ బయ్యపురెడ్డి, అధ్యక్షుడు కే విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం నగరానికి చెందిన న్యాయవాదులు, మెజీషియన్లు, ప్రముఖులు డాక్టర్ ఎస్ మనోహర రావును అభినందించారు.



# రంగవల్లి నగర్ కు మౌలిక వసతులు కల్పించాలి

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 10..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ పరిధి రంగవల్లి నగర్ కు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు రంగవల్లి నగర్ లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ఈ రంగవల్లి నగర్ భూమి సాధించడం కోసం ఎన్నో పోరాటాలు,గొడవలు, కొట్లాటలు, కేసులు, నిర్బంధాలు ఎదుర్కొని పేద ప్రజలకు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి మైనార్టీ) లకు ఇళ్ల స్థలాలుగా పంచిపెట్టామని ఆయన తెలిపారు. అప్పటినుంచి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు చుట్టూ ఈ రంగవల్లి నగర్ కు మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రాలు అందిస్తూనే ఉన్నాం. కానీ ఎన్ని ప్రభుత్వాలు మారినా,ఎంత మంది రాజకీయ నాయకులు వచ్చిన ఈ రంగవల్లి నగర్ కు కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఇక్కడ సుమారు 300 కుటుంబాలు కాపురాలు ఉంటున్నారు. ఆ కుటుంబాల్లో చిన్న చిన్న పిల్లలు కూడా ఉన్నారు. ఆ పిల్లలకు ఒక అంగన్వాడి స్కూలు నిర్మించాలని అలాగే బడి ఈడు పిల్లలు చాలామంది ఉన్నారని, ఆ పిల్లలు హైవే మీదుగా నడుచుకుంటూ స్కూళ్లకు దూరంగా వెళ్ళవలసి వస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవ తీసుకొని ఈ రంగవల్లి నగర్ పై దృష్టి సారించి, అంగన్వాడి స్కూలు, మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, సత్తిబాబు, సూరిబాబు, దేవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలను

# ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ...

- బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులో కోటి సంతకాల సేకరణ
- నేటి నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 10:** వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ యువజన విభాగం రాజమండ్రి సిటీ అధ్యక్షుడు బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో సోమవారం మెయిన్ రోడ్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ అధినేత,వమాజీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమహేంద్రవరం సిటీ అధ్యక్షుడు మార్గాని భరత్ రామ్ ఆశీస్సులతో ఈ సంతకాల సేకరణ నిర్వహించారు. పెద్ద మసీదు సెంటర్ నుంచి ప్రారంభమైన సంతకాల సేకరణలో వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. బిల్డర్ చిన్న ప్రతి దుకాణానికి వెళ్ళి వ్యాపారులను కలిసి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా బిల్డర్ చిన్న, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి రొక్కం త్రినాధ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరమవుతుందని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ అధీనంలో కొనసాగాలని వారు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ నేడు (మంగళవారం) నిర్వహించే నిరసన ర్యాలీలో ప్రజలంతా పాల్గొనాలని బిల్డర్ చిన్న, రొక్కం త్రినాధ్ కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బూర కనకలింగేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ నాయకుడు ఉండ్రాజవరపు సూర్య, కార్యదర్శి రొక్కం వంశీ, శ్రీను, టీ విజయ్, టీ శివ, టీ అశోక్, దువ్వాడ గౌరీ శంకర్, కటకం చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న జగ్గంపేట యూనిట్ ఎన్జీజీ ఎన్నికలు



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 10..** ఈనెల 14వ తేదీన ఏపీ ఎన్జీవో జగ్గంపేట యూనిట్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గంపేట యూనిట్ అధ్యక్షుడు వివి.కృష్ణ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట, కిర్లంపూడి గండేపల్లి మండలాల ఉద్యోగులకు యూనిట్ నందు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈనెల 10వ తేదీ వరకు ఓటర్ నమోదు జరుగుతుందన్నారు. 14వ తేదీన నామినేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు. 27వ తేదీన ఎలక్షన్ జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క ఎలక్షన్లో ఏపీ ఎన్జీవో జగ్గంపేట యూనిట్ కు అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ యొక్క ఎలక్షన్ కు ఉద్యోగులంతా పెద్ద ఎత్తున విధిగా హాజరు కావాలని వి.వి.కృష్ణ కోరారు.



**గమనిక**

LC-431 ఉప్పాడ రైల్వే గేటు
మరామత్తు నిమిత్తము
తేది. 11-11-2025 ఉదయం: 07.00
నుండి తేది.15-11- 2025
సాయంత్రం: 05.00గం. వరకు
మూసియేయబడును

## ఉప్పాడ రైల్వే గేటు మూసివేత

**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 10..** పట్టణంలోని ఉప్పాడ రైల్వే గేటును మరమ్మత్తులు నిమిత్తం ఈనెల 11 వ తేదీ మంగళవారం ఉదయం ఏడు గంటల నుండి 15 వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు మూసివేయనున్నట్లు పిఠాపురం రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

దీని కారణంగా ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోతాయి. వాహనదారులు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి ప్రత్నామయ మార్గాలను ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. మరమ్మత్తులు పనులు పూర్తయిన తర్వాత తిరిగి యధావిధిగా గేటును తెలుస్తామని వారు తెలియజేశారు. ప్రజలు సహకరించి ప్రత్నామయ మార్గాల ద్వారా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.

## సీ.ఎం సహాయనిధి పేదలకు పెద్ద భరోసాలి

### రాష్ట్ర తెలుగు యువత నేత పృథ్వీరాజ్



**ఐ. పోలవరం, (మనసులో మాట) నవంబర్ 10..** సీఎం సహాయనిధి పేద ప్రజలకు పెద్ద భరోసా వంటిదని రాష్ట్ర తెలుగు యువత సీనియర్ నేత దాట్ల పృథ్వీరాజ్ అన్నారు. ఆదివారం మురమలలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు క్యాంపు కార్యాలయంలో ఆయన సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన లక్షా అరవై మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడైన పొత్తూరి రాజుకు చెక్కును రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి సమక్షంలో పృథ్వీరాజ్ అందజేశారు. సీ.ఎం చంద్రబాబు హయాంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు హయాంలో నియోజకవర్గంలో అనేకమంది ఆర్థికంగా స్తోమత లేని వారికి సీ.ఎం సహాయ నిధి నుండి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే బుచ్చిబాబు దేనని ఆయన పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో ముమ్మిడివరం నియోజకవర్గానికి సీఎం సహాయనిధి నిధులు కేటాయించడం అభినందనీయమని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి ప్రశంసించారు. నిరుపేద వర్గాల వారికి అనారోగ్యంతో బాధపడుతున్న అనేకమంది అభాగ్యులకు సీ.ఎం సహాయనిధి నిధులు ఎంతో అండగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మురమలలో మెంథా తుఫాన్ బారినపడి నష్టపోయిన అనేకమంది బాధితులకు పృథ్వీరాజ్ చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు, బియ్యం, బంగాళదుంపలు , ఆయిల్ ప్యాకెట్లు అందజేశారు. వీఆర్వో మనీ నరసింహమూర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి పంత గడ రవిరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా రుద్రయాగ మహోత్సవాలు



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 10:** మండల పరిధిలోని పిల్లంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామివారి ఆలయంలో రుద్రయాగ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల నాలుగవ రోజైన సోమవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. వేదపండితులు బాదంపూడి ప్రసాద్శర్మ బ్రహ్మత్వంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యం, మండపారాధన, శ్రీ రుద్రాభిషేకం. కలశస్థాపన, రుద్రపారాయణం, సూర్యనమస్కారాలు, లక్షబిల్వార్చన, రుద్రహోమం, శివ పరివార దేవతా హోమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### ఏళ్ల తరబడి బ్యాంకు లావాదేవీలు జరగని

# సొమ్ము తిరిగి ఇచ్చేందుకు చర్యలు



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 10:** వివిధ బ్యాంకులలో లావా దేవీలు జరగని బ్యాంక్ ఖాతాలోని సొమ్మును తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ మీ డబ్బు మీ హక్కు నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రికను బ్యాంక్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 ఏళ్ళు అంతకు మించి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో సొమ్మును బ్యాంకులు తిరిగి ఇచ్చే యడం జరుగుతుందని, మీ డబ్బు మీ హక్కు నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరిచి పోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించిందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచు వల్ ఫండ్లు, బీమా పాలసీ లు, ఇతర ఆర్థిక సాధనాల లో పెట్టుబ డులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, కొన్ని సందర్భాల్లోఈ ఆస్తులు లబ్దిదారులకు చేరకపోవడానికి లోపం వంటి కారణాలు ఉన్నా యన్నారు. “మీ డబ్బు-మీ హక్కు” ప్రచార కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఖాతాదారుల మరణం చిరు నామా మార్పు లేదా నామిని వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయన్నారు. మీ డబ్బు-మీ హక్కు” ప్రచార కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లైమ్ చేయని నిధులను గుర్తించి సరైన పత్రాలు సమర్పించడం ద్వారా సులభంగా క్లైమ్ చేసుకోవడానికి ఆర్బీఐ అవకాశం కల్పిస్తోందని ఆయన తెలిపారు. ఆర్బీఐ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ విధంగా కోనసీమ జిల్లాలో 4,70,690 బ్యాంకు ఖాతాలలో రూ 82.66 కోట్లు ఉన్నాయని, వీటిలో వ్యక్తిగత ఖాతాలు 4,58, 644 లు ఉండగా వీరి ఖాతాలలో రూ 66.27 కోట్లు ఉన్నాయని, సంస్థాపరమైన 6984 ఖాతాలు ఉండగా వీరి బ్యాంకు ఖాతా లలో రూ. 12.26 కోట్లు ఉండగా,, ప్రభుత్వ రంగం లో 5,062 బ్యాంకు ఖాతాలలో రూ 4.13 కోట్లు ఉన్నాయని తెలిపారు . వీటికి సంబం ధించిన వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు సరైన ధ్రువపత్రాలతో ఈకేవైసీ పూర్తి చేసి, తమ సొమ్మును తిరిగి పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి కేశవ వర్మ. ఇతర బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

### రాణా సెంటర్ ఇరుకు వంతెన స్థానంలో

# నూతన బ్రిడ్జి నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ కు బిజెపి నాయకులు వినతి పత్రం



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 10 :** ఏజెన్సీ ముఖద్వారం మండల కేంద్రమైన గోకవరం రాణా సెంటర్ ఇరుకు వంతెన స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మించాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కు బిజెపి నాయకులు వినతి పత్రం ఇచ్చారు. గోకవరం రంపచోడవరం కు అనుసంధానంగా ఉన్న బ్రిటిష్ వారి పాలనలో నిర్మాణమైన ఇరుకు వంతెన శిథిలావస్థకు చేరుకుని, రవాణా వ్యవస్థకు అవరోధముగా ఉందని, దానివల్ల ప్రతిరోజు గోకవరంలో ట్రాఫిక్ జామ్ అవుతుందని వందలాదిమంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని సత్వరమే నూతన బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టే ప్రయాణికుల కష్టాలు తొలగించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కి గోకవరం మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బిజెపి నాయకులు తామరల రాంబాబు, మామిడి అయ్యప్ప తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు. గోకవరం ప్రజల చిరకాల స్వప్నమైన నూతన బ్రిడ్జి నిర్మాణము చేపట్టి గ్రామ ప్రజల ప్రధానమైనటువంటి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు, గోకవరం తహసిల్దార్ పినిశెట్టి రామకృష్ణకు, ఎంపీడీవో గోవిందు కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించారని కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# మురమళ్ళ ఆలయంలో భక్తుల రద్దీ

### భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లు





**ఐ. పోలవరం,( మనసులో మాట) నవంబర్ 10..** కోనసీమ కైలాసం ఒకప్పటి మునిమండలి నేటి మురమళ్ళ దివ్య క్షేత్రానికి మూడవకార్తీక మాసం సోమవారం కావడంతో భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు. వీరేశ్వర మహం భజే అంటూ శివనామస్వామి తో తంమైత్యం చెందారు. పాహి వీరేశ్వర.... పాహిమాం పాహిమాం అంటూ నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మహిమాన్వితుడైన మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించు కు న్నారు. ఆలయంలో ప్రత్యేక ప్రథమాభిషేకాలు లఘున్యాస పూర్వక అభిషేకాలు పూజలు జరుపుకున్నారు. ఉభయ రాష్ట్రాల నుండే గాక ఇతర రాష్ట్రాల నుండి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు భక్తితో ఆలయానికి విచ్చేసారు. సోమవారం తెల్లవారుజాము నుండి పుష్కర ఘాట్లో గౌతమి నది లో పుణ్య స్నానాలు ఆచరించి పంచామృతాభిషేకం లో పాల్గొన్నారు. సుమారు 12 వేలకు పైగా స్వామి వారిని దర్శించుకొంన్నట్లు అంచనా. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లు, మంచి నీరు, మెడికల్ క్యాంప్, ఉచిత ప్రసాద వితరణ చేశారు. స్థానిక క్షత్రియ సేవ సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. 108 ప్రదక్షిణ లు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దీపాలు వెలిగించి కార్తీక దామోదరుణ్ణి ఆరాధించారు. ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ, సూపర్డినేట్ కటారి శ్రీనివాసరాజు, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వస్తి వాచకులు నాగాభట్ల రవి ప్రసాద్ శర్మ, కళ్యాణబ్రహ్మ నాగభట్ల రమేష్, ఆలయ అర్చకులు ఎనమంద్ర సుబ్బారావు, తేజ, పేటేటి శ్యామల కుమార్, పురోహితులు శ్రీరామ్ పొదిలి భాస్కర శాస్త్రి కిశోర్, ఆలయ గణపాటి గంటి సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణ మధ్యసాయంత్రం ఆకాశ దీపాన్ని వెలిగించారు. కన్నుల వైకుంఠంగా మురమళ్ళ శైవ క్షేత్రం దేదీప్యమానంగా వెలిగింది.

### క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో కార్తీకమాసం భక్తులకు

# భారీ అన్నదానం



**ఐ .పోలవరం,( మనసులో మాట) నవంబర్ 10..** మురమళ్ళ క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసే భక్తులకు భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. మూడో కార్తిక సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానానికి హాజరయ్యారు. కాలే వారి సౌజన్యంతో నిర్మించిన మురమళ్ళ శ్రీ వీరేశ్వర సూర్య బలిజి నిత్య అన్నదాన సత్రంలో క్షత్రియ పరిషత్, శ్రీ వీరేశ్వర రాజసౌద ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. అన్నదానాన్ని తొలత మురమళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు సత్యసాయి భక్తులు ప్రారంభించారు. కార్యక్రమంలో క్షత్రియ పరిషత్, యువ పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆలయ ఈవో వేముల సత్యనారాయణ సూపర్డెంట్ కటారి శ్రీనివాసరాజు ఆలయ సిబ్బంది పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సంతృప్తిగా భోజన సదుపాయం ప్రసాద వితరణ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసినందుకు క్షత్రియ పరిషత్ ప్రముఖులకు యువకు క్షత్రియ పరిషత్ ప్రతినిధులకు ఆలయ అధికారి సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



### రామవరం, రాజుపాలెం రోడ్డుకు

# మోక్షం కల్పించండి

### ఎంపీ కు వినతి పత్రం అందజేసిన జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు



**జగ్గంపేట (మనసులో మాట) నవంబర్ 10..** రాజుపాలెం నుండి రామవరం వరకు దాదాపు 20 గ్రామాల కనెక్టివిటీ ఉన్నటువంటి ఆర్ అండ్ బి రోడ్డు చెరువులను తలపిస్తూ అద్వానంగా ఉంది. గత వైసిపి ప్రభుత్వం మొదలెట్టి నేటికీ నాలుగు సంవత్సరాలు పూర్తయిన ఎక్కడ పనులు అక్కడే ఉండడంతో ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు కాలేజ్ స్టూడెంట్స్, ఇదే రోడ్డుపై ఆధారపడ్డ ఆయా గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అద్వానంగా ఉన్న రోడ్ ప్రస్తుత దుస్థితి ని వీడియో,ఫొటోస్ తో సహా చూపించి సమస్య తీవ్రతను వివరించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దృష్టికి తెలియజేసీ పనులు త్వరితగిన పూర్తి చేయాలని కాకినాడ ఏం.పి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ను ఆయా గ్రామ జనసేన పార్టీ నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉలిసి అయిరాజ్,జగ్గంపేట మండల జనసేన యువత అధ్యక్షుడు మొగిలి గంగాధర్, తామరాడ ఎంపీటీసీ సభ్యుడు గోకాడ రాజా, పుష్కర డిసి, జనసేన కిర్లంపూడి మండల ఉపాధ్యక్షుడు కాకిలేటి బాబ్జి, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు దేగల విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడుగు జయబాబు, వీరవరం గ్రామ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మలిశెట్టి గణేష్ బూరుగుపూడి గోనేడ గ్రామ జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాస్,జోకా విజయ్, గండి విజయ్, కొమ్మిరెడ్డి చక్రధర్, నాతిపము ఏసు తదితర ముఖ్య జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క హిందువు ఆర్.ఎస్.ఎస్ లో చేరాలి



**ఐ .పోలవరం (మనసులో మాట) నవంబర్ 10..** వేదాలకు పుట్టినిల్లు అయిన ఉభయగోదావరి జిల్లాల్లో సమాజంలో హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరూ రాష్ట్రీయ స్వయం సేవక్ లో చేరి హిందూ తత్వాన్ని హిందూ ధర్మాన్ని క్రమశిక్షణతో పాటించాలని రాష్ట్రీయ స్వయంసేవ జిల్లా సంఘ సహ చాలాక్ పిలుపునిచ్చారు . మురమళ్ళ ఆర్ఎస్ఎస్ఆధ్వర్యంలో ఈనెల 14 వ తేదీన అర్చక, పురోహిత, వేదపండితుల కు మురమళ్లలో జరగబోయే సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ జిల్లా సహ సంఘ చాలక్ కోరారు. ఆదివారం మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయం లో అర్చక, పురోహిత, వేదపండితుల తో జరగబోయే సమావేశం గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందు ధర్మ పరిరక్షణకు అర్చక, పురోహిత, వేదపండితులు మూల స్థంభాలన్నారు. హైదవ ధర్మ పరిరక్షణ కు రాబోయే కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నిర్ణయాల గురించి జాగృతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ సహ ప్రాంత ప్రచారక్ విశాఖపట్నం నుండి జనార్ధన్ విచ్చేస్తారని ప్రతి ఒక్క అర్చక, పురోహిత, వేదపండితులు విధిగా హాజరుకావలని కోరారు. కార్యక్రమంలో ముమ్మిడివరం ఖండ సంఘ సంచాలక్ పెన్మత్స గోపాలకృష్ణ రాజు, విభాగ ప్రచారక్ శ్రీ సోము, జిల్లా కార్య వాహ శ్రీ శ్రీ అడపా రమణ, విభాగ సంపర్క ప్రముక్ బులుసు జగదీష్, జిల్లా గ్రామ వికాస్ ప్రముఖ్, శ్రీ సలాది శ్రీనివాసరావు, సమరసత సేవ ఫౌండేషన్ కన్వీనర్, వ్యవస్థ ప్రముఖ్ ఏలూరు రాంబాబు, పురోహితులు నాగాభట్ల రవి శర్మ, అర్చకులు ఉండి షణ్ముఖ దత్తు శర్మ, వేదపండితులు గంటి సుబ్రమణ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలలో శ్రీరామ్ విద్యార్థులు ప్రతిభ

### మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేత



**గొల్లప్రోలు (మనసులో మాట), నవంబరు 10:** గొల్లప్రోలు పట్టణంలోని స్థానిక శ్రీరామ్ విద్యానికేతన్ విద్యార్థులు తమ క్రీడా ప్రతిభతో మరోసారి ప్రావీణ్యం చాటారు. ఆదివారం పిఠాపురం ఆర్.ఆర్.బి. హెచ్.ఆర్. కళాశాల పరిధిలో నిర్వహించిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలలో శ్రీరామ్ విద్యానికేతన్ విద్యార్థులు పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి పాఠశాలకు గౌరవం తెచ్చారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్ పాఠశాలను సందర్శించి విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా విజేత విద్యార్థులను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నం దేవర కృష్ణ, డైరెక్టర్ నాని, ప్రిన్సిపల్ రాజారావు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో..

**- కంబాల ఆధ్వర్యంలో అంగరంగ, వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ**


**- అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు, గురు స్వాములు**





**గోకవరం (మనసులో మాట), నవంబర్ 10 :** గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణం స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పద్మావతి దేవి దంపతుల ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో భారీ మండపం, మీరమెట్లు కొలిపే విద్యుత్ కాంతులు, బానసంచా కాల్పులతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, కనుల పండుగగా జరిగింది. డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కుమార్ గురు స్వామి సమక్షంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి గోకవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, గురుస్వాములు తరలివచ్చారు. తొలిత కంబాల శ్రీనివాసరావు అయ్యప్ప స్వామి, వినాయక విగ్రహాలను తలపై పెద్దుకొని ఊరేగింపుగా పూజ మండపం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం గురు స్వాములను కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి సత్కరించారు. కంబాల శ్రీనివాసరావు దంపతులు, ప్రసాద్ దంపతులు విఘ్నేశ్వర స్వామి పూజ కార్యక్రమం నిర్వహించి, పడిపూజను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పడిపూజ కార్యక్రమం ఈ ఏడాది ఎంతో వైభవంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మన ఆచారాలను పాటిస్తూ, సంస్కృతి, సాంప్రదాయాలను పరి రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, మహిళలు, గ్రామస్తులు, యువత, సేవకులు తదితరులు పాల్గొన్నారు

# బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 10:** గత 25 ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న రోడ్డు నిర్మాణం కోసం నాబార్డ్ నుండి రూ .65 లక్షల నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు ఆ గ్రామస్తులు నీరాజనం పట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నల్లచెరువు గ్రామపంచాయతీ పరిధిలో నల్ల చెరువు నుండి పంద్యాల చెరువు వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం కోసం సోమవారం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభించి ప్రజల వినియోగానికి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఈ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించడానికి అధికారులతో పలుమార్లు మాట్లాడి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, ఈ రోడ్డు నిర్మాణం జరిగితే గ్రామస్తుల వినియోగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను అడుగగా ప్రస్తుతం డ్రైనేజీ కావలసిన గ్రామస్తులు మీరంతా ఏకమై డ్రైనేజీ నిర్మాణాని కి అడ్డంకులు సరిచేస్తే డ్రైనేజీ నిర్మాణం సజీవుగా జరుగుతుందని దీని కోసం మీరంతా కలిసి రావాలని ఎమ్మెల్యే వారికిసూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాబార్డు జెఈ,గుత్తేదారుడు పాల్గొన్నారు.

# గ్రామీణ స్వయం ఉపాధి, శిక్షణ కేంద్రం ప్రారంభం



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 10:** గ్రామీణ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి, శిక్షణా అంశాలపై దృష్టి పెట్టడం ద్వారా భవిష్యత్తులో విజయవంతమైన వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం అచ్చంపేట జంక్షన్ వద్ద యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామీణ స్వయం ఉపాధి, శిక్షణా సంస్థను సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. యూనియన్ బ్యాంకు ప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. వివిధ అంశాలపై శిక్షణ పొందేందుకు వచ్చిన మహిళలతో జిల్లా కలెక్టర్ ముచ్చటించి, వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. గ్రామీణ నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇచ్చే లక్ష్యంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి, శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ సంస్థ ఏర్పాటు చేయడంలో ప్రాంతీయ యూనియన్ బ్యాంకు కార్యాలయం చేసిన కృషిని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. గ్రామీణ నిరుద్యోగ యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో విజయవంతమైన వ్యవస్థాపకులుగా మారేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ స్వయం ఉపాధి, శిక్షణా కార్యక్రమంలో 19 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయసు కలిగిన గ్రామీణ స్త్రీ, పురుషులకు బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, జ్యూట్ బ్యాగ్ తయారీ, మగ్గం పనులు, సీసీటీవీ కెమెరాల అమర్చడం, రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండిషన్ రిపేర్, హౌస్ వైరింగ్, మొబైల్ రిపేరింగ్, హౌస్ ఆయా వంటి అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి 2 సంవత్సరాల వరకు యూనియన్ బ్యాంకు రుణాల మంజూరులో సహాయం చేస్తుందన్నార. గ్రామీణ నిరుద్యోగ యువత అందరూ ఈ స్వయం ఉపాధి, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం నాబార్డ్ విజయవాడ ప్రాంతీయ కార్యాలయం స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమానికి మంజూరు చేసిన రూ. 4.35 లక్షల గ్రాంట్ మంజూరు లేఖను నాబార్డు డీసీఎం వైఎస్. సోమినాయుడు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ బీజీఆర్. నాయుడు, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి సీహెచ్ఎస్వీ. ప్రసాద్, రీజినల్ కార్యాలయ చీఫ్ మేనేజర్లు ఎస్.రవి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

# జీవో ఉపసంహరించుకోవాలి

**- కూటమి ప్రభుత్వంపై వంగా గీతా విశ్వనాథ్ తీవ్ర ఆగ్రహం**

**- పేదల వైద్య విద్యకు అన్యాయం చేస్తే ఊరుకోం వంగా గీత**

**- మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ**



**పిఠాపురం,(మనసులో మాట) నవంబరు. 10..** కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేసేందుకు జారీ చేసిన ఉత్తర్వలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వై ఎస్ ఆర్ సి పి పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్త వంగా గీతా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. వైయస్సార్ సిపి అధిష్టానం పిలుపుమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే 'ప్రజా ఉద్యమం' పోస్టర్లను ఆవిష్కరించారు. పిఠాపురం పట్టణంలోని 12వ వార్డు పల్లపు వీధి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమంలో వంగా గీత, పిఠాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ శ్రేణులు చేతుల మీదుగా ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వంగా గీత మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 66 సంవత్సరాల పాటు కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా కట్టబెట్టేందుకు చంద్రబాబు సర్కారు ప్రయత్నిస్తుంద న్నారు. ప్రజల యొక్క మద్దతుతో ఈ నిర్ణయాన్ని నిరోధించనున్నట్లు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం మెడికల్ కళాశాలల నిర్మాణ పనులు ప్రభుత్వమే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

**పేదల వైద్య విద్యను దూరం చేస్తున్నారు**

వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో పేదలకు నాణ్యమైన వైద్యం, వైద్య విద్యను అందించాలని లక్ష్యంతో 17 మెడికల్ కళాశాలలను నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఆమె గుర్తు చేశారు వీటిలో చాలా వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని, మరికొన్ని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ వైద్య విద్యను దూరం చేసే కుట్ర చేస్తుందని ఆమె ఆరోపించారు.

**ఈనెల 12వ తేదీన ప్రజా ఉద్యమం పేరిట నియోజకవర్గ మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం..** కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేసేందుకు పన్నుతున్న కుట్రలను తిప్పుకొట్టేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో భారీ నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. నవంబర్ 12వ తేదీన నియోజకవర్గాల వారీగా ప్రజా ఉద్యమం పేరిట నిరసన కార్యక్రమాలు జరుగుతాయని వైసీపీ శ్రేణులంతా హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ వైసీపీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా కార్తీక దీపారాధన మహోత్సవం - ఆలయ ప్రాంగణం

# సందడిగా మారింది

**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 10..** 50వ కార్తీక దీపారాదన మహోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కుయ్యేరు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పలు సంస్కృతి కార్యక్రమాలు తో పాటు ఆలయ ప్రాంగణమంతా ఆధునిక విద్యుత్ దీపాలతో కూడిన లైట్లను అమర్చరు. కార్తీక మాసం ప్రారంభం నుండి భక్తి, ఆరాధన, ఆధ్యాత్మికతతో నిండిపోయిన వాతావరణం చివరగా దీపారాధన మహోత్సవంతో ఉత్సవమయంగా మారింది. సోమవారం ఆలయంలో నిర్వహించిన కార్తీక దీపారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణం విద్యుత్ వెలుగులతో మెరిసిపోగా, వేలాది భక్తులు హాజరై భగవంతుని దర్శించి, దీపాలు వెలిగించి పుణ్యప్రాప్తి పొందారు. సాయంత్రం సూర్యాస్తమయ సమయానికి ప్రధాన అర్చకులు వేదమంత్రాల నాదంతో మహాదీపారాధన నిర్వహించారు. దీపాల కాంతి ఆ ప్రాంగణాన్ని స్వర్ణప్రభతో నింపింది. ప్రతి మూలలో భక్తుల జపమాలలు, హరినామ స్మరణ, వేదగోషలు ప్రతిధ్వనించాయి. మహోత్సవం సందర్భంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. చిన్నారుల భజన సమూహం ప్రదర్శించిన "దీపం వెలిగిద్దాం - ధర్మ మార్గం చూపుదాం" అని జై జై లు పలికారు. ఆలయ పరిసరాలు విద్యుత్ వెలుగులతో అలంకరించబడి, పుష్పాలతో, తోరణాలతో ముస్తాబయ్యాయి. భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడగా, వందలాది మంది పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# భక్తులతో కిక్కిరిసిన శైవ క్షేత్రాలు



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 10..** కార్తీక మాసం ప్రారంభమైనప్పటి నుంచి గ్రామీణ ప్రాంతాల్లో భక్తి జ్వాలలు మరింతగా రగిలాయి. శివారాధనకు ప్రసిద్ధిగాంచిన కోలంక, పెనుమళ్ళ, కాజులూరు, గొల్లపాలెం, అయితపూడి వంటి శైవ క్షేత్రాలు మూడవ సోమవారం భక్తులతో కిక్కిరిశాయి. కార్తీక సోమవారాలు, త్రయోదశి, పౌర్ణమి రోజుల్లో భక్తులు నదుల్లో స్నానాలు చేసి, దీపారాధనలో పాల్గొంటూ భగవంతుని కటాక్షం పొందేందుకు పోటెత్తారు. ఆలయంలో ఉదయం నుంచే ఘంటానాదాలు, రుద్రాభిషేకాలు, లింగార్చనలు ఘనంగా జరిగాయి. వేదమంత్రాలు, హరహర మహాదేవ శబ్దాలతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది. మహిళలు పాలు, నీరు, తేనె, గంధం, బిల్వదళాలతో శివలింగాన్ని అభిషేకించి, దీపాలు వెలిగించి భక్తితో నమస్కరించారు. కోలంకలోని , పెనుమళ్ళ సోమేశ్వర స్వామి ఆలయాలు, కాజులూరు, గొల్లపాలెం , , అయితపూడి ఆలయాలు వద్ద భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. ఆలయ పరిసరాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడి, రంగోలీలు, పుష్పాలతో ముస్తాబయ్యాయి. సాయంత్రం దీపారాధన సమయానికి ప్రతి ఆలయం స్వర్ణ కాంతుల తళుకులతో మెరిసింది. గ్రామాల యువతులు, చిన్నారులు పాల్గొన్న సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. భజన బృందాలు, హరినామసంకీర్తనలతో భక్తి పరవశం నెలకొంది. స్థానిక దేవస్థాన కమిటీలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి ఆనందభరితులయ్యారు. వృద్ధులు, యువతులు, చిన్నారులు సమానంగా పాల్గొని ఆధ్యాత్మికత, సామూహిక ఐక్యతకు ముద్ర వేశారు. కార్తీక మాసం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తి, వెలుగు, వైభవాలతో నిండిపోతూ ఆ ప్రాంతాల సాంస్కృతిక జీవనానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.



# పవిత్ర కార్తీక దీప దానం, సకలపాపహరణం



**పిఠాపురం,( మనసులో మాట) నవంబరు 10..** పవిత్ర కార్తీక మాసంలో భాగంగా మూడవ సోమవారాన్ని పురస్కరించుకుని పిఠాపురం పాదయాక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు తెల్లవారుజాము నుంచే పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. పుణ్యస్నానాలు అనంతరం మహిళా భక్తులు అరటి దొప్పల లో దీపాలను వెలిగించి పుష్కరిణిలో వదులుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్వదినాన్ని పురస్కరిం చుకుని ఉసిరి దీపాలను దానం చేసి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని శివలింగాలకు భక్తులు స్వయంగా అభిషేకాలు నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మారు మ్రోగింది. కార్తీక మాసంలో శివారాధనకు విశేషమైన ప్రాధాన్యత ఉండటంతో పాదగయ క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది.

## డిసెంబరు 6, 7 తేదీలలో

# సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర మహా సభలు



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 10..** కార్పొరేట్ ,మతతత్వ, మనువాద శక్తులను ప్రతిఘటిద్దాం, సమానత్వం,సౌభ్రాతృత్వం,ప్రజాస్వామ్యం వర్ధిల్లే ఆంధ్రప్రదేశ్ ను నిర్మిద్దాం. అంటూ 2025 డిశంబర్ 6,7 తేదీలలో కడపలో జరగనున్న 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, రాష్ట్ర ఇన్చార్జి కామ్రేడ్ శంకర్, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి కామ్రేడ్ బుగత బంగారావు, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం జగ్గంపేటలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ నందు సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ కాకినాడ జిల్లా రెండవ జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిధులుగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, రాష్ట్ర ఇన్చార్జి కామ్రేడ్ శంకర్, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి కామ్రేడ్ బుగత బంగారావు, మహాసభ పరిశీలకులు కామ్రేడ్ డి. హరినాథ్, రాష్ట్ర కమిటి సభ్యుడు కామ్రేడ్ ఉదయ్ కిరణ్,ఏగుపాటి అర్జునరావు పాల్గొన్నారు. ఈ మహాసభనుద్దేశించి పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ శంకర్, రాష్ట్ర కార్యదర్శి బి.బంగారావులు మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగంపైన, ప్రజాస్వామ్యం పైన, భారత ప్రజల పైన ముఖ్యంగా దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలపై బిజెపి,ఆర్.ఎస్.ఎస్ మతోన్మాద శక్తుల దాడులు తీవ్రతరం అయ్యాయన్నారు. అంతే కాకుండ ప్రజల ప్రజాస్వామిక హక్కు అయిన ఓట్లను ఎన్నికల కమిషన్ ద్వారా దొంగిలించిందని, ఈ క్రమంలోనే బీహార్ లో బిజెపి వ్యతిరేక 65 లక్షలకు పైగా ఓట్లను తొలగించారని ఆరోపించారు. దేశంలో బిజెపి %-% మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేస్తున్న అదానీ,అంబానీ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అన్నివర్గాల ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం కామ్రేడ్ కె. జనార్ధన్ జిల్లా కార్యదర్శిగా 25 జిల్లా కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సభ కు ప్రత్తిపాడు కోటనందూరు , రౌతులపూడి శంకవరం తుని తొండంగి గొల్లప్రోలు పిఠాపురం జగ్గంపేట కిర్లంపూడి యు కొత్తపల్లి కాకినాడ మండలాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోకవరంలో వైకాపా కోటి సంతకాల సేకరణ



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 10 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, విద్యార్థి విభాగం జోన్-2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ ఆదేశాల మేరకు గోకవరం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు అధ్యక్షత న మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మండల కేంద్రమైన గోకవరంలో పాత బస్సు స్టాండ్ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా బాధాకరం, దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్య, వైద్యం అందని ద్రాక్షాలా మారుతుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని విమర్శించారు. ఇలాంటి విధానాలను తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య రక్షణకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి రైతు విభాగం జాయింట్ సెక్రెటరీ దాసరి చినబాబు , వైసీపీ నాయకులు సుంకర రమణ, రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ పంచాయతీ రాజ్ విభాగం జాయింట్ సెక్రెటరీ సుంకర వీరబాబు , సమ్మెట నాని , బుజ్జి , రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ విభాగం ఎస్సీ సెల్ కార్యదర్శి తోలేటి రాంప్రసాద్ , జిల్లా వైఎస్ఆర్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెక్రటరీ అంబటి అబ్రహం , జిల్లా వైఎస్ఆర్ సీపీ కమిటీ సెక్రటరీ మడికి మైనర్ బాబు, బడిరెడ్డి అప్పన్న దొర, జిల్లా వైస్సార్ సీపీ ఆర్.టి.ఐ విభాగం సెక్రటరీ నున్నం రాంబాబు, జగ్గంపేట నియోజకవర్గ వైస్సార్ సీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు అబ్బులు , నాగేశ్వరరావు , గోకవరం మండలం వైస్సార్ సీపీ అధ్యక్షులు రాజు, గోకవరం టౌన్ అధ్యక్షులు బాడితబోయిన చిన్న బాబు , బొర్రా శేఖర్, అరుణ్ కుమార్ , జోగరావు, నాగవిష్ణు వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## రామాలయానికి వెండి మకర తోరణం బహుకరణ

**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 10..** పట్టణంలోని చింతావారి వీధిలో ఉన్న శ్రీ మహాలక్ష్మీ గణపతి సహిత శ్రీ సీతారామ ఆంజనేయ ఆలయానికి దాతలు వెండి మకర తోరణాన్ని బహుకరించారు. శ్రీ సీతారాములకు మకర తోరణాలను సాయి కమల స్టీల్ హౌస్ యజమాని మారోజు సుబ్రమణ్యం రాజేశ్వరి దంపతులు వారి కుమారుడు హరీష్ కోడలు అంజని సోనాలి దంపతులు చేతుల మీదగా ఆలయ కమిటీ సభ్యులకు మకర తోరణాలను సోమవారం అందజేశారు. సుమారు యాభై వేల (50,000) రూపాయల వ్యయంతో తయారు చేయించిన ఇత్తడి మకర తోరణాలను ఆలయ నిర్వహకులకు దాతలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు కాశీ విశ్వనాథ శాస్త్రి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలను సేకరించారు. మహిళా భక్తులకు తాంబూలాలు పంపిణీ చేశారు. దాతలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొత్తపల్లి పద్మ బుజ్జి, మాజీ కౌన్సిలర్ కోరుమిల్లి విజయలక్ష్మి. ఆలయ కమిటీ సభ్యులు తాతపూడి వీరభద్రరావు, కొత్తపల్లి రవికుమార్, దేగల సత్తిబాబు, ధూళిపూడి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎన్ రాష్ట్రానికి, భవిష్యత్తు తరాలకు బ్రాండ్ అంబాసిడర్!



**తణుకు( మనసులో మాట)నవంబర్ 10..** న్యూజిలాండ్ లో టీడీపీ ఎన్నారై సదస్సులో భాగంగా తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో అమరావతిని వైఎస్ జగన్మోహన్ రెడ్డి భ్రష్టు పట్టించారు. తిరిగి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు అమరావతికి పునరుజ్జీవం పోశారు. అటు అభివృద్ధి, ఇటు సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేస్తున్నారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణాల్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా పరుగులు పెట్టిస్తున్నారు. రెండు ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత 2029 నాటికి ఎన్నికలకు వెళ్తామనే ధీమా మాకు ఉంది. అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే రూ.16 లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విశాఖపట్టణానికి పెట్టుబడులు పెట్టేందుకు ఎంతోమంది ముందుకు వస్తున్నారని ఈ సందర్భంగా తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత నిమ్మగడ, దిలీప్ మద్దుకురి, జితేంద్ర నిమ్మగడ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం



**తణుకు (మనసులో మాట)నవంబర్ 10..** తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు ఈరోజు తణుకు మండలం కొనాల మరియు దువ్వ గ్రామంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 2025-26 ఖరీఫ్ సీజన్ కు గాను ఏర్పాటు చేసిన "ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని" రైతన్నలతో కలిసి ప్రారంభించిన తణుకు ఏఎంసీ చైర్మన్ కొండేటి శివ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ముక్కామల గ్రామంలో రోడ్డు పనులు ప్రారంభం



నిడదవోలు (మనసులో మాట) నవంబర్ 10. నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ముక్కామల గ్రామంలో సోమవారం ఉదయం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాల మేరకు పెరవలి మండలం ముక్కామల గ్రామంలో పత్తుల తూము నుండి సచివాలయం 2 వరకు ఎన్.ఆర్. ఇ.జి.ఎస్. నిధులు భాగంగా రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది, ఈ రోడ్డు పనుల్లో భాగంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు.

## పవన్ కళ్యాణ్ హామీతో
# దొంతమూరు గ్రామస్తుల దీక్ష విరమణ



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 10..** గత పది సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న వంతెనను పూర్తి చేయాలని రహదారికి సమాంతరంగా అప్రోచ్ మార్గాలను నిర్మించాలని డిమాండ్ చేస్తూ పిఠాపురం మండలం పి దొంతమూరు గ్రామ ప్రజలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం విరమించారు. పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని జనసేన నాయకులు హామీ ఇవ్వడంతో ప్రజలు తమ ఆందోళనను నిలిపివేశారు. పి. దొంతమూరు, వెల్దుర్తి, చిన్న జగ్గంపేట, తాటిపర్తి, తిమ్మాపురం తదితర గ్రామాలకు చెందిన ప్రజల రాకపోకలకు సులభమైన మార్గం కోసం సుమారు పది సంవత్సరాల క్రితం అప్పటి పాలకులు సుమారు కోటి రూపాయల పంచాయతీరాజ్ నిధులతో వంతెన నిర్మాణాన్ని ప్రారంభించి సుద్ద గడ్డ కాలవపై వంతెనను అసంపూర్తిగా నిర్మించే వదిలేశారు . దీనితోపాటు వంతెనకు అప్రోచ్ మార్గాలు లేకపోవడంతో ప్రజల కష్టాలు రెట్టింపు అయ్యాయి. ఈ సమస్యపై గత నాలుగు రోజులుగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

**జనసేన నాయకుల హామీ**

ఈ నిరసన దీక్షలు గురించి తెలుసుకున్న పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు తుమ్మల బాబు సోమవారం దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు దీక్షలో పాల్గొన్న ప్రజలతో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమస్య పరిష్కారం పై హామీ ఇచ్చారని, ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పి ప్రజలను దీక్ష విరమింప చేశారు.

జనసేన నాయకుల హామీతో సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు తమ సమస్యను పవన్ కళ్యాణ్ పరిష్కరిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. వంతెన నిర్మాణం అప్రోచ్ మార్గాలు పూర్తయితే తమ గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలు తొలగిపోతాయని పేర్కొన్నారు.

జనసేన నాయకులు హామీ మేరకు ప్రభుత్వ పరంగా చర్యలు ఎలా ఉంటాయో వేచి చూడాలి. పవన్ కళ్యాణ్ ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారం పై నియోజకవర్గంలో ఆసక్తి నెలకొంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 34 అర్జీలు



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 10.** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా జరిగింది. పాడా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.వసంత మాధవి మరియు నియోజకవర్గ అధికారులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పాడా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.వసంత మాధవి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 34 అర్జీలు నమోదైనట్లు తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు,అర్జీల స్థితిని తెలుసుకునేందుకు సంబంధించిన సమాచారం డబల్ వన్ డబల్ జీరో (1100) నెంబర్ కి కాల్ చేసి పొందవచ్చునని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ మూడు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్ లు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 34 అర్జీలు



కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా చల్లా లక్ష్మి

**పిఠాపురం, ( మనసులో మాట) నవంబర్ 10..** కూటమి ప్రభుత్వం సోమవారం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ల కమిటీలను నియమకాల్లో పిఠాపురం నియోజకవర్గానికి ప్రాధాన్యత లభించింది. నియోజకవర్గం నుంచి ముగ్గురు కీలక నేతలకు వివిధ కార్పొరేషన్ లలో డైరెక్టర్లుగా స్థానం కల్పించారు. ఈ ముగ్గురు జనసేన పార్టీకి చెందిన నాయకులు కావడం విశేషం.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా చల్లా లక్ష్మి . పిఠాపురం నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మిని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించారు.

పిఠాపురం పట్టణానికి చెందిన జనసేన నేత కే భవాని శంకర్ కు దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం దక్కింది. గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట గ్రామానికి చెందిన జనసేన నేత మొగలి అప్పారావుకు సగర కార్పొరేషన్ కు డైరెక్టర్ గా నియమితులయ్యారు.

**జనసేన శ్రేణుల్లో ఉత్సాహం**

పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ముగ్గురు నాయకులు ఒకేసారి కీలక పదవులను లభించడం జనసేన పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ వార్త తెలిసిన వెంటనే జనసేన కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. నూతనంగా నియమితులైన చల్లా లక్ష్మి, కే భవాని శంకర్, మొగిలి అప్పారావు లకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి నియామకం నియోజకవర్గానికి గర్వకారణం అని అభిప్రాయపడ్డారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు మేరకే ఈ నియామకాలు జరిగాయని ఇది పార్టీకి లభించిన గొప్ప గౌరవం అని పేర్కొన్నారు. నియమకాల్లో నియోజకవర్గానికి ఇంతటి



దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ గా కే భవాని శంకర్



సగర కార్పొరేషన్ డైరెక్టర్ గా మొగలి అప్పారావు

ప్రాధాన్యత ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్లుగా నియమింపబడిన ముగ్గురు నాయకులు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసినందుకు తగిన గౌరవం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కూటమి ప్రభుత్వ అభివృద్ధి దిశగా మరింత బలోపేతంగా పని చేస్తామన్నారు.

# ఘనంగా లక్షపత్రి పూజ

**నిడదవోలు (మనసులో మాట) నవంబర్ 10..** ముక్కామల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఉమా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం బ్రాహ్మణ సంఘం అయిన శ్రీ శివ గాయత్రి సేవా సమాఖ్య ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం, లక్ష పత్రి పూజ, అమ్మ వారికి కుంకుమ పూజ నిర్వహించారు."వైద్య విద్వాన్" డా.పీసపాటి రుక్మిణీనాధ శాస్త్రి నాయకత్వంలో స్థానిక బ్రాహ్మణ సంఘ పెద్దలు, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక బ్రాహ్మణ కుటుంబీకులతో పాటు, దేశ విదేశాలలో నివసిస్తున్న ఈ గ్రామానికి చెందిన బ్రాహ్మణ కుటుంబీకులు, అదేవిధంగా ఈ గ్రామంతో అనుబంధం ఉన్న బ్రాహ్మణ కుటుంబీకులు పాల్గొన్నారు. తొలుత నూతనంగా నిర్మించిన బ్రాహ్మణ సంఘ భవనంలో డా.పీసపాటి రుక్మిణీనాధ శాస్త్రి, శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట రామ ప్రసాద్, శ్రీమతి వరలక్ష్మి దంపతులు వారిని దుశ్శాలువా, ఫలములతో సత్కరించారు. బ్రాహ్మణ సంఘ సభ్యుల పరిచయ కార్యక్రమం అనంతరం సామూహింగా అందరూ బయలుదేరి శ్రీ ఉమా పార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయం చేరుకున్నారు. శివాలయంలో స్వామి వారికి జరిగిన రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ ఇరగవరం గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ పీసపాటి పాల శంకర వర ప్రసాద్ యజ్వి, వారి కుమారులు బ్రహ్మశ్రీ వెంకప్ప సోమయాజులు (బుజ్జి), బ్రహ్మశ్రీ వేమూరి రవి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శివాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆలయ అర్చకులు పూజ్యం



సోమేశ్వర ఫణి కుమార్ సహకరించారు. సాయంత్రం శివాలయంలో జరిగిన సభలో బ్రాహ్మణ సంఘం తరఫున ఇరగవరం గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి, శ్రీమతి వేంకట రత్న భార్గవి దంపతులను, ముక్కామల గ్రామంలో అమ్మవారి పీఠం స్థాపించి సుప్రసిద్ధులైన శ్రీధర స్వామీజీని డా.పీసపాటి రుక్మిణీనాధ శాస్త్రి, శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు నూతన వస్త్రాలు, పూలమాలలతో సత్కరించారు. గ్రామానికి చెందిన, ప్రస్తుతం విశాఖ వాస్తవ్యులైన రిటైర్డ్ గణితశాస్త్ర ప్రొఫెసర్ కంభంపాటి పట్టాభి రామ శాస్త్రి ని డా.వెంకటేశ్వర్లు, పీసపాటి నూతన వస్త్రాలు, పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నలుగురు పేద బ్రాహ్మణ విద్యార్థులకు, వారి చదువు నిమిత్త, బ్రాహ్మణ సంఘం, డా.వెంకటేశ్వర్లు, పీసపాటి వారు సంయుక్తంగా ఆర్థిక సహాయం అందజేశారు. సన్మాన కార్యక్రమాలకు రిటైర్డ్ తెలుగు పండితులు తంగిరాల పాల గోపాలకృష్ణ మూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. బ్రాహ్మణ కుటుంబీకులు స్వామివారి దర్శనం, మంత్ర పుష్పం, నీరాజనం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అనంతరం స్థానిక కేశవ స్వామి ఆలయంలో కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు పెరవలి ధనుంజయాచార్యులు నిర్వహించారు. బ్రాహ్మణ కుటుంబీకులు స్వామివారి దర్శనం, మంత్ర పుష్పం, నీరాజనం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నూతనంగా నిర్మితమైన బ్రాహ్మణ సంఘ భవనంలో కార్తీక వనసమారాధన జరిగింది. శ్రీ ఉమా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ, అమ్మవారి కుంకుమార్చన అనంతరం కార్తీక వన సమారాధన కార్యక్రమాల నిర్వహణలో బ్రాహ్మణ సంఘ పెద్దలు డా.పీసపాటి రుక్మిణీనాధ శాస్త్రి కి వారి సోదరులు డా.వెంకటేశ్వర్లు, పీసపాటి, పీసపాటి సూర్యనారాయణ, పెద్ద కుమార్తె శ్రీమతి పమ్మి భారతీ లక్ష్మి, భాగవతుల కామేశ్వర రావు సోదరులు, డా. భాగవతుల హనుమత్ శాస్త్రి, పీసపాటి వెంకట పాల భాస్కర పెద సుబ్రహ్మణ్యం, చిన సుబ్రహ్మణ్యం, వారి కుమార్తెలు వెంకట రసజ్ఞ, వెంకట భావజ్ఞ, తుట్టగుంట కామేశ్వర శర్మ, తుట్టగుంట అచ్యుత రామయ్య, తుట్టగుంట లక్ష్మీనారాయణ, కోడూరి లక్ష్మీ నారాయణ, కవికొండల చిన పరబ్రహ్మ మూర్తి, బులుసు వెంకట రమణ మూర్తి, బాదంపూడి వెంకటేశ్వరావు (వంశీ), తంగిరాల రామ సోమయాజులు, తంగిరాల వెంకప్ప సోమయాజులు, వాడపల్లి విశ్వేశ్వరరావు సోదరులు, కొంపెల్ల రవి ప్రసాద్ సోదరులు, పీసపాటి సూర్యనారాయణ (పి.పి.), పప్పు వేణుగోపాల శర్మ, బ్రాహ్మణ సంఘ సభ్యులు సహకరించారు.

## చిన్నారి ని స్కూల్ నుండి
# అపహరించి కెళ్లిన వ్యక్తి
### ఆందోళనతో తల్లిదండ్రులు



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 10 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం పట్టణం లో ఐమాండ్స్ ప్రైవేట్ స్కూల్ నందు ఐదవ తరగతి చదువుతున్న కముజు నిషిత (10 )వరసకు మేనమామ అయిన మట్టపర్తి మధు అనే వ్యక్తి స్కూల్ నుండి తీసుకెళ్లినట్టు పాఠశాల సిబ్బంది చెప్పినట్లు నిషిత తల్లి తెలిపింది. సోమవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో మధు అనే వ్యక్తి పాపను ఇంటికి తీసుకెళ్తానని చెప్పి తన మోటార్ సైకిల్ పై ఎక్కించుకుని తీసుకె వెళ్లినట్టు తల్లి ఆరోపిస్తుంది. రాత్రి 10 గంటలు గడిచినా కుమార్తె జాడ తెలియలేదని తల్లిదండ్రులు ఆందోళనతో అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మట్టపర్తి మధు అనే వ్యక్తే తన కుమార్తెను తీసుకు వెళ్ళినట్టు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తన కుమార్తె ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషికం ఇస్తామని వారు తెలిపారు. ఇది ఇలా ఉండగా మట్టపర్తి మధు కాకినాడ ప్రాంతంలో హీరో హొండా ఐ స్మార్ట్ ఏపీ5 ఎస్సీబి 653 అనే బైక్ పై తిరుగుతున్నట్టు పాప బంధువులు గుర్తించినట్లు సమాచారం. పాప ఆచూకి తెలిసిన వారు తండ్రి నెంబరు 94941 23444 ,అమలాపురం పోలీస్ స్టేషన్ 08856- 231 033,పట్టణ సీఐ 9440 796561 నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని పోలీసులు తెలిపారు.

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



**పల్నాడు, నవంబర్ 10,(మనసులో మాట):** గత ఏడు సంవత్సరాలుగా ప్రతినెల పరీక్షల నిమిత్తం హాజరయ్యే వందలాదిమంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం మాగులూరి ఫౌండేషన్ అధినేత మాగులూరి భాను ప్రకాష్ అందజేస్తున్నారు. పెదకూరపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 75 తాళ్లూరు, సత్తెనపల్లి మండలంలోని ఫణిదం గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేశారు. ఉదయం 9 గంటల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వేచి ఉంటూ పరీక్షలు చేయించుకొని వైద్యాధికారిని కలిసి ఇంటికి వెళ్లేసరికి మధ్యాహ్నం మూడు అవుతుందని అందుకే వారు ఉన్న ఆసుపత్రి ఆవరణలోని పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతినిత్యం పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన గర్భధారణకు బిడ్డ పెరుగుదలకు తోడ్పడుతుందని గర్భిణీ స్త్రీలు ప్రోటీన్ క్యాల్షియం ఐరన్ విటమిన్లతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. మాగులూరి ఫౌండేషన్ వారు ఇటువంటి కార్యక్రమాల ద్వారా పౌష్టికాహారం అందజేయడం ఎంతో గర్వకారణం అని పలువురు కొనియాడారు.

## అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 10 :** ప్రసిద్ధి చెందిన అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో సుదూర ప్రాంతాల నుండి వందలాదిగా భక్తులు స్వామివారి ఆలయానికి విచ్చేశారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో వేసి ఉన్నారు. ఉదయం స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు పంచామృతాభిషేకం స్వామివారికి ఎంతో ప్రీతికరమైన గరిక పూజ సరస్వతి పూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు మొక్కను తీర్చుకున్నారు. ఉచిత అన్నదాన ప్రసాద్ భోజనశాలలో భక్తులు భోజనాలు ఆచరించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## పోలీసు పీజీఆర్ఎస్ కు
# 51 ఫిర్యాదులు: ఎస్పీ



**అమలాపురం (మనసులోమాట) నవంబరు10:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజా సమస్యలను ఎస్పీ రాహుల్ మీనా స్వయంగా ఆలకించారు. ఈ సందర్భంగాఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో 51 పిర్యాదు లు అందగా వాటిలో ఎక్కువగా కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు వచ్చాయని ఇతర పలు వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు కూడావచ్చాయన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, సంబంధిత పోలీస్ అధికారులకు, పోలీస్ స్టేషన్ల అధికారులకు, నిర్ణీత గడువులోగా సమస్యలను చట్టపరంగా, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని, పోలీస్ వ్యవస్థ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
మంగళవారం 11 నవంబర్ 2025


# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




పలమనేరు నవంబర్ 10 (మనసులో మాట) : ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ శాఖలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థుల మధ్య కల్మషం ఉండకూడదని ఈర్ష స్వార్థాలకు తావు ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలమనేరు డిఎస్పి దేగల ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ.... విద్యార్థులకు ప్రణాళికలు చాలా అవసరమని సూచించారు. దిశా నిర్దేశం లేకుండా ఏ రంగంలోనూ రాణించలేమన్నారు. జీవితంలో ఒకసారి కష్టపడి చదువుకుంటే జీవితాంతం బాగుంటుందని తెలిపారు. ప్రపంచ దేశాలలో అమెరికా జపాన్ వంటి దేశాలు అధునాతనమైన టెక్నాలజీతో ముందుకు వెళుతున్నాయి. ఇలాంటి టెక్నాలజీతో పోటీ పడాలంటే విద్యార్థులు సుజనాత్మకంగా ఆలోచించాలని తెలిపారు. పలమనేరు అర్బన్ సీఐ మురళీమోహన్ మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని మీ భవిష్యత్తు బాగుంటే దేశ భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్ విద్యార్థులు క్రొత్త విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్, డాక్టర్ వాసు, డాక్టర్ రుక్మిణి, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారం అందుకున్న పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజి



పలమనేరు నవంబర్ 10( మనసులో మాట):

పెద్దపంజాణి ఎంపీడీవోకవి పలమనేరు బాలాజీకి ఖమ్మంలో ఘన సన్మానంఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం రాత్రి జరిగిన సాహిత్య కార్యక్రమంలో 2025 ఖమ్మం ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ లంకా శివరామ ప్రసాద్, డాక్టర్ రవి మారుత్ మువ్వా శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటయ్య చేతుల మీదుగా కవి రచయిత పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీ అందుకున్నారు.జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలకు వచ్చిన తొంభై కవిత్వ సంపుటాలలో పలమనేరు బాలాజి రాసిన లోపలేదో కదులుతున్నట్టు" కవితా సంపుటి 40 వేల రూపాయల ప్రధాన అవార్డు కు ఎంపికైన సందర్భంగా కవిని ఖమ్మంలో ఘనంగా సత్కరించారు.మనిషిని అర్థం చేసుకొని, మనసును శుద్ధి చేసుకుని,శాంతిగా ఓర్పుగామంచిగా ప్రశాంతంగా స్నేహపూర్వకంగా జీవించడమే ముఖ్యమని పలమనేరు బాలాజి కవిత్వం చెబుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. మానవ సంబంధాల చిత్రణ ద్వారా మెరుగైన మానవ సమాజ నిర్మాణం కోసం నిరంతరం తపించడమే తన కవిత్వం అని ఈస్తటిక్స్ నిర్వహకులు ప్రముఖ కవి, విద్యావేత్త సామాజిక కార్యకర్త డాక్టర్ రవి మారుత్ అన్నారు.కథ కవిత్వం నవల విమర్శ ద్వారా తెలుగు సాహితీరంగానికి మూడున్నర దశాబ్దాలుగా తన రచనల ద్వారా విలువైన సాహిత్యాన్ని బాలాజి అందించారని అంతర్జాతీయ స్థాయిలో పలు పురస్కారాలను ఆయన అందుకోవటం అందుకు నిదర్శనం అని సాహితీవేత్తలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు ప్రసేన్, ప్రతిమ, సీతారాం, వంశీకృష్ణ, కుప్పిలి పద్మ, డాక్టర్ వెల్దండి శ్రీధర్, మువ్వా జయశ్రీ, ఝాన్సీ పాపుదేశి, రమేష్ బాబు, ముని సురేష్ పిళ్లై,శ్రీ ఊహ ,కడలి, ప్రగతి,దేశరాజు ,కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత తగుళ్ల గోపాల్,జి.ఉమా మహేశ్వర రావు, కె.వి.మేఘనాథ రెడ్డి,తోట సుభాషిణి, రహీముద్దీన్, కపిల రాం కుమార్,తదితరులు పాల్గొన్నారు

## బావను అతి దారుణంగా హత్య చేసిన బావమరిది

ధర్మవరం నవంబర్ 10 (మనసులో మాట) పట్టణంలోని వైయస్సార్ కాలనీలో ఆదివారం రాత్రి భావను బావమరిది అతి దారుణంగా హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రూరల్ సీఐ రెడ్డప్ప వివరాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మలాన్ భాష (40 సంవత్సరాలు) మగ్గం నేస్తూ,తదుపరి కారు డ్రైవర్ గా పనిచేస్తూ తన జీవనాన్ని కొనసాగించేవాడని, ధర్మవరం పట్టణంలోని బోయ వీధికి చెందిన రాధాను 16 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడని, తన భార్య మరో యువకుడితో సన్నిహితంగా ఉంటుందని అనుమానించి భార్యను మలాన్ భాష తీవ్రంగా దండించాడు. ఈ విషయాన్ని రాధ సోదరుడు రామచంద్ర కు తెలియజేసింది అని తెలిపారు. రామచంద్ర తన స్నేహితులతో కలిసి వైఎస్ఆర్ కాలనీలో ఉండు బావ మలాన్ భాష ఇంటికి వెళ్లి గొడవ పెట్టుకున్నాడని తెలిపారు. మాట మాట పెరగడంతో అక్కడే ఉన్న పూల కుండీతో మలాన్ భాషా తలపై కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని తెలిపారు. సమాచారం అందిన వెంటనే తాము సిబ్బందితో కలిసి వెళ్లడం జరిగిందని, హత్యకు గల కారణాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. మరింత సమాచారాన్ని తెలుసుకుంటామని వారు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు.



మృతుని కుటుంబ సభ్యుల యొక్క ఫిర్యాదుతో రామచంద్రా తో పాటు స్నేహితులపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. తదుపరి మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సవ పరీక్ష అనంతరం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు. దాడికి పాల్పడిన వారు పరారీలో ఉన్నారని తెలిపారు. పరారీలో ఉన్న వారిని తొందరలోనే పట్టుకుంటామని సిఐ తెలిపారు.

## పిపిపి విధానానికి వ్యతిరేకంగా సంతకాలు చేసి మద్దతు తెలిపిన విద్యార్థి లోకం..



ధర్మవరం నవంబర్ 10 (మనసులో మాట) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ధర్మవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ కేతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకి నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకి మద్దతుగా వై ఎస్ ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమరనాథ్ రెడ్డి,వై.యస్. ఆర్ విద్యార్థి విభాగం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాయల్ పలు కళాశాలల్లో విద్యార్థులు పిపిపి విధానానికి వ్యతిరేకంగా సంతకాలు చేసి మద్దతు తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుట్రలతో పేదలకు వైద్య విద్యను,వైద్యాన్ని దూరం చేయాలని ప్రైవేట్ వారికి కట్టబెడుతున్న పద్ధతి రాష్ట్రములో ఏర్పడిందని ఈ విషయాన్ని విద్యార్థులు మీ కుటుంబానికి సమాజానికి తెలియజేయాలని ఉద్యమానికి మద్దతుగా నిలవాలని కూటమి ప్రభుత్వం దిగి వచ్చేవరకు విద్యార్థి ఉద్యమాలు బలంగా చేయాలని విద్యార్థులకు అయన పిలుపునిచ్చారు.అలాగే కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని రద్దు చేసుకోవాలని లేనిచో ప్రజా ఉద్యమంలో కూటమి ప్రభుత్వం కనుమరుగైపోతుందని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘం నాయకులు నాగార్జున,చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యను వ్యాపారంగా మార్చే ప్రభుత్వాన్ని ఖండిస్తున్నాం

**- బీఎస్పీ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్**

ధర్మవరం నవంబర్ 10 (మనసులో మాట) విద్యను వ్యాపారంగా మార్చే ప్రభుత్వాన్ని ఖండిస్తున్నామని డిఎస్పి పార్టీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్, డెంటల్, పీజీ, సూపర్ స్పెషాలిటీ కోర్సులకు మరోసారి భారీగా ఫీజులు పెంచిన తీరు పూర్తిగా అన్యాయం అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును నేరుగా నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ ఫీజుల పెంపు విద్యార్థులపై చేసిన దాడి, ఇది విద్యా మాఫియాలకు లొంగిన ప్రభుత్వం చేసిన అక్రమ నిర్ణయం అని,ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ పైన తీవ్ర విమర్శలు కురిపించారు. ముఖ్యమంత్రి పేదల సంక్షేమం గురించి



గొప్పలు చెబుతూ, మరోవైపు ఈ విధంగా విద్యను అమ్మకానికి పెట్టడం ద్వంద్వ నీతికి పరాకాష్ట అని, ఉప ముఖ్యమంత్రి గ కూడా ఈ నిర్ణయాన్ని ప్రశ్నించకపోవడం విడ్డూరమన్నారు. ముఖ్యంగా ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్పొరేట్ వైద్య కాలేజీల యాజమాన్యాలకు మద్దతుగా నిలబడి, ఫీజుల పెంపును ఆమోదించడం అత్యంత ఘోరం , బాధ్యతా రాహిత్యమన్నారు. ఇప్పటికే తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలపై మళ్లీ భారం మోపడం అమానుషం అని తెలిపారు. ఇప్పటికైనాప్రభుత్వం వెంటనే ఈ దుష్ట నిర్ణయాన్ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా బహుజన్ సమాజ్ పార్టీ భారీ ఉద్యమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి పార్టీ నియోజకవర్గ కార్యదర్శి రాఘవంపల్లి సాకే హరి కుమార్, ఎస్సీ జన సంఘం రాష్ట్ర కార్యదర్శి గుడిగళ్ల ధను, బత్తలపల్లి మండల అధ్యక్షుడు గుమ్మలకుంట అమర్నాథ్, పట్టణ కార్యదర్శి మల్లెపూల మల్లీ, సాకే విజయ్ కుమార్, సాయి కుమార్, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భవతులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి.. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత.

ధర్మవరం నవంబర్ 10 (మనసులో మాట) గర్భవతులు అందరూ కూడా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అదేవిధంగా కుటుంబ సభ్యులు కూడా తమ సహాయ సహకారాలు గర్భిణీ స్త్రీలకు అందించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హైరిస్కు గర్భవతులకు వైద్య పరీక్షలను వారు నిర్వహించారు. అనంతరం డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ గర్భవతులు ఆరోగ్యము, భోజనం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందని తెలిపారు. ప్రసవాలు అంతా కూడా ప్రభుత్వాసుపత్రిలోనే జరిపించాలని వారు తెలిపారు. ఇందులో భాగంగా గర్భవతులకు, వారి సహాయకులకు అవధూత మాదన్న స్వామి ట్రస్ట్ నుంచి ఉచిత భోజనాలను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం



అవధూత మాదన్న స్వామి ట్రస్ట్ వారికి ఆసుపత్రి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ ,హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, ఎం ఎల్ హెచ్ పీ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట



పలమనేరు నవంబర్ 10( మనసులో మాట): పలమనేరు పట్టణంలోని రంగాపురం క్రాస్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని స్వామి వారిని వేడుకున్నారు. ఈ ప్రాంతంలో ఆలయ నిర్మాణం ఏర్పాటు కావడం చాలా సంతోషదాయకమని, ఆ వినాయకుని కృప ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరుకున్నారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఆయన్ను గౌరవ మర్యాదలతో సత్క రించి తీర్థ ప్రసాదాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమాల్లో బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న,తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ బి సి కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడ్, రూపేష్,మదన్,కిరణ్, శ్రీధర్, జగదీష్, శీను,చిన్ని, మంజు నాథ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## మీ సాయం మరువలేనిది

### ఎమ్మెల్యే అమర్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని

పలమనేరు నవంబర్ 10 ( మనసులో మాట):నిరుపేద కుటుంబానికి చెందిన తన ఉన్నత విద్యకు దోహదం చేసి మీరు చేసిన సాయం మరువలేనిదని ఓ విద్యార్థిని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికు ఆనందభాష్పాలతో కూడిన కృతజ్ఞతలు తెలియజేసింది. పెద్దపంజాణి మండలం రాయలపేట పంచాయతీ గుడ్లంవారిలోపల్లికి చెందిన కె. నారాయణ కుమార్తె, డాక్టర్ కె.యమున,ఎం.ఫార్మ్., పి.హెచ్.డి.ఈ మధ్యనే పూర్తి చేసింది. ఆమె కర్ణాటకలోని మైసూరులో ఉన్న జెఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈమె తన చదువు మధ్యలో ఆగిపోతుందేమోనన్న ఆందోళనతో ఉన్న సమయంలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆమెలో ఉన్న ప్రతిభను గుర్తించి సాయమందించారు.దాంతోపాటు ఆమె విద్యనభ్యసించిన కళాశాలలకు ప్రత్యేకంగా సమాచారం ఇచ్చి ఉన్నత చదువులకు దోహదపడ్డారు. దాంతో పాటు ఆమె ఉన్నత చదువులకు ఆయన ఇచ్చిన ప్రేరణాత్మక మాటలు బి.ఫార్మసీ పూర్తయ్యాక చేసిన సాయం హైదరాబాదులో ఇండస్ట్రియల్




ఉద్యోగం పొందడానికి దోహదపడి, భవిష్యత్తులో మరింత విజయాలను సాధించేలా ప్రోత్సహించాయి. దీంతో తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఎమ్మెల్యేను వారి స్వగ్రామంలో ఆమె కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు

## గ్రామాలలో సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేయాలి.. రూరల్ ఎస్సై శ్రీనివాసులు



ధర్మవరం నవంబర్ 10 (మనసులో మాట) రూరల్ పరిధిలోని గ్రామాలలో సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కారానికి కృషి చేయాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు రూరల్ పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులకు గ్రామైక్య మహిళా సంఘం వారితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు చిన్న పిల్లల విషయంలో జరిగే నేరాలకు సంబంధించిన వాటిని గూర్చి వివరించారు.

అంతేకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు తెలపాలని తెలిపారు. అంతేకాకుండా గ్రామాలలో చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం అందరిమీద ఉందని వారు తెలిపారు. గ్రామ శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యం ఉండరాదని వారు స్పష్టం చేశారు

## గాయపడిన మహిళకు ఆర్థిక సహాయం



పలమనేరు నవంబర్10( మనసులో మాట) 9వ తేదీన పలమనేరులో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించడం జరిగింది ఆ పర్యటనలో ప్రమాదవశాత్తు ఒక మహిళ తొక్కిశాలటలో గాయపడింది. గాయపడిన మహిళను గుర్తించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అలాగే జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ ఆదేశాల మేరకు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాద్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కార్యదర్శి శ్రీ పూల చైతన్య మోహన్, హుటాహుటిన పలమనేరు గవర్నమెంట్ హాస్పటల్ వెళ్లి ఆమెను పరామర్శించి ఆమెకి మంచి వైద్యం అం దించాలని అక్కడున్న వైద్యులకు సూచించి పెద్ద మనసుతో పదివేల రూపాయలు గాయపడిన మహిళకి అందించడం జరిగింది.

## వేణుగోపాల్ రెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం



పలమనేరు నవంబర్ 10 (మనసులో మాట)

పెద్దపంజాణి మండలం నేలపల్లి గ్రామానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి మృతికి పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి, ఆయన సతీమణి రేణుకరెడ్డి దంపతులు తమ సంతాపాన్ని తెలిపారు. జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి రోజా రెడ్డి సోదరుడు వేణుగోపాల్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న వారు మండల టీడీపీ నాయకులుతో కలసి నేలపల్లి గ్రామానికి చేరుకొని వేణుగోపాల్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రోజా రెడ్డి కుటుంబీకులను వారు పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీరాములు,నాగిరెడ్డి, కృష్ణా రెడ్డి, చెంగారెడ్డి, చలపతి, హరి, రుద్రమూర్తి నాయుడు, గణేష్, భాను ప్రతాప్ రెడ్డి, ఆది నారాయణ, మణి తదితరులున్నారు

# తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

- అందెశ్రీ మృతికి సీఎం రేవంత్ తీవ్ర సంతాపం
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల ముఖ్యమంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీకి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ముఖ్యమంత్రి



ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చీఫ్ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేశారు.

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?**

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది
- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ




**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు




తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

# విచ్చలవిడిగా డబ్బులు, మద్యం పంపిణీ

- ఈసీ చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన గుర్తుచేశారు. వాళ్లు అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు కేబినెట్ సమావేశం జరిగిందని.. అసెంబ్లీ జరిగిందని తెలిపారు. కానీ ఈ ఆరు గ్యారంటీలపై ఏనాడూ రివ్యూ చేయలేదని అన్నారు. ఇప్పుడు ఆరు గ్యారంటీలపై రివ్యూ చేయడం జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేయడం కోసమే అని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్లపై తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయాలు ప్రజలకు అర్థమయ్యాయని అన్నారు. ఎన్ని డ్రామాలు ఆడినా కాంగ్రెస్‌ను ఓడించాలని జూబ్లీహిల్స్ ఓటర్లు ముందే నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు.



## అత్యాధునికంగా సికింద్రాబాద్

# రైల్వే స్టేషన్

- శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ. 715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎలాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎలాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో సుప్రీం కోర్టులో దాఖలు చేసిన బీఆర్ఎస్

**న్యూఢిల్లీ,నవంబర్10 (మనసులో మాట):**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు



న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ పక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

# గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

## నేటి నుంచి తెలుగువర్సిటీలో ప్రక్రియ

**హైదరాబాద్,నవంబర్10 (మనసులో మాట):**

గ్రూప్-3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను టీజీపీఎస్సీ పరిశీలించనుంది. మంగళవారం నుంచి హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనుంది. ఈ పక్రియ నవంబర్ 26 వరకు కొనసాగనుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరిశీలన జరుగనుందని టీజీపీఎస్సీ వెల్లడించింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు 2 జిరాక్స్ సెట్లు కూడా తమతోపాటు తీసుకురావాల్సి ఉంటుంది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్ల జాబితాను టీజీపీఎస్సీ ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచింది. వెరిఫికేషన్‌కు ఏ రోజు, ఏ షెడ్యూల్‌లో హాజరు కావాలనే పూర్తి వివరాలను అందుబాటులో ఉంచినట్లు కమిషన్ కార్యదర్శి ప్రియాంక వెల్లడించారు. అభ్యర్థులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం హాజరు కావాలని సూచించారు. కాగా, కమిషన్ పేర్కొన్న తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాని అభ్యర్థుల అభ్యర్థిత్వం తదుపరి పక్రియకు పరిగణించబడదని స్పష్టం



చేశారు. వెరిఫికేషన్‌కు హాజరైన వారికి సంబంధించి ఏవైనా పెండింగ్‌లో ఉన్న పత్రాలు ఉంటే, వాటిని నవంబర్ 29 (రిజర్వ్ డే) సాయంత్రం 5 గంటల తర్వాత అంగీకరించబడవని వెల్లడించారు.

# టెక్నో-కల్చరల్ ఫెస్టివల్‌కు గ్రీన్ సిగ్నల్

- రూ. 55 లక్షల నిధులు మంజూరు
- ఈశాన్య రాష్ట్రాలతో సాంస్కృతిక అనుసంధానం లక్ష్యం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కళలు, సంస్కృతి, సినిమాటోగ్రఫీ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. "తెలంగాణ-నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ - కల్చరల్ సావరినిటీ త్రూ సినిమా" పేరుతో విభిన్న సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించడానికి రూ. 55 లక్షల నిధులను మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉత్సవ ముఖ్య ఉద్దేశం. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం నిర్వహణకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణను దేశంలోని కళ, సంస్కృతి, సినిమాటోగ్రఫీ రంగాల కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ ఫెస్టివల్ ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో (నార్త్ ఈస్ట్ ఇండియా) సాంస్కృతిక, సృజనాత్మక బంధాలు మరింత బలపడతాయి," అని పేర్కొన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది ఈ నెలలోనే ఈ ఉత్సవం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్ మరియు హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ ఫెస్టివల్ జరగనున్నది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర సినీ-సాంస్కృతిక రంగాన్ని దేశవ్యాప్తంగా విస్తరించాలనే దిశగా ముందడుగు వేస్తోంది. ఈ టెక్నో-కల్చరల్ ఫెస్టివల్‌లో భాగంగా పలు ఆకర్షణీయమైన కార్యక్రమాలు జరగనున్నాయి: సినీ ప్రియుల కోసం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన చిత్రాలను ప్రదర్శిస్తారు. సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక అంశాలపై నిపుణులతో చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈశాన్య రాష్ట్రాలతో సహా వివిధ ప్రాంతాల సాంస్కృతిక ప్రదర్శనలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రం కల్చరల్ ఎక్స్చేంజ్‌కి కేంద్ర బిందువుగా ఎదుగుతున్నదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణపై మంత్రుల సమీక్ష

- సీసీఐ నిబంధనలపై పత్తి రైతుల ఇబ్బందులను మంత్రి దృష్టికి తెచ్చిన కలెక్టర్లు
- సేకరణకు నవంబర్ కీలకం



**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

రాష్ట్రంలో ధాన్యం సేకరణ, అలాగే పత్తి, మొక్కజొన్న, సోయాచిక్కుడు కొనుగోళ్ల పురోగతిపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ల అభిప్రాయాలు, క్షేత్రస్థాయి సమస్యలను మంత్రులు తెలుసుకున్నారు. మొక్కజొన్న కొనుగోలులో ఎకరాకు పరిమితిని 18.5 క్వింటాల నుంచి 25 క్వింటాళ్ల వరకు పెంచడం వల్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని జిల్లా కలెక్టర్లు మంత్రి తుమ్మలకు తెలిపారు. ఈ నిర్ణయం రైతులకు మేలు చేకూర్చిందని వారు పేర్కొన్నారు. అయితే, పత్తి కొనుగోలుకు సంబంధించి సీసీఐ అమలు చేస్తున్న ఎల్1, ఎల్2 నిబంధనలు మరియు తక్కువ కొనుగోలు పరిమితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్లు మంత్రి తుమ్మల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ, పత్తి కొనుగోలులో ఎకరాకు కేవలం 7 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేయాలనే సీసీఐ నిబంధనను ఎత్తివేసి, 12 క్వింటాలు కొనుగోలు చేయాలని కేంద్రీయ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒత్తిడి తెస్తామని తెలిపారు. అంతేకాకుండా, ఇటీవల కురిసిన వర్షాల వల్ల రంగుమారిన సోయాచిక్కుడును కూడా కొనుగోలు చేయాలని కోరుతూ కేంద్రానికి ఇప్పటికే ప్రతిపాదన పంపినట్లు జిల్లా కలెక్టర్లకు మంత్రి తుమ్మల తెలియజేశారు. పంటల సేకరణకు ఈ నవంబర్ నెల అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేస్తూ, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై కూడా మంత్రులు మరియు సీఎస్ కలెక్టర్లతో సమగ్రంగా చర్చించినట్లు పేర్కొన్నారు.

# చిన్న నీటి పారుదల గణనకు స్టీరింగ్ కమిటీ

**మహబూబ్ నగర్, నవంబర్ 10 (మనసులో మాట):**



రాష్ట్ర ఆర్థిక, గణాంక శాఖ డైరెక్టరేట్ ఆదేశాల ననుసరించి 7 వ చిన్న నీటి పారుదల గణన,రెండవ నీటి వనరుల గణన 2023- 24 సంవత్సరం కు జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ప్రజావాణి అనంతరం జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చైర్మన్ గా,జిల్లా రెవెన్యూ అధికారి,జిల్లా సాగునీటి పారుదల అధికారి, ఎస్ఈ, విద్యుత్ శాఖ ఎస్.ఈ పంచాయతీ రాజ్, డి.డి.భూగర్భ నీటి పారుదల శాఖ, డి.ఆర్.డి.ఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఈఈ, ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సభ్యులుగా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మెంబర్ కన్వీనర్ గా జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఇరిగేషన్ గణన అధికారిగా జిల్లా కలెక్టర్,అదనపు ఇరిగేషన్ గణన అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి,మున్సిపల్ గణన అధికారిగా మున్సిపల్ కమిషనర్ ,తహశీల్దార్ మండల ఛార్జీ అధికారిగా ఉంటారని తెలిపారు. గ్రామ ఎన్యూమరేటర్ లుగా వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ పాలన అధికారులు,పంచాయతీ కార్యదర్శి,టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్ లు గా పని చేస్తారని తెలిపారు. ఇరిగేషన్ ఏ. ఈ. ఈ,మండల ప్రణాళిక గణాంక అధికారి సూపర్వైజర్ లుగా ఉంటారని తెలిపారు.తహశీల్దార్ లు వారం రోజుల్లో చార్జి రిజిస్టర్ తయారు చేసి శిక్షణ తరగతులు పూర్తి చేయాలని ఆదేశించారు.శిక్షణ అనంతరం చిన్న నీటి వనరుల గణన ప్రారంభం కానుందని తెలిపారు.సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాయమైన మనిషి అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు తెలంగాణ గొంతుక
- తెల్లవారు జామున కన్నుమూత
- రేవంత్, కేసీఆర్, చంద్రబాబు విచారం
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం





**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట) :** మనిషిన్నవాడు మాయమై పో యాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పో యారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలా గూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడి పోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గు ర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణిం చారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగా ణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూ లిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## ఆస్పత్రికి తీసుకుని వచ్చేసరికే మృతి..

కవి అందెశ్రీ రణపై గాంధీ వైద్యులు వివరణ ఇచ్చారు. అస్వస్థతకు గురైన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీని సోమవారం ఉదయం 7.20 గంటలకు గాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చారని వైద్యుడు సునీల్ కుమార్ తెలిపారు. అప్పటికే ఆయన గుండెపోటుతో చనిపోయారని చెప్పారు. 'మా దగ్గరికి వచ్చేటప్పటికే ఆయన చనిపోయి 5 లేదా 6 గంటలు అయినట్లు ఉంది. అందెశ్రీకి 15 సంవత్సరాలుగా రక్తపోటు ఉంది. దీనికి సంబంధించిన మందులను నెలరోజులుగా ఆయన వాడటం లేదని తెలిసింది. 3 రోజులుగా ఆయాసంతో బాధపడుతున్నారు. రాత్రి భోజనం చేశాక మామూలుగానే పడుకున్నారు. ఉదయం వెళ్లి చూస్తే కిందపడి ఉన్నారని కుటుంబ సభ్యులు చెప్పారని సునీల్ కుమార్ తెలిపారు.

## భౌతిక కాయం వద్ద కిషన్ రెడ్డి నివాళి

అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీతో పాల్గొనే అవకాశం తనకు వచ్చిందని గుర్తుచేశారు. తనతో పాటు పోరుయాత్రలో చాలా సభల్లో ఆయన పాల్గొనేవారని చెప్పుకొచ్చారు. చాలాసార్లు తమ ఇంటికి వచ్చి సమకాలీన అంశాలు, రాజకీయాల పై చర్చించామని గుర్తుచేశారు. అలాగే అందెశ్రీ తనకు సలహాలు కూడా ఇచ్చేవారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ నివాసానికి కిషన్‌రెడ్డి వెళ్లి ఆయన పార్థీవదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందెశ్రీతో తనకు ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 'మాయమైపోతున్నడమ్మ మనిషన్న వాడు, జయ జయహే తెలంగాణ' వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో రాశారని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిని తెలంగాణ సమాజం, కవులు, కళాకారులు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పుకొచ్చారు. అనేక విషయాలను ముక్కుసూటిగా చెప్పే గొప్ప వ్యక్తిత్వం అందెశ్రీదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులపై పరిశోధన చేసి పుస్తకం రాయాలనే సంకల్పంతో ఆయన అనేక పరిశోధనలు చేశారని వివరించారు. దురదృష్టవశాత్తూ ఆ పుస్తకం పూర్తి కాకుండానే వారు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంటే అందెశ్రీకి ఎంతో అభిమానం ఉందని తెలిపారు. చాలా పేదరికం నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి ఆయన వచ్చారని వివరించారు.







# విధిలో రక్షణ, కుటుంబానికి భరోసా

- హెూంగార్డులకు బీమాపై అవగాహన
- రూ. 40 లక్షల ప్రమాద బీమా, రూ. 33 లక్షల ఆరోగ్య బీమా సదుపాయాలపై వివరణ




**వికారాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండే పోలీసు హెూంగార్డులకు ఆర్థిక రక్షణ, కుటుంబ భరోసా కల్పించడం లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మరియు బజాజ్ అలయన్స్ వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు హెూంగార్డులకు ప్రమాద భీమా మరియు ఆరోగ్య భీమా సదుపాయాలపై పూర్తి వివరణ ఇవ్వడం జరిగింది. ఎస్పీ నారాయణ రెడ్డి కీలక సూచన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదాలు ఎప్పుడైనా ఊహించకుండా సంభవించవచ్చని, అటువంటి క్లిష్ట సమయాల్లో బీమా సౌకర్యం లేకపోతే ఆర్థికంగా, మానసికంగా తీవ్ర సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. "బీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా కలిగిస్తుంది" అని ఆయన ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తగా బీమా కలిగి ఉండాలని, జీవిత బీమాలు కలిగి ఉండడం వల్ల కుటుంబ యజమాని మరణిస్తే అతనిపై ఆధారపడ్డ వారికి ఆర్థిక సహాయం చేకూరుతుందని తెలిపారు. బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పిస్తున్న ఈ సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని, ఎవరి ప్రోద్బలం లేకుండా స్వచ్ఛందంగా బీమా చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

## బీమా సదుపాయాల వివరాలు

బ్యాంకు మరియు బీమా సంస్థల అధికారులు హెూంగార్డులకు అందుబాటులో ఉన్న ముఖ్యమైన సదుపాయాలను వివరించారు: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో హెూమ్ గార్డులకు జీతం ఖాతా ఉండి, నెలలో కనీసం ఒక్కసారైనా ఏటీఎం కార్డును ఉపయోగించి కొనుగోలు జరిపి ఉన్నప్పుడు, ఖాతాదారుడు ఏదైనా ప్రమాదంలో మరణిస్తే, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు రూ. 40 లక్షల వరకు బీమా పరిహారం పొందవచ్చు. ఆరోగ్య బీమా ప్రతి సంవత్సరం రూ. 11,650 హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తే, కుటుంబంలోని నలుగురు సభ్యులకు (భార్య/భర్తతో పాటు ఇద్దరు పిల్లలు) బీమా వర్తిస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగితే సభ్యులకు రూ. 33 లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తిస్తుందని వివరించారు. ఈ ప్లాన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం సభ్యులకు పది వేల రూపాయల వరకు ఔట్-పేషెంట్ డిపార్ట్‌మెంట్ సదు-పాయం కూడా అందుబాటులో ఉంటుందని చెప్పారు.

## ఆర్థిక క్రమశిక్షణపై సూచన

ఎస్పీ నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సులభంగా డబ్బు సంపాదించాలనే కోరికతో మట్కా, జూదం, ఆన్‌లైన్ గేమ్స్, లాటరీ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరికీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ బి. రాములు నాయక్, ఏఆర్ డీఎస్పీ వీరేష్, హెచ్‌డీఎఫ్‌సీ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రావు, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ పృథ్వీ అంబాటి, మేనేజర్ ఎం. బాలకృష్ణ, బజాజ్ అలయన్స్ రీజనల్ హెడ్ ప్రకాష్ రెడ్డి, హెచ్‌డీఎఫ్‌సీ మేనేజర్ కే. పవన్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ డేవిడ్ విజయ్ కుమార్, ఆర్ఎస్ఐలు శ్రీశైలం, శివ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవనోపాధికి భరోసా

- కొంటూరు చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే రోహిత్ రావు

**మెదక్, నవంబర్ 10 (మనసులో మాట):**

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి పెంపు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రకటించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేస్తూ, అర్హులైన ప్రతి నిరుపేదకు 'ఇందిరమ్మ ఇళ్లు' నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. సోమవారం ఎమ్మెల్యే రోహిత్ రావు రాజ్ పల్లి, మల్కాపూర్ తండా, కోమ్ టూర్ గ్రామాలలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. కోంటూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.35 వేల కోట్లు రుణమాఫీ చేసి ఆదుకుందని తెలిపారు. కొత్తగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు, గృహ లక్ష్మి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వివరించారు. పేదలకు సన్న బియ్యంతో కడుపు నింపుతున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం 100% రాయితీతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోంటూరులో



పంపిణీ: మెదక్ మండలం కోంటూరు పెద్దచెరువులో మత్స్య శాఖ అధికారుల సమక్షంలో 1,84,500 చేప పిల్లలను ఆయన విడుదల చేశారు. నియోజకవర్గ పరిధిలోని 546 చెరువులు, కుంటలలో మొత్తం 211.39 లక్షల చేప పిల్లలను (రూ.200.88 లక్షల విలువైనవి) సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 39 పెరినియల్ చెరువులలో 80-100ఎంఎం సైజు గల 63.28 లక్షల పిల్లలు, 507 సీసనల్ చెరువులలో 35-40ఎంఎం సైజు గల 148.10 లక్షల పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 1728 చెరువులు, కుంటలు, పోచారం, హల్దీవాగు ప్రాజెక్టులలో కలిపి రూ.488.75 లక్షల విలువగల 550.88 లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. మెదక్ నియోజకవర్గంలోని 98 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో గల 6762 సభ్యులకు జీవనోపాధి కలుగుతుందని, తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, జిల్లా ప్రజలకు తాజా చేపల మాంసం పుష్కలంగా లభిస్తుందని, వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు కూడా సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని వివరించారు.

### పర్యాటక కేంద్రంగా కొంటూరు చెరువు

మండలాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రకటన చేస్తూ.. కొంటూరు చెరువును సుందరీకరించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే రోహిత్ రావు హామీ ఇచ్చారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం సకాలంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎం రామకృష్ణ, అధ్యక్షులు ఎల్ల బోయిన ప్రశాంత్, డైరెక్టర్లు జి దేవేందర్, జి అంజయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు

- కరీంనగర్ ఎంపీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వాట్సాప్ పోస్టులు
- షేక్ మౌలాలి పై పోలీసులకు బీజేపీ ఫిర్యాదు
- చట్టపరమైన చర్యలకు డిమాండ్



**ఖమ్మం, నవంబర్ 10 (మనసులో మాట):**

భారతీయ జనతా పార్టీ (బిజెపి) జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై వాట్సాప్‌లో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారంటూ ఖమ్మంకు చెందిన ఒక వ్యక్తిపై బిజెపి నాయకులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బిజెపి ఖమ్మం 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ ఆధ్వర్యంలో నాయకులు ఖమ్మం 1 టౌన్ సీఐని కలిసి ఈ మేరకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. స్థానిక బైపాస్ రోడ్డు ఏరియా, వేణుగోపాల్ నగర్ రోడ్డు నెంబర్ 1 లో నివాసముంటున్న షేక్ మౌలాలి బండి సంజయ్ కుమార్ పైన వ్యక్తిగత దూషణలు చేస్తూ, ఆయన ఫోటోను సామాజిక మాధ్యమాల (వాట్సాప్) గ్రూపులలో పెట్టి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని బిజెపి నాయకులు ఆరోపించారు. పోస్టులు బండి సంజయ్ కుమార్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మరియు రెచ్చగొట్టే విధముగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అందువల్ల, షేక్ మౌలాలిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా బిజెపి నాయకులు సీఐని కోరారు. ఈ కార్యక్రమంలో 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్‌తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా, జిల్లా నాయకులు మంద సరస్వతి, పొట్టిమూతి జనార్దన్, బండారు శ్రీనివాస్, మండల నాయకులు పాలేపు రాము, పొట్టిమూతి వాణి, ఊరుకొండ ఖాదర్, మేడ సంపత్, బొల్లోజు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య



**మంచిర్యాల, నవంబర్ 10 (మనసులో మాట):**

మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమ వారం జిల్లాలోని భీమారం మండలంలోని ఓ. బి.లు, వి. ఓ. ఎ. లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మకు అక్షరామాల కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమం లో భాగంగా నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించుట కొరకు వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే ఈ కార్యక్రమంను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓ . బి.లు, వి . ఓ . ఎ.లకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సి.ఆర్. పి. లచే శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని, అంకితభావంతో అందరూ కలిసి విజయవంతం చేసి జిల్లాను అక్షరాస్యతలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం , జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ఏ పీ ఎం శ్రీనివాస్ గౌడ్ , మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సుప్రీం కోర్టు మార్గదర్శకాలతో వీధి కుక్కల నియంత్రణ

- వరంగల్ మేయర్ గుండు సుధారాణి

**వరంగల్, నవంబర్ 10 (మనసులో మాట):**

వరంగల్ నగరంలో వీధి కుక్కల సంచారాన్ని నియంత్రించడానికి సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జన సంచార ప్రాంతాల్లో కుక్కలు సంచరించకుండా అనిమల్ వెల్ఫేర్ బోర్డు నిబంధనలను తప్పక పాటించాలని ఆమె సూచించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో వీధి కుక్కల నియంత్రణపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించుటకు ఆమె తగు సూచనలు చేశారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిందని, అందుకు అనుగుణంగా నగరంలోని పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ఆసుపత్రులు, పార్కులు, ఆలయాలు తదితర జన సమూహ ప్రాంతాలలో వీధి కుక్కలు సంచరించకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ నేపథ్యంలో, అనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా వారి సూచనలను పరిగణలోకి తీసుకొని బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్లలో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ పనిని సమన్వయంతో నిర్వహించడానికి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ మరియు శానిటేషన్ విభాగాలు కలిసి పనిచేయాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్.ఈ. సత్యనారాయణ, సి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ రాజారెడ్డి, సి.హెచ్.ఓ. రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం.హెచ్.ఓ. డాక్టర్ రాజేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.




# రేణికుంటలో సైకిళ్ల పంపిణీ

**రేణికుంట, నవంబర్ 10 (మనసులో మాట):**

మోదీ గిఫ్ట్ పేరిట జాతీయ బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిళ్లను సోమవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది పంపిణి చేశారు. రవాణా సౌకర్యాలు లేక పాఠశాల కు రానటువంటి విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశ్యం లో భాగంగా బండి సంజయ్ సైకిల్ లను ఉచితంగా ఇస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. సైకిల్ లే కాకుండా పరీక్ష రుసుం కూడా కేంద్ర మంత్రే చెల్లిస్తున్నాడని తెలిపారు. 10 వ తరగతి లో అత్యధిక మార్కులు సంపాదించి కేంద్ర మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు.ఉచితంగా సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు యాదవ్, జిల్లా ఓబీసీ ఈసి సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,మండల నాయకులు జంగ సునీల్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్, తమ్మనివేణి మహేష్,వర్ణ దేవేందర్ రెడ్డి,మారం శివ, రేగూరి సుగుణాకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ చైర్మన్ గోనెల కవిత, పాఠశాల సిబ్బంది, విధార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, నవంబర్ 10 (మనసులో మాట):**



ఆయిల్ పామ్ సాగును వ్యవసాయ సహకార సంఘాలు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తృత పరిచే దిశగా,రైతులను వ్యవసాయ శాఖ, అధికారులు,సహకార సంఘాల, మండల చైర్మన్ లు ప్రోత్సహించాలని, అధిక సంఖ్యలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాలలో రాబోయే యాసంగి సీజన్ లో ఆయిల్ పామ్ పంట వేయించాలని అన్నారు. యాసంగి సీజన్ లో 2000 ఎకరాలకు తగ్గకుండా ఆయిల్ పామ్ పంట విస్తరణ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం అవుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ,6 నుంచి 8 నెలల లోపు నిర్మాణం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని, నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లు వరకు రాబడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న , మిర్చి, కూరగాయలు, వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని , వరి, పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్ సాగుతో చేకూరే ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సోనాటైప్ జీసీసీ ప్రారంభం

## సైబర్ సెక్యూరిటీ ఆవిష్కరణలకు, యువతకు ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత

**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

ప్రముఖ సాంకేతిక సంస్థ సోనాటైప్ హైదరాబాద్‌లో తమ ప్రతిష్ఠాత్మక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను (జీసీసీ) సోమవారం ప్రారంభించింది. ఈ కేంద్రం ఏర్పాటుతో హైదరాబాద్ నగరం సైబర్ సెక్యూరిటీ మరియు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి రంగంలో అంతర్జాతీయ ఆవిష్కరణలకు మరో కేంద్రంగా మారనుంది. ఈ కొత్త జీసీసీ ద్వారా స్థానిక మానవ వనరుల అభివృద్ధి, యువతకు భారీగా ఉద్యోగావకాశాల కల్పన మరియు సైబర్ సెక్యూరిటీ రంగంలో అత్యాధునిక ఆవిష్కరణలకు సోనాటైప్ సంస్థ ప్రాధాన్యత ఇవ్వనుంది. సోనాటైప్ సంస్థ స్థానిక ఇంజనీర్లలో నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేయనుంది. ఇందులో భాగంగా శిక్షణ కార్యక్రమాలు: ఇంజనీర్లకు శిక్షణ, పరిశోధన మరియు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. సాంకేతిక భాగస్వామ్యం: స్థానిక పరిశ్రమలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా తెలంగాణలో టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడనుంది. సంస్థ ప్రతినిధి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "సోనాటైప్‌తో భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్ సైబర్



సెక్యూరిటీ రంగంలో కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం అవుతుంది" అని తెలిపారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడంలో సోనాటైప్ వంటి సంస్థలు కీలక పాత్ర పోషించనున్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్, దేశీయ టెక్ రంగంలో హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది.

## కేజీబీవీ పాఠశాల తనిఖీ



**జూలూరిపాడు, నవంబర్ 10 (మనసులో మాట):**

జూలూరుపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు. ఈ సందర్భనలో ఆయన విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యా స్థాయి, వసతి, భోజనం మరియు రోజువారీ జీవన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా క వంటగదిలో వంట కోసం ఉపయోగించే సామాగ్రిని, వంట పాత్రలను, పదార్థాల నిల్వ పద్ధతులను, ఆహార తయారీ సమయంలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాగంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశాంతమైన, భద్రమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థుల అభ్యాసంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, మౌలిక సదుపాయాల పరంగా ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బోధన బోధ నేతల సిబ్బంది మరియు విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ అభివృద్ధి కై తరలిరండి

### వాల్‌పోస్టర్ విడుదల



**కొడంగల్, నవంబర్ 10 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా కొడంగల్ అభివృద్ధి కై తరలిరావాలని కేడీపీ జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో గోడపత్రిక విడుదల చేశారు. అనంతరం కెడిపి జేఏసీ కొ-కన్వీనర్లు గంటి సురేష్, యు.రమేష్ బాబు, నరేందర్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ కొడంగల్ అభివృద్ధి సాధ్యం కాదని, కొడంగల్ అభివృద్ధి కోసం కెడిపి జెఏసి ఆధ్వర్యంలో గత నెలరోజుల నుంచి జరుగుతున్న పోరాటం లో నియోజకవర్గ ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కొడంగల్ అభివృద్ధి కోసం మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు కొడంగల్ హెడ్ క్వార్టర్ లోనే నిర్మించాలని, దీనికి నియోజకవర్గ ప్రజల గొంతులు కలపాలని,స్వచ్ఛందంగా ప్రతి పౌరుడు ముందుకు వచ్చి పోరుజేయాలనీ పిలుపునిచ్చారు. ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే, అభివృద్ధి కోరుకునే ప్రతిఒక్కరూ కెడిపి జేఏసీ పోరులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భీమరాజు,మాసాని వెంకటయ్య, గౌసన్,షాకీర్, లోకేష్, చంద్రశేఖర్, బాబుమియా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

### క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు తప్పవని వైద్యాధికారి హెచ్చరిక



**మహబూబాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని కీర్తి ప్రైవేట్ ఆసుపత్రి (మహబూబాబాద్), శ్రీ శ్రీనివాస ఆసుపత్రి (కేసముద్రం)లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలు, డాక్టర్ల వివరాలు, సేవల ధరల ప్రదర్శన వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ.. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, యునాని, ఆయుర్వేద, యోగ, ఫిజియోథెరపీ సెంటర్లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రులు పాటించాల్సిన ముఖ్య నియమాలను ఆయన స్పష్టం చేశారు: కన్సల్టింగ్ డాక్టర్ల వివరాలు మరియు వారి సర్టిఫికెట్‌లు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రులు అందించే సేవలకు తీసుకునే రుసుముల ధరల పట్టిక అందరికీ స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. లింగ నిర్ధారణపై హెచ్చరిక: గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం లేదా ఆడ/మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కే. ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె. వి. రాజు, హెచ్ఈఓ లోక్య, ఎల్‌డీ కంప్యూటర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జా

- చెరువుల విస్తీర్ణం పెరిగి మునుగుతున్న నివాసాలు
- హైడ్రా ప్రజావాణికి 47 ఫిర్యాదులు
- చర్యలకు అదనపు కమిషనర్ ఆదేశం



**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

నగరంలో పార్కుల నామరూపాలు మార్చడం, ప్రభుత్వ భూములను కబ్జా చేయడం, చెరువుల విస్తీర్ణం పెరిగి నివాసాలు మునిగిపోవడం వంటి అంశాలపై సోమవారం జరిగిన హైడ్రా ప్రజావాణికి మొత్తం 47 ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా లేఅవుట్‌లలో పార్కుల కోసం కేటాయించిన స్థలాలను కాపాడాలని పౌరులు హైడ్రా అధికారులను కోరారు.

### ఫిర్యాదులు ఇలా..

పార్కుల ఆక్రమణ: పార్కుల్లో ఆలయాలు నిర్మించి, పక్కనే చిన్న దుకాణాలు (మాల్గీలు) ఏర్పాటు చేసి వ్యాపారాలు చేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. లేఅవుట్‌లలో పార్కుల కోసం కేటాయించిన స్థలాలన్నింటికీ వెంటనే ఫెన్సింగ్‌లు వేసి కాపాడాలని పౌరులు విజ్ఞప్తి చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని బాగ్‌లింగంపల్లి డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న 1300 గజాల పిల్లల పార్కు కబ్జాకు గురైందని, అక్కడ స్టీల్, ఐరన్ దుకాణాలు, సర్వీసింగ్ సెంటర్లు పెట్టి వ్యాపారం చేసుకుంటున్నారని నివాసితులు వాపోయారు. జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, రావిర్యాల విలేజ్‌లోని తెలంగాణ హౌసింగ్ బోర్డు కాలనీలో ఖాళీ స్థలాలు కబ్జాలకు గురై, పార్కుల్లో మందిరాలు కడుతున్నారని, షెడ్డులు వేసి అద్దెలకు ఇస్తున్నారని నివాసితులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, అల్వాల్ మండలం, మచ్చబొల్లారం గ్రామం, సర్వే నంబరు 188లో ఉన్న 30 గుంటల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని బాలాజీ ఎన్‌క్లేవ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఈ స్థలాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి కేటాయించాలని కోరారు.

### చెరువుల సమస్యలు, నివాసాల ముంపు

పలు చెరువుల విస్తీర్ణం పెరిగిపోవడం వల్ల ఎగువ భాగంలో ఉన్న నివాసాలు మునిగిపోతున్నాయని పౌరులు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పెద్దచెరువు విస్తీర్ణం ఏటా పెరుగుతోందని, గతంలో నీటిని బయటకు పంపే తూములను పూర్తిగా మూసివేయడం, అలుగు ఎత్తును పెంచడం వల్ల ముురుగు, వర్షపు నీరు ఎగువ భాగంలో ఉన్న ప్లాట్లను ముంచెత్తుతున్నాయని ప్లాట్ యజమానులు ఫిర్యాదు చేశారు. అలుగు ఎత్తును తగ్గించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, రావిర్యాల విలేజ్‌లో కూడా ఇదే పరిస్థితి ఉందని అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. ఓల్డ్ అల్వాల్ సర్వే నంబరు 576లో క్వారీ కోసం తవ్విన గుంతల్లో మురుగు నీరు చేరి దుర్గంధభరితంగా మారాయని గంగ అవెన్యూ రెసిడెంట్స్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఈ గుంతలను పూడ్చి పార్కులుగా అభివృద్ధి చేయాలని వారు కోరారు. హైడ్రా ప్రజావాణికి అందిన మొత్తం 47 ఫిర్యాదులను హైడ్రా అదనపు కమిషనర్ శ్రీ ఎన్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ ఫిర్యాదుల పరిష్కార బాధ్యతలను ఆయన సంబంధిత అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులను కాపాడే విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించినట్లు సమాచారం.

## రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 10 (మనసులో మాట):**

2025- 26 సంవత్సరానికి గాను వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు సంక్షేమం కోసం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతుల సౌకర్యం కొరకు కంట్రోల్ రూమ్ నం.6303928682 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 1967, 1800 4250 0333 నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు అవసరమైన కొనుగోలు కేంద్రాల సమాచారం అందించడంతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు.



## హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు!

**నిజామాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

నిజామాబాద్ పట్టణంలోని ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో సోమవారం రోజున జిల్లా ఆహార భద్రతా అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో పలు హోటళ్లలో తీవ్రమైన ఉల్లంఘనలు గుర్తించిన అధికారులు, సంబంధిత హోటళ్లకు నోటీసులు జారీ చేసి, చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు. జిల్లా ఆహార భద్రతా అధికారిణి టి. సునీత, మరియు ఆహార భద్రతా అధికారిణి జి. నవిత సంయుక్తంగా ఈ తనిఖీలను చేపట్టారు. పలు రెస్టారెంట్లు సరైన పరిశుభ్రత ప్రమాణాలను పాటించడం లేదని గుర్తించారు. ఆహార పదార్థాల తయారీలో నిషేధించబడిన ఉప్పు మరియు నిషేధిత సింథటిక్ ఆహార రంగులను ఉపయోగించడం గమనించారు. కొన్ని వంటకాల్లో హానికర రంగులు కలిపిన ఆహార పదార్థాలను గుర్తించి, వాటిని అధికారులు తక్షణమే పారవేయించారు. పచ్చి మాంసం నిల్వ ఉంచే ఫ్రీజర్ల యొక్క ఉష్ణోగ్రతను సరిగా నిర్వహించకపోవడం గుర్తించారు.

### అధికారుల చర్యలు, హెచ్చరిక

తనిఖీలలో లోపాలు గుర్తించిన హోటళ్లకు అధికారులు వెంటనే నోటీసులు జారీ చేశారు. ఉల్లంఘనలు అనుమానం వచ్చిన పలు ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించడం జరిగింది. సేకరించిన నమూనాలను రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు. ల్యాబ్ నివేదికలు వచ్చిన అనంతరం, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి రెస్టారెంట్ తప్పనిసరిగా సరైన పరిశుభ్రతను పాటించాలని మరియు నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని అధికారులు సూచించారు. నిబంధనలు పాటించని యెడల వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వాస్తవ పరిస్థితులపై అవగాహన పెంచుకోండి

- సివిల్ సర్వీసెస్ అధికారులకు కలెక్టర్ రాహుల్ శర్మ దిశానిర్దేశం
- పలిమెల, మహా ముత్తారం మండలాల్లో క్షేత్రస్థాయి పర్యటనకు ఏర్పాట్లు
- నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్‌లపై ప్రత్యేక దృష్టి



**భూపాలపల్లి, నవంబర్ 10 (మనసులో మాట):**

గ్రామ స్థాయి పరిపాలనా విధానాలు, ప్రభుత్వ పథకాల అమలు మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో శిక్షణా సివిల్ సర్వీసెస్ అధికారులతో పాటు విద్యా, వైద్య, వ్యవసాయం, మహిళా, శిశు సంక్షేమం, డీఆర్డీఓ, ప్రణాళిక శాఖల అధికారులతో ఆయన ముఖ్యమైన సమావేశం నిర్వహించారు.

### క్షేత్రస్థాయి అనుభవమే కీలకం

ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులపై ప్రత్యక్ష అనుభవం పొందడం అత్యంత అవసరమని సూచించారు. ఇందుకోసం వారు ఫీల్డ్ లెవల్ ఫంక్షనరీలతో సమన్వయం చేసుకుంటూ, గ్రామాలలోని ప్రజలతో నేరుగా సంభాషణ (ఇంటరాక్షన్) జరపాలని కోరారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు, సమస్యల గుర్తింపు మరియు వాటి తక్షణ పరిష్కారంపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన ఉద్బోధించారు. శిక్షణా అధికారులు పలిమెల మరియు మహా ముత్తారం మండలాల్లో అధికారులతో కలిసి ప్రాంతాలను సందర్శించి, మహిళా సంఘాలు, రైతులు, యువతతో ఇంటరాక్షన్ కావాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు.

### నీతి ఆయోగ్ 'యాస్పిరేషన్ బ్లాక్స్' పై దృష్టి

పలిమెల మరియు మహా ముత్తారం మండలాలను నీతి ఆయోగ్ 'యాస్పిరేషన్ బ్లాకులుగా' ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో, ఈ రెండు మండలాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ బ్లాక్‌లకు సంబంధించి ఐదు సెక్టార్లకు 49 ఇండికేటర్లు, 81 పారామీటర్లను నిర్దేశించినట్లు వివరించారు. ఈ రెండు మండలాల్లో క్షేత్రస్థాయి పర్యటన జరపడానికి 12 మంది అధికారులు రెండు బృందాలుగా వెళ్లనున్నారని, ఈ పర్యటనకు సంబంధించి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలియజేశారు. అలాగే, జిల్లాలో 76 శాతం అడవులు విస్తరించి ఉన్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలను తెలుసుకుని, వాటిని ఆచరణలోకి తీసుకువెళ్లే విధంగా యంత్రాంగానికి తగిన సూచనలు చేయాలని కలెక్టర్ సివిల్ సర్వీసెస్ అధికారులకు సూచించారు. ఈ అధికారుల పర్యటనకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సర్వీసెస్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీఈఓ రాజేందర్, వ్యవసాయ అధికారి బాబూరావు, డీఆర్డీఓ బాల కృష్ణ, సీపీఓ బాబూరావు పాల్గొన్నారు.

# పంటల సేకరణ సజావుగా జరగాలి

- వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలి
- ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, నవంబర్ 10 (మనసులో మాట):**

ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు. మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాలన్నారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉ ంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎర్లీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎర్లీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ మానవహారం



**కరీంనగర్, నవంబర్ 10 (మనసులోమాట):**

కరీంనగర్‌లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న 8500 కోట్లు విలువైన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ నగర కార్యదర్శి యోగేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకున్నప్పటికీ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులో తీవ్ర ఆలస్యం జరగడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని విమర్శించారు. ప్రైవేట్ డిగ్రీ, వృత్తివిద్య కళాశాలలు రెండు సార్లు తరగతులకు తాళాలు వేసే పరిస్థితి రాష్ట్రంలో ఎన్నడూ చూడలేదని, ఇది పూర్తిగా ప్రభుత్వ విద్యావ్యతిరేక విధానాల ఫలితమని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ బకాయిల కారణంగా ప్రభుత్వ కళాశాలలు, యూనివర్సిటీలు కూడా విద్యార్థుల నుంచి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల మాదిరిగా భారీ ఫీజులు వసూలు చేస్తున్నాయని యోగేష్ ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యమనే పేరుతో విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నట్టుగా ఈ ప్రభుత్వ నిర్ణయాలు ఉ న్నాయని, 8500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజల్లో తిరగనీయకుండా ఎక్కడపడితే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలకు సిద్ధమవుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విగ్నేష్, వంశీ, విష్ణు, థామస్, అభి, కోషిక్, మనోజ్, శివ సాయి, నిఖిల్, ప్రశాంత్, ఆకాష్, మురళి, రాజేష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 10 (మనసులో మాట):**

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లిలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

### మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై పేర్లు రాయించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం, ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉ న్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇండ్ల నిర్మాణంపై అధికారులు అవగాహనా కల్పించి, పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సందర్శనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, నాయబ్ తహశీల్దార్ మురళి, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు

- రోడ్ల మరమ్మతులు వేగవంతం చేయాలి
- కలెక్టర్ ప్రావీణ్య




**సంగారెడ్డి, నవంబర్10 (మనసులో మాట):**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ పనులు ను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరంజిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు ... ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి పరిధిలోని రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. టెండర్లు పూర్తయిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించోదన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు బిఎల్ఓ లను బిఎల్ఓ సూపర్వైజర్లను సరిగా మానిటర్ చేయకపోవడం వల్ల అనుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడం లేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఇంకా కొంతమంది బిఎల్వోలు తమ ఆన్లైన్ ఆప్ లో ఇప్పటికీ లాగిన్ కాలేదని అలాంటి సమస్యలు ఇకముందు పునరావృతం కావద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో టి ఎస్ బి పాస్ కింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాసిల్దార్ల నుండి మున్సిపల్ కమిషనర్ల నుండి కలెక్టరేట్కు వచ్చే ఫైళ్ళలో పూర్తి సమాచారంతో పంపాలనిఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ,డిఆర్ఓ పద్మజ రాణి, ,సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వేగంగా, పారదర్శకంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిర్ధారించి, పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూభారతి సహా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 108 దరఖాస్తులు అందాయని, వాటిని శాఖల వారీగా త్వరితగతిన పరిశీలించి పురోగతి వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత, కవి అందే శ్రీ మరణవార్తపై కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు రెండు నిమిషాల మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో స్రవంతి, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రాప్ వెల్ సీడ్స్ పై అవగాహన



**గజ్వేల్, నవంబర్ 10 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని బంద నర్సంపల్లి గ్రామంలో సోమవారం రోజున క్రాప్ వెల్ సీడ్స్ వారి వరి సంపూర్ణ అనే రకం పైన షాదుల్ వ్యవసాయ పొలంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. క్రాప్ వెల్ సీడ్స్ ప్రతినిధి విజయ్ కాంత్ ఏ ఎస్ ఎం మాట్లాడుతూ, క్రాప్ వెల్ వారి వరి సంపూర్ణ అను రకం 120 నుండి 125 రోజులకు కోతకు వచ్చి మంచి దిగుబడిని ఇస్తుందన్నారు.రైతు షాదుల్ మాట్లాడుతూ,క్రాప్ వెల్ సీడ్స్ వరి సంపూర్ణ తక్కువ రోజులకు కోతకు రావడమే కాకుండా అధిక దిగుబడినిస్తుంది. మంచి ఆకర్షణీయమైన గింజ ఉండడం వలన,మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్లు లక్ష్మారెడ్డి బంద నర్సంపల్లి గ్రామ రైతులు వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణికి ప్రాధాన్యతనివ్వాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, నవంబర్ 10 (మనసులో మాట):**

కార్తీక సోమవారం సందర్భంగా ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో నిర్వహించిన లక్ష బిల్వార్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే స్వయంగా శివలింగానికి బిల్వదళాలతో పూజలు చేసి భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన, “శివయ్య కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సూర్యప్రకాశ్, స్థానిక భక్తజనులు పాల్గొన్నారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# వరుస నష్టాలకు బ్రేక్

## లాభాల బాట పట్టిన దేశీయ స్టాక్ మార్కెట్లు!

## అంతర్జాతీయ సానుకూలతలు, ఐటీ, ఫార్మా కొనుగోళ్ల జోష్

**బిజినెస్ బ్యూరో, నవంబర్ 10 (మనసులో మాట):**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడు రోజులు నష్టాలను చవిచూసిన అనంతరం, నేడు బలమైన లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన సానుకూల సంకేతాలు, ముఖ్యంగా ఐటీ, ఫార్మా రంగాల స్టాక్స్‌లో పెరిగిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు పుంజుకున్నాయి. సోమవారం మార్కెట్ సెంటిమెంట్‌లో సానుకూలత రావడానికి ప్రధానంగా అమెరికా రాజకీయ పరిణామాలు కారణంగా నిలిచాయి. అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్‌కు ముగింపు దశకు చేరుకుందనే వార్తలు అంతర్జాతీయ మదుపరుల్లో ఆందోళనను తగ్గించాయి. దీని ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్కెట్లతో పాటు మన దేశీయ సూచీలు కూడా భారీగా లాభపడ్డాయి.




### సెన్సెక్స్, నిఫ్టి ఇలా..

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ఉదయం స్వల్ప నష్టాల్లో 83,198.20 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,216.28) ప్రారంభమైనప్పటికీ, వెంటనే పుంజుకుని లాభాల బాట పట్టింది. రోజంతా కొనుగోళ్ల మద్దతు బలంగా ఉండటంతో, చివరికి 319.07 పాయింట్ల లాభంతో 83,535.35 పాయింట్ల వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (%చీూజు%) నిఫ్టీ సైతం ఉత్సాహంగా ట్రేడ్ అయ్యి, 82.05 పాయింట్ల లాభంతో 25,574.35 వద్ద ముగిసింది. మార్కెట్ తిరిగి పుంజుకోవడంతో మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ గణనీయంగా పెరిగింది. ఈరోజు ఒక్కరోజే సుమారు రూ.2 లక్షల కోట్లు పెరిగి, మొత్తం విలువ రూ.468 లక్షల కోట్లకు చేరింది. ఇది మార్కెట్‌లో పెట్టుబడిదారుల విశ్వాసం పెరగడాన్ని సూచిస్తోంది.

### లాభపడిన, నష్టపోయిన షేర్లు

ఈరోజు ట్రేడింగ్‌లో రంగాల వారీగా చూస్తే, ఐటీ మరియు ఫార్మా రంగాలు మార్కెట్‌కు ప్రధానంగా మద్దతుగా నిలిచాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్ టీఎంపీవీ షేర్లు లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటివి నష్టపోయాయి. మార్కెట్ లాభాలతో ముగిసినప్పటికీ, కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువ స్వల్పంగా బలహీనపడింది. రూపాయి విలువ: డాలరుతో రూపాయి మారకం విలువ 88.71 వద్ద ఉంది. అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్‌లో చమురు మరియు బంగారం ధరలు ఇలా ఉన్నాయి. బ్రెంట్ క్రూడ్ చమురు బ్యారెల్ ధర 64.09 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం: ఔన్స్ ధర 4082 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### నిపుణుల విశ్లేషణ

"అంతర్జాతీయ మార్కెట్లలో ముఖ్యంగా అమెరికాలో స్థిరత్వం ఏర్పడటంతో పాటు, దేశీయంగా ఐటీ రంగ షేర్లు మంచి కొనుగోళ్లను చూశాయి. రానున్న రోజుల్లో కూడా అంతర్జాతీయ ఆర్థిక డేటా మరియు త్రైమాసిక ఫలితాల ఆధారంగా మార్కెట్ ఒడిదొడుకులకు లోనయ్యే అవకాశం ఉంది, అయినప్పటికీ దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ప్రస్తుత లాభాలు కొంత ఊరటనిచ్చాయి," అని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.



# మరోమారు పెరిగిన బంగారం ధరలు

## 24 క్యారెట్ల బంగారం ధర 1,23,220కి చేరిక

**హైదరాబాద్, నవంబర్ 10 (మనసులో మాట):**

ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర సోమవారం మళ్లీ పెరిగింది. తీసుకుంది. 10వతేదీ ఉదయం 9 గంటల తర్వాత బంగారం ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 23, 220కి చేరింది. గతంతో పోల్చుకుంటే దాదాపు రూ.1200 పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 11, 950కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ.1100 పెరిగింది.ఇటీవల ధర బాగా తగ్గడంతో కొనుగోళ్లు పెరగడమే ఈ పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఇక, ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 23, 370కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 13, 100కి చేరుకుంది.ఇక వెండి ధరల్లో కూడా భారీ పెరుగుదల నమోదైంది. కేజీకి 2,500 రూపాయల మేర వెండి ధర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1, 67, 000గా ఉంది. ఇక, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1, 55, 000గా ఉంది. పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు మిాక్షించుకోవాల్సి ఉంటుంది.

# భారతీయ యూజర్లకు ఏఐ ఫీచర్ల పండగ

- ఉచితంగా ప్రీమియం చాట్‌బాట్ సేవలు!
- జియో యూజర్లకు జెమినీ ప్రో 18 నెలలు
- ఎయిర్‌టెల్ కస్టమర్లకు పర్‌ప్లెక్సిటీ ప్రో ఏడాది పాటు ఉచితం




**బిజినెస్ బ్యూరో, నవంబర్ 10 (మనసులో మాట):**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఇప్పుడు కేవలం సందేహాలను నివృత్తి చేసే చాట్‌బాట్‌ల స్థాయిని దాటి, కోడింగ్ రాయడం, అత్యాధునిక ఫోటోలు, వీడియోలను సృష్టించడం వంటి అనేక రంగాలలో కీలక పాత్ర పోషిస్తోంది. విద్యార్థుల నుంచి ఉద్యోగులు, రచయితలు, డిజైనర్ల వరకు ప్రతి ఒక్కరి పనిలోనూ ఏఐ తప్పనిసరి భాగమైంది. భారత మార్కెట్లో ఏఐ సేవలకు డిమాండ్ విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, ప్రముఖ టెలికాం సంస్థలు, ఏఐ కంపెనీలు తమ కస్టమర్లకు భారీ ఆఫర్లను ప్రకటించాయి. సాధారణంగా నెలవారీ లేదా వార్షిక రుసుము చెల్లించాల్సిన ఈ ప్రో/అడ్వాన్స్‌డ్ మోడల్స్‌ను ఇప్పుడు వినియోగదారులు ఉచితంగా పొందవచ్చు.




### జియో-గూగుల్ జెమినీ ప్రో

రిలయన్స్ జియో తమ యూజర్లకు రూ.35,100 విలువైన గూగుల్ జెమినీ ప్రో (ప్లాన్‌ను ఏకంగా 18 నెలల పాటు ఉచితంగా అందిస్తోంది. ఎలా పొందాలి: అపరిమిత 5జీ ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకున్న జియో కస్టమర్లందరూ ఈ ఆఫర్‌ను పొందడానికి అర్హులు. 'మై జియో' యాప్‌లో కనిపించే 'క్లెయిమ్ నౌ' బ్యానర్‌ను క్లిక్ చేయడం ద్వారా ఈ ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. ఈ ఉచిత ప్లాన్‌లో జెమినీ 2.5 ప్రో మోడల్, 2జీబీ క్లౌడ్ స్టోరేజీ, వియో 3.1 వీడియో జనరేటర్, నానో బనానా ఇమేజ్ జనరేషన్ వంటి అత్యాధునిక ఫీచర్లు లభిస్తాయి. దీంతో పాటు నోట్‌బుక్, జెమినీ కోడ్ అసిస్ట్, జీమెయిల్, డాక్స్‌లో జెమినీ సేవలను పొందవచ్చు.




### ఎయిర్‌టెల్-పర్‌ప్లెక్సిటీ ప్రో

ఎయిర్‌టెల్ కూడా తన వినియోగదారుల కోసం ప్రముఖ మల్టీ-మోడల్ రీసెర్చ్ ఇంజన్ అయిన పర్‌ప్లెక్సిటీ ప్రీమియం వెర్షన్‌ను ఏడాదిపాటు ఉచితంగా అందిస్తోంది. నెలకు సుమారు రూ.1730 ధర ఉండే ఈ సేవలను ఇప్పుడు ఉచితంగా పొందవచ్చు. ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్, బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లందరూ ఈ సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా అందుకోవచ్చు. ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్‌లోని రివార్డ్స్ సెక్షన్ ద్వారా వినియోగదారులు ఈ ఆఫర్‌ను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఈ ఆఫర్ ద్వారా మల్టీ మోడల్ రీసెర్చ్, రోజుకు 300కి పైగా ప్రో సెర్చ్‌లు, ఫైల్, ఇమేజ్ అప్‌లోడ్స్, రియల్‌టైమ్ సిటేషన్లు మరియు కామెట్ రిపోర్ట్ వంటి ఫీచర్లు అందుబాటులో ఉంటాయి.

### ఓపెన్‌ఏఐ-చాట్‌జీపీటీ గో:

ఓపెన్‌ఏఐ సంస్థ తమ చాట్‌జీపీటీ గో ప్లాన్‌ను భారతీయ వినియోగదారులందరికీ ఏకంగా ఒక ఏడాది పాటు ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించింది. సాధారణంగా దీని ధర నెలకు రూ.399గా ఉంది. ఈ ప్లాన్‌ను ఆటోడెబిట్‌తో యాక్టివేట్ చేసుకోవడం ద్వారా వినియోగదారులు ఏడాది పాటు ఉచిత సేవలను పొందవచ్చు. ఈ ప్లాన్‌లో తాజా జీపీటీ-5 మోడల్, ఇమేజ్ జనరేషన్, కాన్వాస్, డీప్ రీసెర్చ్ వంటి ఫీచర్లు లభిస్తాయి. సాధారణ చాట్‌జీపీటీ వెర్షన్‌తో పోలిస్తే చాట్‌జీపీటీ గోలో సందేశాల పరిమితి, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్‌లోడ్స్ 10 రెట్లు ఎక్కువగా ఉంటాయి. అంతేకాకుండా, మెమొరీ సామర్థ్యం కూడా రెండింతలు అధికంగా ఉంటుంది. భారతీయ వినియోగదారులకు లభించిన ఈ ఉచిత ఏఐ ప్రీమియం యాక్సెస్, విద్య, ఉద్యోగం, క్రియేటివ్ రంగాలలో టెక్నాలజీ వినియోగాన్ని మరింతగా పెంచే అవకాశం ఉంది.

# ఆధార్ భద్రతకు డిజిటల్ పరిష్కారం

- యూఐడీఏఐ సరికొత్త యాప్ విడుదల
- పేపర్‌లెస్ అనుభవం, సులభంగా సమాచారం పంచుకునే అవకాశం
- బయోమెట్రిక్ లాకింగ్ ఫీచర్




**బిజినెస్ బ్యూరో, నవంబర్ 10 (మనసులో మాట):**

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆధార్ సేవలను మరింత స్మార్ట్‌గా, సురక్షితంగా అందించే దిశగా మరో అడుగు వేసింది. ఆధార్ వివరాలను వినియోగదారులు తమ ఫోన్‌లో సమర్థవంతంగా నిక్షిప్తం చేసుకోవడానికి, అవసరమైనప్పుడు సులభంగా ఇతరులతో పంచుకోవడానికి వీలుగా సరికొత్త ఆధార్ యాప్‌ను విడుదల చేసింది. అధికారికంగా ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని ప్రకటించింది. ఆండ్రాయిడ్ యూజర్లు గూగుల్ ప్లేస్టోర్ నుంచి, ఐఫోన్ యూజర్లు యాపిల్ స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ కొత్త అప్లికేషన్‌తో పేపర్‌లెస్ ఎక్స్‌పీరియన్స్ సాధ్యమవుతుందని పేర్కొంది.

### భద్రత, షేరింగ్ కోసమే

యూఐడీఏ ఇప్పటికే 'ఎంఆధార్' పేరిట పూర్తి స్థాయి యాప్‌ను అందిస్తోంది. అయితే, ఈ కొత్త యాప్ యొక్క లక్ష్యం భిన్నంగా ఉంది. ఇది ఎంఆధార్ తరహాలో డిజిటల్ కార్డు డౌన్‌లోడ్, పీవీసీ కార్డు ఆర్డర్, ఈ-మెయిల్/మొబైల్ నంబర్ వెరిఫికేషన్ లేదా వం-్చువల్ ఐడీ జనరేషన్ వంటి ఫీచర్లను అందించదు.

### కొత్త యాప్ ప్రత్యేకతలు..

ఆధార్ కార్డును ప్రతిసారీ వెంట తీసుకెళ్లే అవసరం లేకుండా, వివరాలను డిజిటల్‌గా భద్రపరుచుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను కూడా ఒకే డివైజ్‌లో పొందుపరిచే వెసులుబాటు ఉంది. కార్డు వివరాలను ఇతరులతో షేర్ చేసుకునేటప్పుడు, ఆధార్‌లోని ఏయే వివరాలు పంచుకోవాలనుకుంటున్నారో వాటిని మాత్రమే ఎంపిక చేసుకునే సదుపాయం ఇందులో ఉంది. వినియోగదారులు తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలను లాక్ లేదా అన్‌లాక్ చేసుకునే వెసులుబాటు ఈ యాప్‌లో ఉండటం భద్రత పరంగా కీలకమైన ఫీచర్. మీ ఆధార్ వివరాలను చివరిసారిగా ఎక్కడ వినియోగించారు అనే ట్రాకింగ్ వివరాలను కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.

### యాప్‌ను వినియోగించే విధానం

ముందుగా గూగుల్ ప్లేస్టోర్ లేదా యాపిల్ స్టోర్ నుంచి కొత్త ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌కు అవసరమైన పర్మిషన్లు ఇచ్చి, టర్మ్స్ అండ్ కండిషన్స్ ను అంగీకరించాలి. మొబైల్ వెరిఫికేషన్: మీ ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. ఫోన్ నంబర్ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత, భద్రత కోసం ఫేస్ అథంటికేషన్‌ను పూర్తి చేయమని యాప్ అడుగుతుంది. వివరాలన్నీ నమోదు చేసిన తర్వాత, సెక్యూరిటీ కోసం ఒక పిన్‌ను సెట్ చేసుకోవాలి. పిన్ సెట్ చేసుకున్నాక యాప్‌ను వినియోగించుకోవచ్చు. సాధారణ ఆధార్ కాపీలను వెంట తీసుకెళ్లడం లేదా దుర్వినియోగం కావడం వంటి ఇబ్బందులను నివారించేందుకు ఈ కొత్త డిజిటల్ స్టోరేజ్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సైనిక ఉద్యోగాల కోసం ఉరకలేస్తున్న యువతరం

- హనుమకొండలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం
- 33 జిల్లాల అభ్యర్థులకు నవంబర్ 22 వరకు ఫిజికల్, మెడికల్ పరీక్షలు
- పటిష్ట ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

**హన్మకొండ, నవంబర్ 10 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం కల్పిస్తూ, ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ సోమవారం ఉదయం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో (జేఎన్ఎస్) ఘనంగా ప్రారంభమైంది. డీడీజీ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్, చెన్నై మరియు డైరెక్టర్ రిక్రూటింగ్, ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించబడుతోంది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉదయం సుమారు 2:30 గంటలకు సైన్యాధికారుల సమక్షంలో జెండా ఊపి ర్యాలీకి శ్రీకారం చుట్టారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్ మరియు వనపర్తి జిల్లాల అభ్యర్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ రెండు జిల్లాల నుంచి వ్రాత పరీక్షలో అర్హత సాధించిన 794 మందిలో 624 మంది హాజరై జేఎన్ఎస్ స్టేడియంలో ఫిజికల్ ఫిట్‌నెస్ మరియు ఇతర పరీక్షల్లో పాల్గొన్నారు. సైన్యాధికారులు తెలిపిన వివరాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, నేటి నుంచి నవంబర్ 22 వరకు ఫిజికల్, ఫిట్‌నెస్ మరియు మెడికల్ పరీక్షలను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఎదుర్కోనున్నారు. ఈ కార్యక్రమానికి సైన్యాధికారులు, జిల్లా యువజన మరియు క్రీడా అధికారి అశోక్ కుమార్ గుగులోతు మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

### విస్తృత ఏర్పాట్లు, భద్రతా ప్రమాణాలు

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు, ర్యాలీ సాఫీగా సాగేందుకు జేఎన్ఎస్ స్టేడియంలో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. అత్యవసర పరిస్థితుల కోసం ఒక ఫైర్ ఇంజిన్‌ను సిద్ధంగా ఉంచగా, మరొకటి రిజర్వ్‌లో ఉంచారు. వైద్య సేవల కోసం రెండు 108 అంబులెన్సులు అందుబాటులో ఉంచగా, ఆరోగ్య శాఖ తరఫున 28 మంది వైద్యులు మరియు 104 మంది పారా మెడికల్ సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా విధుల్లో ఉన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది నిరంతర శుభ్రతను పర్యవేక్షిస్తున్నారు. మార్షలింగ్ ఏరియా, హ్యాండ్‌బాల్ కోర్ట్, బాస్కెట్‌బాల్ కోర్ట్, ట్రాక్, కబడ్డీ హాల్, రెజ్లింగ్ హాల్ వద్ద తగినంత మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. వేదిక మొత్తం లైటింగ్ మరియు జనరేటర్ బ్యాకప్ సదుపాయం కల్పించబడింది. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆర్మీ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. సైన్య సిబ్బందికి ఇండోర్ స్టేడియం మరియు యూత్ హాస్టల్ వద్ద వసతి ఏర్పాట్లు చేయగా, అభ్యర్థుల కోసం తాగునీరు మరియు టెంట్ సదుపాయాలు కల్పించారు. వేదిక ప్రధాన ద్వారం మరియు పరిసర ప్రాంతాల్లో కఠిన పోలీసు భద్రతను అమలు చేసి, ఆర్మీ జారీ చేసిన ఐడీ కార్డులు కలిగిన వారికే ప్రవేశాన్ని అనుమతిస్తున్నారు.



### ఎంపిక ప్రక్రియ వివరాలు

అభ్యర్థుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మార్షలింగ్ ఏరియాలో రాత్రి 10 గంటల సమయంలో ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. అభ్యర్థులను ఈ ప్రాంతంలోకి అనుమతించి, వారి సర్టిఫికెట్లు మరియు ప్రవేశ పత్రాలను పరిశీలిస్తారు. ప్రమాణపత్రాల పరిశీలన అనంతరం అభ్యర్థులను అర్ధరాత్రి 12 గంటలకు హ్యాండ్‌బాల్ కోర్టో ఏర్పాటు చేసిన బార్కోడ్ ఏరియాకు తరలించి, ఆ తర్వాత రన్ బ్యాచ్ వెయిటింగ్ ఏరియాకు పంపిస్తారు. అక్కడి నుంచి సింథటిక్ ట్రాక్లో రన్నింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. ప్రతి బ్యాచ్‌లో 100 మంది అభ్యర్థులు పాల్గొని 1600 మీటర్ల దూరం (నాలుగు రౌండ్లు) పరిగెడతారు. రన్నింగ్ ప్రదర్శన ఆధారంగా అభ్యర్థులకు 60 మార్కుల నుంచి 24 మార్కుల వరకు వర్గీకరణ జరుగుతుందని అధికారులు వివరించారు. రన్నింగ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు యూరిన్ డోపింగ్ టెస్ట్ తర్వాత జిగ్‌జాగ్ రన్, చిన్-అప్స్, 9 అడుగుల డిచ్ జంప్ వంటి ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టులకు హాజరవుతారు. అనంతరం రెజ్లింగ్ హాల్ మరియు స్క్రీనింగ్ టీమ్ బీ వద్ద హైట్, వెయిట్, ఛెస్ట్ కొలతలు తీసుకుంటారు. ఇవన్నీ పూర్తైన తర్వాత అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి బాస్కెట్‌బాల్ కోర్ట్ వద్ద మెడికల్ పరీక్షలను ఎదుర్కొంటారు. అన్ని దశలు పూర్తయిన తర్వాత ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను సిద్ధం చేసి, విజేతలకు ఈమెయిల్ ద్వారా సమాచారం అందజేస్తారని సైన్యాధికారులు పేర్కొన్నారు.



## సన్ రైజర్స్‌లోకి రోహిత్ శర్మ..?

ఐపీఎల్ 2026 సందడి మరికొన్ని రోజుల్లో మొదలుకాబోతుంది. నవంబర్ 15లోపు అన్ని ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి సమర్పించాలి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు.. ఇప్పుడు తమ టాప్ ప్లేయర్లను ఎక్స్ఛేంజ్ చేసుకోబోతున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత హై ప్రొఫైల్ ట్రేడ్ అవుతుందంటున్నారు క్రీడా నిపుణులు.ముంబై ఇండియన్స్ ప్లేయర్ రోహిత్ శర్మ హైదరాబాద్కు.. బదులుగా స్టార్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్ ముంబై ఇండియన్స్ కు మారబోతున్నట్లు నెట్టింట్లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటికైతే రెండు ఫ్రాంచైజీలు.. ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు. అయితే ఇదంతా 'ఎక్స్'లో ఇండియన్ క్రికెట్ అనే అకౌంట్ నుండి వచ్చిన పోస్ట్‌తో మొదలైంది. రోహిత్ శర్మ ఆధ్వర్యంలో ముంబై ఇండియన్స్ ఐపీఎల్‌లో ఐదుసార్లు టైటిల్స్‌ని గెలుచుకుంది. హిట్‌మ్యాన్ బ్యాటింగ్‌కు వెన్నెముక లాంటివాడు.. తనకున్న అనుభవంతో ఏ జట్టునైనా టాప్‌లో ఉంచుతాడు. రోహిత్ మరియు అభిషేక్ శర్మ కలిసి ఓపెనింగ్ చేస్తే ఐపీఎల్ రికార్డులు బద్దలవుతాయని చాలా మంది క్రికెట్ ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ముంబై ఫ్యాన్స్ మాత్రం.. రోహిత్ శర్మ హైదరాబాద్ కి వెళ్తే అది తమకు పెద్ద నష్టమని బాధపడుతున్నారు. అయితే ట్రావిస్ హెడ్ కూడా చాలా దూకుడుగా ఆడగల సమర్థుడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన హెడ్.. హైదరాబాద్ తరపున కూడా గత సీజన్‌లో బలమైన ప్రదర్శన ఇచ్చాడు. ఇక ఈ ఒప్పందం జరిగితే ట్రావిస్ హెడ్ ముంబై తదుపరి కెప్టెన్ కావొచ్చని కొంతమంది అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ట్రేడ్ చేస్తే రోహిత్ శర్మ అనుభవం, అభిషేక్ శర్మ దూకుడు కలిపి బలమైన ఓపెనింగ్ లైనప్‌ను తయారు చేసుకోవచ్చని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే ఐపీఎల్ అభిమానులు డిసెంబర్ మినీ వేలం మరియు ట్రేడ్ విండో ప్రకటనల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఎక్స్ఛేంజ్ పుకార్లు నిజమవుతాయా లేదా కేవలం ఊహాలేనా అనేది త్వరలోనే తెలియనుంది. ఐపీఎల్ 2026కి ముందు ఈ డ్రామా అభిమానుల్ని మరింత ఆకట్టుకుంటోంది.

## రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టిన సన్‌రైజర్స్

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తీవ్రంగా నిరాశపర్చింది. వై నాట్ 300 అంటూ భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటి దారిపట్టింది. తమకే సాధ్యమైన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సీజన్‌ను ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. అనూహ్యంగా వరుస పరాజయాలతో చతికిలపడింది. చివర్లో పుంజుకొని హ్యాట్రిక్ విజయం సాధించినా టోర్నీలో ముందుడుగు వేయలేకపోయింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 గెలవడంతో పాటు ఓ మ్యాచ్ రద్దవ్వడంతో 13 పాయింట్స్ సొంతం చేసుకొని 6వ స్థానంతో సరిపెట్టుకుంది. మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీలు తీవ్రంగా నిరాశపర్చారు. ముఖ్యంగా మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, జీషన్ అన్సారీల వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. డిసెంబర్ చివరి వారంలో ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించిన మినీ వేలం జరగనుంది. నవంబర్ 15లోపు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంటుంది.ఈ క్రమంలోనే ఫ్రాంచైజీలు తమ రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టాయి. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా తమకు భారంగా మారిన ఆటగాళ్లను వదిలేసే ఆటగాళ్లను వదిలేయనుంది. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు అభినవ్ మనోహర్, జీషన్ అన్సారీ, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను సన్‌రైజర్స్ వదులుకునే ఛాన్స్ ఉంది. ఈ ఐదుగురు ఆటగాళ్లు జట్టుకు భారంగా మారారు. రూ. 10 కోట్లు పెట్టిన కొన్న మహమ్మద్ షమీ కనీసం 10 వికెట్లు కూడా తీయలేదు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. రూ. 3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన రాహుల్ చాహర్, రూ. 2.40 కోట్లకు తీసుకున్న ఆడమ్ జంపాలు కూడా జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. ఆడమ్ జంపా ఆరంభంలోనే గాయంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. రెండు మ్యాచ్‌లు ఆడి రెండే వికెట్లు తీసాడు. పేలవ ఫామ్‌తో రాహుల్ చాహర్‌కు తుది జట్టులో ఎక్కువ అవకాశాలు రాలేదు. ఒకే ఒక్క మ్యాచ్ ఆడి ఒకే ఓవర్ బౌలింగ్ చేశాడు. జీషన్ అన్సారీ తన తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి సంచలన ప్రదర్శన కనబర్చినా.. ఆ తర్వాత ఆ జోరు కొనసాగించలేకపోయాడు. రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా తీవ్రంగా నిరాశర్చాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైక్‌రేట్‌తో 61 పరుగులు చేశాడు

**సన్‌రైజర్స్ హైదరాబాద్ వదిలేసే ఆటగాళ్ల జాబితా:**

మహమ్మద్ షమీ(రూ.10 కోట్లు), రాహుల్ చాహర్(రూ.3.20 కోట్లు), ఆడమ్ జంపా(రూ.2.4 కోట్లు), జీషన్ అన్సారీ(రూ.40 లక్షలు), అభినవ్ మనోహర్(రూ.3.20 కోట్లు)

**సన్‌రైజర్స్ రిటైన్ చేసుకునే జాబితా ఇదే:**

హెన్రీచ్ క్లాసెన్(రూ. 23 కోట్లు), ప్యాట్ కమిన్స్(రూ. 18 కోట్లు), ట్రావిస్ హెడ్(రూ. 14 కోట్లు), అభిషేక్ శర్మ(రూ.14 కోట్లు), నితీష్ కుమార్ రెడ్డి(రూ.6 కోట్లు), హర్షల్ పటేల్ (రూ. 8 కోట్లు), ఇషాన్ కిషన్ (రూ. 11.25 కోట్లు), సిమర్‌జీత్ సింగ్ (రూ. 1.50 కోట్లు), అథర్వ టైడ్ (రూ.30 లక్షలు), జయదేవ్ ఉనాద్కత్(రూ.1 కోటి), కమిందు మెండీస్(రూ.75 లక్షలు), అనికేత్ వర్మ(రూ.30 లక్షలు), బ్రైడన్ కార్స్(రూ. కోటి), అనికేత్ వర్మ(రూ. 30 లక్షలు), ఇషాన్ మలింగా(రూ. 1.20 కోట్లు), సచిన్ బేబీ (రూ. 30 లక్షలు)

# 14నుండి టెస్ట్ సిరీస్ ప్రారంభం

**భారత్- దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్టులు... తిరిగి జట్టులోకి రానున్న రిషబ్ పంత్**



దక్షిణాఫ్రికా జట్టు భారతదేశ పర్యటనకు వస్తోంది. ఈ టూర్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనున్నారు. దక్షిణాఫ్రికా, భారత్ సిరీస్ శుక్రవారం, నవంబర్ 14 నుంచి ప్రారంభం కానుంది. ఇరు జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ఈ 14న ప్రారంభం కానుంది. భారత టెస్ట్ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో గాయం నుంచి కోలుకున్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి రానున్నాడు. అంతకుముందు పంత్‌ను దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. పంత్ చేరికతో బ్యాటింగ్ మరింత పటిష్టం కానుంది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ నవంబర్ 14న ప్రారంభమై నవంబర్ 26 వరకు జరుగుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్, రెండో మ్యాచ్ గౌహతిలో జరగనుంది. భారత్- దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం ఈ టెస్ట్ మ్యాచ్ ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో రెండో మ్యాచ్ నవంబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు గౌహతిలోని బర్సపరా స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు మొదలవుతుంది. భారత జట్టు ఓపెనింగ్ బాధ్యతలు మరోసారి యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భుజాలపై పడనున్నాయి. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ ఇటీవల అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. స్వదేశీ పరిస్థితులలో పరుగులు చేసిన అనుభవాన్ని కలిగి ఉన్నారు. ప్రారంభ ఇన్నింగ్స్ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, వైస్-కెప్టెన్ రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌కు స్థిరత్వంతోపాటు, దృఢత్వాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. కోల్‌కతా స్పిన్-ఫ్రెండ్లీ పిచ్‌లను పరిగణనలోకి తీసుకుంటే, ఈ బ్యాటింగ్ లైనప్ బాగా సమతుల్యంగా పరిగణిస్తున్నారు. వీరు ప్రత్యర్థి బౌలర్లకు సవాలుగా మారవచ్చు.

## కోచ్‌లు అప్‌డేట్ కావాలి: గౌతమ్ గంభీర్



ఓపెనర్లు మినహా బ్యాటింగ్ ఆర్డర్‌కు అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. టీ20ల్లో ఎన్ని పరుగులు చేశామనేది ముఖ్యం కాదని, ఎంత ప్రభావం చూపించామనేదే కీలకమని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ విజయం నేపథ్యంలో గంభీర్.. బీసీసీఐ టీవీతో మాట్లాడాడు. ప్రపంచకప్‌కు మూడు నెలల సమయం మాత్రమే ఉందని ఆటగాళ్లంతా సిద్ధంగా ఉండాలని సూచించాడు. కాలంతో పాటు టీ20 క్రికెట్ కూడా మారుతుందని, కోచ్‌లు కూడా అప్‌డేట్ కావాలని అభిప్రాయపడ్డాడు.'శ్రీలంకలో నేను హెడ్ కోచ్‌గా బాధ్యతల చేపట్టిన తొలి రోజు నుంచి ఇప్పటి వరకు ఒకే ఐడియాలజీతో ఉన్నాను. ఈ విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఓపెనర్లను మినహాయిస్తే.. బ్యాటింగ్ ఆర్డర్‌కు అంతగా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదు. ఓపెనర్లు మినహా మిగతా బ్యాటింగ్ లైనప్‌లో మార్పులు ఉంటాయి. ఎందుకంటే టీ20 క్రికెట్‌లో పరుగులు ఎన్ని చేశామనేది ముఖ్యం కాదు. ఎంత ప్రభావం చూపించామనేదే కీలకం.జనాలు కొన్నిసార్లు పరుగులు, ప్రభావాన్ని వేర్వేరుగా చూడలేరు. తప్పుగా లెక్కిస్తారు. టీ20ల్లో ఫలితం మనం చూపించే ప్రభావంపైనే ఆధారపడి ఉంటుంది. 120 బంతుల గేమ్‌లో ప్రతీ బంతిపై అత్యంత ప్రభావాన్ని చూపించాలి. అందుకే మేం తొలి రోజు నుంచే అందుకు తగిన బ్యాటింగ్ ఆర్డర్‌ను ఎంచుకున్నాం. ఈ ఆటను కూడా మేం అదే విధంగా ఆడాలనుకుంటున్నాం.టీ20ల్లో మేం సగటు, స్ట్రైక్రేట్‌ల గురించి ఆలోచిస్తూ ఆడాలనుకోవడం లేదు. ఏ పరిస్థితిలో ఏ ఆటగాడు ఎంత ప్రభావం చూపగలడనే దాని గురించే మేం ఆలోచిస్తున్నాం. ఇది ఈ జట్టుకు చాలా ముఖ్యమైనది. నా అభిప్రాయం ప్రకారం కాలంతో పాటు టీ20 క్రికెట్ మారుతుంది. కోచ్‌లు మారకపోతే ఆటలో వెనుకబడిపోతాం. టీ20 క్రికెట్‌లో మేం కాలానికి ముందే ఉండాలనుకుంటున్నాం. మా కుర్రాళ్లు ఈ ఆలోచనకు బాగా అలవాటు పడ్డారు. వారు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు.భారత జట్టులో అద్భుతమైన ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఈ రకమైన స్పిన్ ఆల్‌రౌండర్ల లగ్జరీ ఏ జట్లకు ఉంది. విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు పేస్ ఆల్‌రౌండర్ల లగ్జరీ మనకు దొరకదు. కానీ విదేశీ జట్లు మన దేశానికి వచ్చినప్పుడు అక్షర్, వాషింగ్టన్ సుందర్ వంటి ఆటగాళ్లు కీలకంగా మారుతారు. వారు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగలరు. కేవలం బ్యాటర్‌గా కూడా జట్టులో కొనసాగగలరు. ఇది జట్టుకు కలిసొచ్చే అంశం. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్‌లో ఈ ఇద్దరూ చాలా కీలకమవుతారు. వారికి ఉన్న నైపుణ్యాలతో ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలరు. ఈ కారణంతోనే వాషింగ్టన్ సుందర్‌కు గత 7-8 నెలలుగా జట్టులో అవకాశం ఇవ్వడం జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఐదో స్థానంలో అక్షర్ పటేల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. బౌలింగ్‌లోనూ రాణించగలడు. పవర్ ప్లే, మిడిల్ ఓవర్లలో కూడా బౌలింగ్ చేస్తాడు. బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉండటం ఎప్పుడూ మంచిదే. గతంలో చాలా సార్లు ఆరో బౌలింగ్ ఆప్షన్ గురించి ఎక్కువ చర్చ జరిగేది. కానీ ఇప్పుడు మాకు 7-8 బౌలింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. ఇలాంటి ప్లేయర్లు ఉండటం జట్టుకు మంచిది. వారి సంఖ్య పెరుగుతూ ఉంటే భారత క్రికెట్‌కు తిరుగుండదు.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.

# హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ వదిలి బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలి

### మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు



భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి, తొలిసారిగా ఐసీసీ మహిళా వన్డే వరల్డ్ కప్ 2025 టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయాన్ని యావత్ దేశం సెలబ్రేట్ చేసుకుంటున్న తరుణంలో మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెర తీశాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇకపై కెప్టెన్సీ వదిలి తన బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్ 2025లో భారత్ విజయం సాధించిన తరువాత దేశమంతా ఆనందంలో మునిగి తేలుతోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా జట్టును అభినందించారు. ఈ ఉత్సవాల మధ్యే, భారత మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన ఒక వ్యాఖ్య సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు కెప్టెన్సీని వదిలిపెట్టి, తన బ్యాటింగ్‌పై, ఫీల్డింగ్‌పై పూర్తిగా దృష్టి సారించాలని ఆమె సూచించారు. ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీశాయి. శాంతా రంగస్వామి వ్యాఖ్యలపై మరో మాజీ భారత కెప్టెన్ అంజుమ్ చోప్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తన అభిప్రాయాన్ని బలంగా వెల్లడించారు. "ప్రతి ప్రపంచ కప్ తరువాత ఇలాంటి వ్యాఖ్యలు రావడం సాధారణమైపోయింది. గత నాలుగైదు టోర్నమెంట్లు చూడండి, జట్టు ఓడిపోయినప్పుడు హర్మన్‌ను తొలగించాలని అంటారు. జట్టు గెలిచినప్పుడు కూడా హర్మన్‌ను తొలగించాలని అంటున్నారు" అని అంజుమ్ చోప్రా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రస్తుతం టీమిండియా విజయాన్ని సెలబ్రేట్ చేసుకునే సమయం ఇది అని, ఇలాంటి మాటలతో ఆటగాళ్ల కష్టాన్ని విస్మరించకూడదని అంజుమ్ అన్నారు. అందుకే, ఈ సమయంలో తాను దీనిపై ఎటువంటి వ్యాఖ్య చేయదల్చుకోలేదని, ఎందుకంటే అది భారత విజయాన్ని పాడుచేస్తుంది అని ఆమె పేర్కొన్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్, అంజుమ్ చోప్రా మధ్య కేవలం సహచర క్రీడాకారిణి/సీనియర్ సంబంధం మాత్రమే కాదు, అంతకు మించి బలమైన అనుబంధం ఉంది. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా హర్మన్‌ప్రీత్ తన కెరీర్ తొలి రోజుల్లో అంజుమ్ ఇచ్చిన మద్దతును బహిరంగంగా గుర్తు చేసుకున్నారు. 2007-08లో ముంబైలో జరిగిన ఛాలెంజర్ ట్రోఫీ టోర్నమెంట్‌లో అండర్-19 ప్లేయర్‌గా ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ ఎంత శక్తివంతంగా బంతిని కొట్టగలదో అప్పుడే తాను చూశానని అంజుమ్ గుర్తు చేసుకున్నారు. "అప్పుడే హర్మన్ ఒక ప్రత్యేకమైన ప్రతిభావంతురాలని నేను గ్రహించాను" అని ఆమె అన్నారు. "హర్మన్ మ్యాచ్ విన్నర్ కాదని నేను ఒక్క క్షణం కూడా అనుకోలేదు. అందుకే నేను ఎప్పుడూ చెబుతూనే ఉంటాను, హర్మన్ మా కెప్టెన్ అయి ఉండాలి" అని అంజుమ్ చోప్రా గట్టిగా మద్దతు పలికారు.

# తండ్రీకొడుకుల పోటాపోటీ డ్యాన్సలు


దుమ్ము రేపుతున్న చిరు, చరణ్‌లు



ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట, ÷ట్ హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అటు చిరంజీవి , ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడుతున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన 'మీసాల పిల్ల సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడి గా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'చికిరి.. చికిరి' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో చరణ్ వేసిన స్టెప్ సోషల్‌మీడియాను ఊపేస్తోంది. చిన్నా, పెద్దా వయసుతో సంబంధం లేకుండా దీన్ని రీక్రియేట్ చేసి, పంచుకుంటున్నారు. అతి తక్కువ సమయంలోనే ఈ పాట 50 మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకోవడం గమనార్హం. వచ్చే ఏడాది మార్చి 27న 'పెద్ది ప్రేక్షకుల ముందుకురానుంది.

# రవితేజ కొత్త సినిమా పోస్టర్ ఔట్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి 'భర్త మహాశయులారా' టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి 'భర్త మహాశయులారా' టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.






# యువ హీరో శర్వానంద్ తాజా చిత్రం బైకర్



అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు హ్యాపీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యూజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.

# ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట విడుదల

ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం 'ప్రేమంటే' శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట 'పెళ్లి షురూ'ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.



# మీ ఆతిథ్యం అదుర్స్..

## ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.